


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 152 శుక్రవారం 23 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 24 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



భోజ్‌శాలపై సుప్రీం

## కీలక ఆదేశాలు

ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి

.. వివరాలు 4లో



వీబీ జీ రామ్ జీకు

## వ్యతిరేకంగా ఆందోళన

పార్లమెంట్ వేదికగా పోరాడుతాం

విపక్ష నేత రాహుల్ గాంధీ

.. వివరాలు 4లో



## దిగివచ్చిన బంగారం

.. వివరాలు 4లో




# దావోస్ పర్యటన ఫలప్రదం

## బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి : సీఎం చంద్రబాబు

- గ్రీన్ ఎనర్జీ, ఏఐ, టెక్నాలజీపై ప్రపంచానికి సందేశం
- భారత్‌పై పెరుగుతున్న కార్పొరేట్ దిగ్గజాల ఆసక్తి
- పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన : సీఎం
- క్వాంటం వ్యాలీ, సౌర ప్రాజెక్టులపై కీలక చర్చలు
- 36కు పైగా సమావేశాల్లో పాల్గొన్న చంద్రబాబు

**అమరావతి,జనవరి 22 :** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో తన పర్యటన విజయవంతమైందని, ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 4రోజుల పర్యటనను ముగించుకుని గురువారం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. మారుతున్న ప్రపంచ పారిశ్రామిక రంగంలోని ధోరణులను, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక దిగ్గజాల దృక్పథాలను అర్థం చేసుకోవడానికి ప్రపంచ ఆర్థిక వేదిక ఒక బలమైన వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మిగతా 2 లో




## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

- నాలుగు రోజుల పాలు బిజీగా కార్యక్రమాలు
- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

2

# ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్'

2035 నాటికి తీర్చిదిద్దుతాం • మంత్రి నారా లోకేశ్



**దావోస్, జనవరి 22:** ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పారిశ్రామిక విధానంలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తున్నామని, పెట్టుబడులను వారాల వ్యవధిలోనే కార్యరూపంలోకి తెచ్చేలా 2035 నాటికి రాష్ట్రాన్ని 'డే-జీరో రెడీ స్టేట్'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నమ్మకం, వేగం అనే రెండు అంశాలు ఏపీని కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన 'ద ఫాస్ట్ లేన్: ఇన్వెస్టింగ్ ఎట్ ది స్పీడ్ ఆఫ్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

మిగతా 2 లో

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

## క్రెడిట్ లేని వ్యక్తి.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడడమా



- బురదజల్లే ప్రయత్నాలు మానని మాజీ సిఎం జగన్
- మండిపడ్డ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

3



# మినీ బ్రహ్మోత్సవం

## తిరుమలలో రథసప్తమికి సర్వం సిద్ధం

- జనవరి 25న తిరుమలలో రథసప్తమి వేడుకలు
- సామాన్య భక్తుల కోసం అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు
- ఒకే రోజులో ఉదయం నుంచి రాత్రి వరకు 8 వాహన సేవలు
- భక్తుల సౌకర్యార్థం భారీగా అన్నప్రసాదం, భద్రతా ఏర్పాట్లు

**తిరుమల, జనవరి 22 :** ఒకే రోజులో జరిగే మినీ బ్రహ్మోత్సవంగా భావించే రథసప్తమి వేడుకలకు తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జనవరి 25న జరగనున్న ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది. వేడుకల రోజున అన్ని రకాల ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు, వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. రథసప్తమి సందర్భంగా ఒకే రోజులో శ్రీ మలయప్ప స్వామి వారు 8 వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఉదయం సూర్యప్రభ వాహనంతో సేవలు ప్రారంభమై, రాత్రి చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి.

మిగతా 2 లో

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా!

తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు.

3



- స్పష్టం చేసిన జగన్
- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు
- ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్



## ముగిసిన విజయసాయిరెడ్డి ఈడీ విచారణ

ఏపీ మద్యం స్కామ్ కేసులో విజయసాయి రెడ్డి ఈడీ విచారణ

కేసులో మరికొందరు నేతలను విచారించే అవకాశం

# కోటప్పకొండను దర్శించుకున్న పవన్‌కల్యాణ్

- త్రికూటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు.

2



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# దావోస్ పర్యటన ఫలప్రదం




మొదటి పేజీ తరువాయి

గత మూడు రోజులుగా జరిగిన వివిధ సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, పర్యాటకం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధించిన విజయాలను, ప్రగతిని సమర్థవంతంగా ప్రపంచానికి తెలియజేశామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రస్తుతం ప్రపంచ కార్పొరేట్ దిగ్గజాలు భారత్‌పై అధిక ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి కార్యాలయం (జమీా) ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో ఉన్న యువశక్తి, సమర్థవంతమైన నాయకత్వం, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాల కారణంగా అన్ని రంగాల్లోనూ కంపెనీల స్థాపనకు అవకాశాలు గణనీయంగా పెరిగాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ సానుకూల వాతావరణాన్ని అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తన పర్యటన సాగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా విశాఖపట్నంలోని టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ పురోగతి, అమరావతిలో ప్రతిపాదిత క్వాంటం వ్యాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సౌర విద్యుత్ ప్రాజెక్టులపై ఫలవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సాంకేతిక, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత చురుకుగా పాల్గొన్నారు. ఆయన మొత్తం 36కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో మూడు కీలక సమావేశాలు నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక వేదిక ప్రాంగణంలో 16 మంది ప్రపంచ స్థాయి పారిశ్రామిక దిగ్గజాలతో ముఖాముఖి సమావేశమయ్యారు. అలాగే, తొమ్మిదికి పైగా సెషన్లు, ఇతర సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడంలో దోహదపడతాయని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింతగా ప్రచారం చేసేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ విధానాల ప్రభావాన్ని అంచనా వేయడంలో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కీలకపాత్ర పోషించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తన పర్యటన సందర్భంగా, యూరప్‌లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులతో ప్రత్యేకంగా సమావేశమై వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు. దావోస్ సదస్సు వేదికగా పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రపంచానికి వివరించారు. మొత్తం మీద, ఈ పర్యటన రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపజేయడమే కాకుండా, భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### క్యాప్ జెమిని సీఈఓతో నారా లోకేశ్ భేటీ

క్యాప్ జెమిని సీఈవో ఐమన్ ఎజ్జట్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్ మెంట్ సెంటర్, జీసీసీ, వర్టికల్ బీపీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ యూనివర్సిటీలు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (=×ఎ)తో కలిసి పనిచేయాల్సిందిగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనపై. క్యాప్ జెమిని సీఈవో సానుకూలంగా స్పందించారు. భారత్ లో ఏఐ, క్లౌడ్-రెడీ వర్క్‌ఫోర్స్ కోసం 45 వేల మంది ఉద్యోగుల నియామక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఇది త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.




# సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

### ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం

### సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ

**దావోస్, జనవరి 22:** ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

# ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

### నాలుగు రోజుల పాలు బిజీగా కార్యక్రమాలు

### దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

**అమరావతి,జనవరి 22:** దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్ కు చేరుకోనున్నారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా కార్యక్రమాలకు సీఎం హాజ-రయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్న చంద్రబాబు.. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో నిర్వహించిన 9కి పైగా సెషన్స్, సమావేశాల్లో పాల్గొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక నుంచి ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు ఉపకరించాయని సీఎం




చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, ఆంధప్రదేశ్ బ్రాండ్ ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా సదస్సు దోహదం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025 దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారం అయ్యాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు జరిగిన సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసా-యం, టూరిజం లాంటి రంగాల్లో ఏపీ సాధిస్తున్న విజయాలను వనరుల్ని సమర్థంగా వివరించామని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు భారత్ వైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. యువ శక్తి, సమర్థ నాయకత్వం, పాలసీల కారణంగా ప్రస్తుతం ప్రతీ రంగంలో భారత్ లో కంపెనీలకు అవకాశాలు పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక, యూరప్ లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాని-స్పోరా కార్యక్రమంలో పాల్గొని వారిలో చంద్రబాబు ఆత్మవిశ్వాసం నింపారు. ఇక, దావోస్ వేదికగా జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చారు. అయితే, రేపు ఉదయం 8.25 గంటలకు హైదరాబాద్ చేరుకుని.. అక్కడి నుంచి అమరావతికి బయల్దేరనున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి అమరావతి సచివాలయంలో అధికారిక కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొంటారు.

# కోటప్పకొండను దర్శించుకున్న పవన్‌కల్యాణ్

### త్రికూటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**పల్నాడు,జనవరి 22 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.5 కోట్లతో చేపట్టిన కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించారు. ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలానీ తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు.అంతకు ముందు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కోటప్పకొండ ఆలయం వరకు ఆలయం నుంచి నూతన రహదారి ప్రారంభోత్సవం వరకు కూటమి పక్షాల కార్యకర్తలు రోడ్డుకి ఇరువైపులా నిలబడి పూలు, హా-రతులతో స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూనే ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు.



# మినీ బ్రహ్మోత్సవం..

మొదటి పేజీ తరువాయి

ఈ వేడుకలను వీక్షించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జనవరి 24 నుంచి 26 వరకు తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీని కూడా నిలిపివేశారు. భక్తుల సౌకర్యార్థం 85 కౌంటర్ల ద్వారా 14 రకాల అన్నప్రసాదాలను పంపిణీ చేయనున్నారు. భద్రత కోసం 1300 మంది పోలీసులు, 1200 మంది విజిలెన్స్ సిబ్బందిని మోహరించారు. భక్తుల కోసం ఏపీఎస్ఆర్టీసీ 2300 ప్రత్యేక ట్రిప్పులు నడపనుండగా, మెరుగైన పారిశుద్ధ్య చర్యలు, వైద్య సేవలను అందుబాటులో ఉంచారు. ఈ వేడుకలను 1000 మంది కళాకారులతో 56 రకాల కళారూపాల ప్రదర్శనలతో మరింత శోభాయమానంగా మార్చనున్నారు. ఈ ఉత్సవాలను ఎస్వీబీసీ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. భక్తులు సంయమనం పాటిస్తూ, టీటీడీ సూచనలను అనుసరించి స్వామివారి వాహన సేవలను వీక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# నంద్యాల జిల్లాలో ప్రమాదం

### బస్సు, లారీ డ్రైవర్ సహా క్లీనర్ మృతి

**నంద్యాల,జనవరి 22 :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుంచి హైద్రాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ పంక్చర్ అయి అదుపుతప్పి రోడ్డు డివైడర్ దాటి అవతలివైపు వస్తున్న లారీని ఢీకొట్టింది. సిరువెళ్ల మెట్ట పై ట్రావెల్స్ బస్సు, లారీ దగ్ధం అయ్యాయి. బస్సు, లారీ మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయాయి. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ మంటల్లో మృతి చెందగా బస్సు ఢీకొని లారీ క్లీనర్ మృతి చెందాడు. పలువురికి గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగిన వెంటనే అటుగా వెళ్తున్న వాహనదారులు అద్దాలు పగలగొట్టడంతో బయటికి వచ్చారు బస్సులోని ప్రయాణీకులు. పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పివేశారు. సిర-ువెళ్ల బస్, లారీ దగ్ధం ఘటనలో శ్రీవాణి ఆటో మొబైల్స్ కంటైనర్ లారీలో బైక్ లు రవాణా చేస్తూ దగ్ధం అయ్యింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణీకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తం ప్రయాణీకులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ ఓబులేసు అలియాస్ భాస్కర్(50) సజీవ దహనం అయ్యారు. కడప నివాసిగా గుర్తించారు. మృతిచెందిన లారీ డ్రైవర్, క్లీనర్‌ను ఇంకా గుర్తించలేదు.

# ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్'

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం. ఇదే రాష్ట్రానికి ఆర్థిక పోటీలో ఆధిక్యతను ఇస్తోంది. దీనికోసం రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి (రాxపాదీ) ప్రతినెలా సమావేశమై ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించడంతో పాటు, అంతర్గత సమస్యలను పరిష్కరిస్తోంది. భూమి, యుటిలిటీస్, పర్యావరణ అనుమతుల వంటి అంశాల్లో వరుస అనుమతులకు బదులుగా ప్యారలల్ ప్రాసెసింగ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టులు ప్రారంభించే సమయాన్ని గణనీయంగా తగ్గించాం" అని వివరించారు.

### 'డే-జీరో రెడీ స్టేట్' అంటే...!

2035 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపు పొందేలా చేయడమే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అంటే, పెట్టుబడి నిర్ణయం తీసుకున్న కొన్ని వారాల్లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నిర్ణయాలు వ్యక్తుల ఇష్టానుసారం కాకుండా, పటిష్టమైన వ్యవస్థ ఆధారంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. రియల్ టైం డేటాతో పనిచేసే యూనిఫైడ్ డిజిటల్ గవర్నెన్స్ ద్వారా జాప్యాన్ని ముందుగానే గుర్తించి, అవరోధాలను తొలగిస్తున్నామని వివరించారు.

### నిబంధనల సరళీకరణ

పరిపాలనలో వేగాన్ని పెంచేందుకు డీ-రెగ్యులేషన్ డ్రైవ్‌లో భాగంగా గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నాలా చట్టాన్ని రద్దు చేశామని, డీ-క్రిమినలైజేషన్ దిశగా మరిన్ని చర్యలు తీసుకోనున్నామని వెల్లడించారు. తాము రిస్క్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను అనుసరిస్తున్నామని, తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇస్తూ, అధిక ప్రభావం చూపే ప్రాజెక్టుల విషయంలో లోతైన పరిశీలన చేస్తున్నామని చెప్పారు. ఇది సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

### ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధి

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని కొన్ని నగరాలకే పరిమితం చేయకుండా, అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగా 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధి ద్వారా ఉద్యోగాలు, ఆదాయం, సంపద సమానంగా పంపిణీ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పార్కును స్థానిక వనరుల ఆధారంగా, అగ్రో-ప్రాసెసింగ్, సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల కోసం ప్రత్యేక క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇది వలసలను తగ్గించడంతో పాటు, పెద్ద పరిశ్రమలకు సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, నాణ్యమైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించడమే ఏపీ ప్రత్యేకత అని లోకేశ్ అన్నారు. విధానాల స్థిరత్వం, సంస్థల విశ్వసనీయతతో పెట్టుబడిదారులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. నమ్మకం, వేగం రెండూ కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పోటీ వాతావరణంలో ఒక ప్రత్యేక పెట్టుబడి గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెర్నీ సీనియర్ పార్టనర్ సుకేతు గాంధీ, గూగుల్ ఏసియా-పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా, కాగ్నిజెంట్ గ్లోబల్ సీఎఫ్ఓ జతిన్ దలాల్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన విజయసాయిరెడ్డి ఈడీ విచారణ

**హైదరాబాద్‌లో దాదాపు 7 గంటల పాటు సాగిన విచారణ**

**కేసులో మరికొందరు నేతలను విచారించే అవకాశం**

**హైదరాబాద్,జనవరి 22 :** ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఈడీ విచారణ ముగిసింది. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో అధికారులు ఆయనను గురువారం నాడు సుమారు 7 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని పంపించారు. ఈడీ నోటీసుల మేరకు ఉదయం విచారణకు హాజరైన విజయసాయి రెడ్డిని అధికారులు పలు కోణాల్లో విచారించారు. గత ప్రభుత్వ మద్యం విధానం, విక్రయాలు, నిధుల మళ్లింపు, ఈ వ్యవహారంలో మధ్యవర్తుల పాత్ర వంటి కీలక అంశాలపై ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. అధికారుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. అనంతరం ఆయన నుంచి వాంగ్మూలం తీసుకున్న అధికారులు విచారణ ముగించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం లైసెన్సులు, డిస్ట్రిబ్యూషన్, విక్రయాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, దీని ద్వారా సుమారు రూ. 3,500 కోట్లు చేతులు మారాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై సిట్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో విజయసాయి రెడ్డి నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న మరికొందరు నేతలు, మధ్యవర్తులపైనా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో ఏపీ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# క్రెడిట్ లేని వ్యక్తి..

## క్రెడిట్ చోరీ గురించి మాట్లాడడమా

**బురదజల్లే ప్రయత్నాలు మానని మాజీ సీఎం జగన్**

**ఇడి వద్ద విజయసాయి ఏం చెప్పాడో అన్న భయంతో విమర్శలు**

**మండిపడ్డ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**



**అమరావతి,జనవరి 22 :** క్రెడిబిలిటీ లేని వ్యక్తి జగన్ అని, ఐదేళ్ల పాలనరాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన క్రెడిట్ చోరీ అనటం విడ్డూరంగా ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. తన బురదను ఎదుటివారిపై వేసే ప్రయత్నాలు జగన్ ఇంకా మానట్లేదని దుయ్యబట్టారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. ఈడీ వద్దకు వెళ్లి ఏం చెప్పారో అన్న భయంతో జగన్ ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మద్యం కుంభకోణంలో ఈడీ వద్ద విజయసాయి తన పేరు ఎక్కడ చెప్పారో అనే భయంతో ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతత కోల్పోయిన జగన్.. తన బాధను ప్రజల బాధగా చిత్రీకరిస్తూ.. ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. పాస్ పుస్తకాలపై రూ.700కోట్లు ఖర్చు పెట్టి తన బొమ్మలు వేసుకునే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. ప్రజల ఆస్తుల మీద తన బొమ్మలు వేసుకునే అధికారం జగన్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా దోపిడీకి తెరలేపింది జగన్ అని ధ్వజమెత్తారు. రీ సర్వేకి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సొంత బాబాయిని చంపిన వారిని తన పార్టీలో పెట్టుకున్న వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి తప్ప.. ప్రజా సంక్షేమం జగన్‌కు పట్టదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ ఘర్షణ జరిగినా దానికి రాజకీయ రంగు పులుముతున్నారు.. కులాలు, మతాల మధ్య కుంపట్లు పెడుతున్నారని మంత్రి పయ్యావుల విమర్శించారు.

# దావోస్ పర్యటనపై విమర్శలా

**దుష్ప్రచారం చేయడం దారుణం: శాప్ ఛైర్మన్ రవి**

**తిరుపతి,జనవరి 22:** ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనపై వైకాపా శ్రేణులు దుష్ప్రచారం చేయడం దారుణమని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియం, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, బయోటెక్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్రాభివృద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. గుడివాడ అమర్నాథ్ ఐటీ మంత్రిగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధప్రదేశ్‌లో, విభజిత ఆంధప్రదేశ్‌లో ఐటీ పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధికి బీజం వేశారని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో హత్యా రాజకీయాలు, విధ్వంసాలు, అరెస్టులు, బెదిరింపులు, దోపిడీలకు మాత్రమే జరిగాయని విమర్శించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయాయని తెలిపారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 5. 13 లక్షల ఉద్యోగాలు కల్పించిందని రవినాయుడు గుర్తు చేశారు.

# ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తా

## స్పష్టం చేసిన జగన్

- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలు
- ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్



**అమరావతి, జనవరి 22:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (హ్యూ) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసీపీ మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నోలో జరిగిన సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే.

**భూ సర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ'**

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'క్రెడిట్ చోరీ'కి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన 'భూ రక్ష', 'భూ హక్కు' పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టీడీపీ నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

**ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు**

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఐదేళ్లు మొద్దు నిద్రలో ఉన్న జగన్..

- కొత్త డ్రామాకు తెరతీశారు:
- జగన్ పాదయాత్ర ప్రకటనపై నిమ్మల విమర్శలు
- అధికారం కోల్పోయిన తర్వాత పాదయాత్ర గుర్తొచ్చిందని ఎద్దేవా
- వైసీపీ శకం ముగిసిందని వ్యాఖ్య



**అమరావతి,జనవరి 22 :** రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టబోతున్నట్టు వైసీపీ అధినేత జగన్ ప్రకటించిన నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ... విమర్శలు గుప్పించారు. ఏపీలో వైసీపీ శకం పూర్తిగా ముగిసిందని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాతే జగన్‌కు పాదయాత్ర గుర్తొచ్చిందంటూ ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాటు మొద్దు నిద్రలో ఉన్న జగన్ ఇప్పుడు పాదయాత్ర పేరుతో మరోసారి డ్రామాకు తెరతీశారని విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఏనుగువానిలంక గ్రామంలో నిమ్మల పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 10.92 కోట్ల వ్యయంతో కాజ మేజర్ డ్రైన్‌పై అవుట్‌ఫాల్స్ స్లూయిస్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే యలమంచిలి నుంచి బాడవ వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గత ఐదేళ్లలో గోదావరి వరదల కారణంగా వేలాది ఎకరాల పంటలు నష్టపోయాయని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో అధికారులు వచ్చి వెళ్లారే తప్ప, కాజ మేజర్ డ్రైన్ అవుట్‌ఫాల్స్ స్లూయిస్ పనులకు మాత్రం మోక్షం కలగలేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాకే ఈ పనులకు శంకుస్థాపన జరిగిందని స్పష్టం చేశారు. రైతుల కష్టాలు తెలుసుకుని పనిచేసే ప్రభుత్వం తమదేనని నిమ్మల రామానాయుడు తెలిపారు. సాగునీటి సమస్యలు, ముంపు బాధలను శాశ్వతంగా పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జగన్ పాదయాత్రలకే పరిమితమైతే, తాము పనులతో ప్రజలకు జవాబు ఇస్తామని నిమ్మల స్పష్టం చేశారు.

# రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగం

**లక్ష సిసి కెమెరాల ఏర్పాటు లక్ష్యం**

**ఇప్పటికే 14వేలు పూర్తి చేసిన ప్రభుత్వం**

**జిల్లా కలెక్టర్లతో సిఎస్ విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్**



**అమరావతి,జనవరి 22(ఆర్ఎన్ఎం):** రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 14 వేలకు పైగా కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతలు, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ ఉల్లంఘనలను అదుపు చేసేందుకు సీసీటీవీ కెమెరాలను రియల్ టైం గవర్నెన్ కేంద్రంతో అనుసంధానించి పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా వివిధ ముఖ్య కూడళ్ళు, ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు తదితర చోట్ల ఏర్పాటు చేసిన 14వేల సీసీటీవీ కెమెరాలు అన్నీ సక్రమంగా పని చేసేలా చూడాలని కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సీసీటీవీ ప్రాజెక్టు, డాక్యుమెంట్ అప÷-లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్ అంశాలపై ఏపీ సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. అయితే, జిల్లాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలన్నీ సక్రమంగా పని చేసేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలను తక్షణం పరిష్కరించి సీసీటీవీలు అన్నీ కెపనిచేసేలా చూడాలన్నారు. ఇక, వివిధ పట్టణ ప్రాంతాల్లో 123 సీసీటీవీ కెమెరాలు పని చేయడం లేదని గుర్తించినట్లు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యకర్శి కె. సురేష్ కుమార్ వివరించారు. వెంటనే అన్ని పని చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనంగా మరో 188 కొత్త కూడళ్ళను గుర్తించి అక్కడ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు ఇప్పటికే ఏజెన్సీకి పనులు అప్పగించడం జరిగిందని, జిల్లా కలెక్టర్లతో తరచు ఈ అంశంపై సమీక్షిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలే కాకుండా సీఎస్ఆర్ నిధులతోనూ, ఇతర విధంగాను ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను కూడా నియంత్రణలోకి తీసుకుని సక్రమంగా పని చేసేలా చూడాలని సీఎస్ విజయానంద్ సూచించారు.

# ఐదేళ్ల విధ్వంసానికి జగన్‌కు క్రెడిట్ ఇవ్వాల్సిందే

**జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి**

**అమరావతి,జనవరి22:** అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంలోనే నీకు క్రెడిట్. అంటూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నా రన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రస్తావించారు. విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మోహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని మాట్లాడుతున్నావంటూ మాజీ సీఎంపై మండిపడ్డారు. జగన్ ఉండి ఉంటే ఆంధప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు గొట్టిపాటి. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే జనం నవ్వుతున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి.


మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# గిరిజన జాతర.. మేడారం!

కొయ్య సెక్కితె బొమ్మరా.. కొలిచి మొక్కితె అమ్మరా..! అంటూ కవి అందెశ్రీ పాడిన పాట ఎంతో అద్భుతమైనది. అందులో ఆధ్యాత్మిక తత్వ చింతనను బాగా వెలవరించారు. భారతదేశ పురాణఇతిహాసాల్లో విగ్రహాలు, దేవుళ్లు, పూజలు కూడా అంతా నమ్మకం, విశ్వాసం, భక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే చెట్టు, పుట్టా, గాలీ,నీరు, రాయిరప్పా అన్నీ మనకు దైవాలే. మనకు మేలుచేస్తున్న ప్రకృతిని దైవంగా కొలవడం ఒక్క భారతీయ సంస్కృతిలోనే చూస్తున్నాం. నమ్మకంతో పూజించడం మన ఆచారం. అది దేవత కావచ్చు.. మైసమ్మ, మారెమ్మ ఇలా ఏ రూపంలో అయినా గ్రామదేవతనలు కొలవడం ఆచారంగా వస్తోంది. అలాంటి ఓ అద్భుతమైన ఆచారంతో కోట్లాదిమంది ఆరాధ్యదైవాలుగా వెలిసిన వారే సమ్మక్క-సారలమ్మలు. సామాన్యమైన గిరిజన కుటుంబానికి చెందిన వీరు అసామాన్యంగా భక్తులు మనస్సులో నిలిచిపోయారు. కేవలం గిరిజనుల నమ్మకం ఇప్పుడు సమస్త జనజాతికి నమ్మకంగా, ఆరాధ్యంగా ఆ దేవతలు వెలిశారు. రెండేళ్లకోమారు జరిగే మేడారాం గిరిజన జాతర చూస్తే..ఆ అమ్మలు జనహృదయంలో ఎంతగా గూడుకట్టుకున్నా రో చెప్పలేం. ఇదంతా అమ్మల మీద ఉన్న గౌరవం కావచ్చు..నమ్మకం కావచ్చు.. విశ్వాసం కావచ్చు.. కొలిచి మొక్కిన వారికి కొండంత వేల్పులుగా వారు నిలిచి పోయారు. గుడిలేదు.. గంటలు లేవు...కట్టుబాట్లు లేవు..పూజలు, ఆరాధనలు, హారతులు వంటివి ఏవీ లేకుండా నేరుగా అమ్మలను తలచుకుని రావడం అన్న ఆధ్యాతిక జాతర బహుశా ప్రపంచంలో ఎక్కడా కానరాదు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క-సారక్క జాతర ప్రారంభం కాబోతున్నది. ప్రారంభానికి ముందే వేలాదిగా భక్తులు తరలివచ్చి గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇది కేవలం జాతర మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా భక్తులు మేడారం అమ్మవార్లను దర్శించుకుంటారు. కుంభమేళా తర్వాత కోట్ల సంఖ్యలో భక్తులను ఆకర్షించే అతిపెద్ద ఉత్సవంగా నిలిచింది. నాలుగు రోజుల జాతరలో పాల్గొనేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఈ ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాది గద్దెలను అభివృద్ది చేశారు. జాతరకు నెల ముందు నుంచే లక్షలాది మంది మేడారానికి పోటెత్తారు. నిజానికి వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లి-కూతుర్లు... తెలంగాణ ప్రాంతాన్ని కాకతీయ రాజులు సుమారు 700 సంవత్సరాలు పరిపాలించారు. సమ్మక్క సారలమ్మలు జగిత్యాల జిల్లా ప్రాంతానికి చెందిన గిరిజన జాతికి చెందినవారు. గిరిజనుల దొర మేడరాజు అడవిలో వేటాడుతుండగా.. ఒక పుట్టపై పులులు, సింహాలు కాపలాగా ఉన్న పసిపాప సమ్మక్కను చూసి.. ఆ పాపను తీసుకెళ్లి పెంచుకున్నాడని చరిత్ర ద్వారా తెలుస్తుంది. అప్పటి వరకు కరువు.. కాటకాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు... సమ్మక్క రాకతో సమస్యలు తగ్గిపోయాయి. అంతేకాదు.. ఎలాంటి జబ్బునైనా ఆమె చేతి పసరుతో రోగాలు నయమయ్యా యని చెబుతుంటారు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత సమ్మక్కను మేడారం పాలకుడు.... గిరిజన దొర...తన మేనల్లుడు అయిన పగిడిద్ద రాజుకు ఇచ్చి వివాహం చేశారు. వీరి దాంపత్య జీవనంలో సారలమ్మ, నాగులమ్మ అనే ఇద్దరు కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. మేడరాజు పొలవాస ప్రాంతానికి కోయ రాజు కాగా... పగిడిద్ద రాజు మేడారాన్ని పాలించాడని చరిత్ర చెబుతోంది. కాకతీయ సామ్రాజ్యం విస్తరణలో భాగంగా, కాకతీయ మొదటి ప్రభువు మేడరాజు పాలించిన ప్రాంతాన్ని ఆక్రమించేందుకు దండెత్తాడు. ఈ దాడిని తట్టుకోలేక మేడరాజు తన కుమార్తె సమ్మక్క దగ్గర మేడారంలో ఆశ్రయం పొందుతాడు. పగిడిద్ద రాజు కాకతీయుల సామంతుడిగా ఉంటూ, వారికి ప్రతి నెలా కప్పం కట్టేవాడు. మూడు సంవత్సరాలుగా ఏర్పడిన కరువుల వల్ల కప్పం కట్టలేకపోవడం... మేడరాజుకు ఆశ్రయం ఇవ్వడం వంటి కారణాలతో కాకతీయులు ఆగ్రహించి మేడారంపై దండెత్తారు. కాకతీయ సైన్యాన్ని ఎదుర్కొనేంత బలం లేకపోయినా.. పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, వారి పిల్లలు సారలమ్మ, నాగులమ్మ, జంపన్నతో సహా కోయ ప్రజలంతా యుద్దానికి సిద్ధమయ్యారు. బలమైన ఆయుధాలు, గుర్రాలు, ఏనుగులతో వచ్చిన కాకతీయ సైన్యంతో వందల సంఖ్యలో ఉన్న కోయ ప్రజలు బాణాలు, మొండి కత్తులతో భీకరంగా పోరాడారు. ఈ యుద్ధంలో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ వీరమరణం పొందారు. కుటుంబ సభ్యుల మరణాలను చూసిన జంపన్న.. అవమానాన్ని భరించలేక పక్కనే ఉన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగును జంపన్న వాగుగా పిలుస్తున్నారు. తన కుటుంబ సభ్యులందరూ మరణించారని తెలిసిన సమ్మక్క, ఏమాత్రం వెనుకాడకుండా కాళీమాతలా విజృంభించి శత్రువులను ఎదుర్కొంది. అయితే, వెనుక నుంచి ఒక సైనికుడు దొంగచాటున పొడిచి సమ్మక్కను తీవ్రంగా గాయపరిచాడు. రక్తం కారుతుండగానే ఆమె చిలుకల గుట్ట వైపు వెళ్లి, నెమలినార చెట్టు కింద ఉన్న పుట్ట దగ్గర కుంకుమ భరిణెగా మారి అదృశ్యమైందని చెబుతుంటారు. సమ్మక్క అదృశ్యమైన తర్వాత, గిరిజన ప్రజలకు ఆకాశం నుంచి కొన్ని మాటలు వినిపించాయి. 'ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరూ వీరుడిలా రాజ్యాన్ని పాలించాలని, ఇక్కడ రెండు గద్దెలు కట్టి రెండేళ్లకొకసారి ఉత్సవం జరిపిస్తే వారి కోరికలు నెరవేరుస్తాను' అని ఆ మాటల సారాంశం. ఈ మాటలను అమ్మ ఆదేశంగా భావించిన గిరిజనులు.. అప్పటి నుంచి అమ్మలకు జాతర నిర్వహిస్తున్నారు. ప్రతి రెండేళ్లకోసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంలో ఈ మహా జాతర జరుగుతుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అనేక సంప్రదాయాలు పాటిస్తారు. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకొస్తారు. రెండవ రోజు చిలుకల గుట్టలోని కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగిపోతారు. మూడవ రోజు అమ్మవార్లు సమ్మక్క, సారక్క ఇద్దరూ గద్దెలపై కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తారు. నాలుగవ రోజు సాయంత్రం వారికి ఆవాహన పలికి తిరిగి వనప్రవేశం చేయిస్తారు. దీంతో మేడారం జాతర ముగుస్తుంది. ఈ పూజలను వంశపారంపర్యంగా గిరిజన పూజారులే నిర్వహిస్తారు. అమ్మవార్లకు బంగారంగా బెల్లాన్ని సమర్పించుకోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# వీబీ జీ రామ్ జీకు వ్యతిరేకంగా ఆందోళన

- పార్లమెంట్ వేదికగా పోరాడుతాం
- విపక్ష నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ బిల్లు 'వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఉద్దేశం, గతంలో తీసుకువచ్చిన 'మూడు నల్ల వ్యవసాయ చట్టాల' ఉద్దేశం ఒకటేనని విమర్శించారు. జవహర్ భవన్‌లో గురువారం నాడు జరిగిన నేషనల్ ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్మికుల



సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందన్నారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోదీ కోరిక అని తప్పుబట్టారు. కొద్దికాలం క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వాళ్లు తెచ్చారని, అంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం జరిపామని, రైతులు దాన్ని అడ్డుకున్నారని గుర్తు చేసారు. దాంతో ఆ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. రైతుల విషయంలో అప్పుడు చేసినట్టే ఇప్పుడు అదే పని కార్మికుల విషయంలోనూ చేస్తున్నారని అన్నారు. కొత్త చట్టంతో బీజేపీ పాలిత రాష్ట్రాలకే పనులు, నిధులను కేంద్రం కేటాయిస్తుందని చెప్పారు. పేద ప్రజల పని హక్కును కేంద్రం హరిస్తూ, ఆధునిక భారత్‌ను విచ్ఛిన్నం చేయాలని కుట్ర జరుపుతోందని రాహుల్ ఆరోపించారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య
# అమృతభారత్ ఎక్స్‌ప్రెస్

నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోడీ






**న్యూఢిల్లీ,జనవరి 22:** తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శుభవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించ నున్నారు. తిరువనంతపురం- చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్ప టికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనంతపురం-చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరు కుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

# స్వల్పంగా దిగివచ్చిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,జనవరి 22 :** బంగారం.. వెండి ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. గత కొద్దిరోజులగా ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. గోల్డ్, సిల్వర్ పోటాపోటీగా రాకెట్‌లా దూసుకుపోయాయి. సరికొత్త రికార్డ్‌లు సృష్టిస్తూ కొనుగోలుదారులను బెంబేలెత్తించాయి. అలాంటిది బుధవారం అగ్ర రాజ్యాధినేతల నుంచి వచ్చిన సానుకూల ప్రకటనలు పసిడి పరుగులకు బ్రేక్‌లు పడేలా చేశాయి. భారతదేశంతో వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత పెంచుకుంటున్నట్లు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా లేయెన్ ప్రకటించారు. అలాగే అతి త్వరలో భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం పూర్తవుతుందని ట్రంప్ ప్రకటించారు. ఈ ఇద్దరి నేతల ప్రకటనతో బంగారం, వెండి ధరలు దిగొచ్చినట్లుగా కనబడుతోంది. ఈరోజు తులం గోల్డ్‌పై రూ.2,290 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. ఇది కూడా చదవండి: ఉసబీపు: 'బోర్డ్ ఆఫ్ పీస్'పై అగ్ర రాజ్యాలు ఘర్షణ.. కారణమిదేనా!? తులం గోల్డ్‌పై రూ.2,290 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,54,310 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.2,100 తగ్గడంతో రూ.1,41,450 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,720 తగ్గడంతో రూ.1,15,730 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక సిల్వర్‌కు బ్రేకులు పడ్డాయి. ఈరోజు కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.3,40,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి ధర రూ.3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది.





# భోజ్‌శాలపై సుప్రీం కీలక ఆదేశాలు

ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి

**భోపాల్, జనవరి 22:** మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ మతస్థులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. నమాజ్ చేసుకునేందుకు వచ్చే ముస్లిం కమ్యూనిటీ వ్యక్తుల జాబితాను జిల్లా యంత్రాంగానికి అందజేయాల్సి ఉంటుందని సీజేఐ సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్యా బాగ్చి, విపుల్ ఎం పాంచోలితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరువర్గాల వారు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించింది. భోజ్‌శాల 11వ శతాబ్దం నాటి కట్టడమని, సరస్వతీ దేవి ఆలయమని హిందువుల వాదనగా ఉంది. ముస్లింలు దీనిని కమల్ మౌలా మసీదుగా పిలుస్తుంటారు. 2003లో ఇందుకు సంబంధించి ఏఎస్ఐ ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం నమాజ్‌లు మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ చేసుకోవచ్చని, హిందువులు వసంత పంచమి పూజలు నిర్వహించుకోవచ్చని, ప్రతి మంగళవారం వారికి అనుమతి ఉంటుందని సుప్రీం ఆదేశాల్లో పేర్కొంది. అయితే.. వసంత పంచమి శుక్రవారం నాడు వస్తే ఎలాంటి ఏర్పాట్లు చేయాలనేది అందులో పేర్కొనలేదు. ఈసారి జనవరి 23న వసంత పంచమి, శుక్రవారం కలిసి రావడంతో ఇరువర్గాలు తమ మతపరమైన ప్రార్థనలు నిర్వహించు కునేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి.

# ఎర్రచందనం పట్టివేత

**రైల్వే కోడూరు,జనవరి 22:** అక్రమంగా కారులో తరలిస్తున్న 28ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే కోడూరు టాస్క్ ఫోర్స్ కంట్రోల్ ఆర్ఐ కృపానంద తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన సమాచారంతో నెల్లూరు- గూడూరు మార్గంలో వెళుతున్న వాహనాలను తనిఖీ చేపట్టారు. వీరు వెంకటాచలం చెక్ పోస్టు వద్దకు చేరుకోగా, ఒక మోటారు సైకిల్లో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని, వీరితో పాటు వెనకే వస్తున్న ఒక కారును అడ్డగించి,కారును ఆపిన వెంటనే అందులోని వ్యక్తులు దిగి పారిపోయే ప్రయత్నం చేయగా టాస్క్ ఫోర్సు పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకొని కారులో తనిఖీ చేయగా అందులో 28ఎర్రచందనం దుంగలు లభించాయని అన్నారు. నలుగురిని నెల్లూరు,తిరుపతి జిల్లాలకు చెందిన వారిగా గుర్తించి వీరిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

# క్రొయేషియాలో భారత ఎంబసీపై దాడి..

ఎంఈఏ తీవ్ర అభ్యంతరం

**న్యూఢిల్లీ:** ఐరోపా దేశం క్రొయేషియా రాజధాని జాగ్రెబ్‌లోని భారత రాయబార కార్యాలయంలోకి ఖలిస్థానీ వేర్పాటువాదులు చొరబడి విధ్వంసం సృష్టించడంపై భారత్ ఘాటుగా స్పందించింది. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో కోరింది. వియన్నా తీర్మానం ప్రకారం దౌత్య ప్రాంగణంలో నిబంధనల ఉల్లంఘున జరగరాదని, ఆయా ప్రాంతాల్లో తప్పనిసరిగా రక్షణ కల్పించాల్సి ఉంటుందని ఎంఈఏ పేర్కొంది. 'భారత వ్యతిరేక శక్తులు మా రాయబార కార్యాలయంలో చొరబడి విధ్వంసం సృష్టించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ వ్యవహారాన్ని ఢిల్లీ, జాగ్రెబ్‌లోని క్రొయేషియా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాం. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరాం. ఇలాంటి ఘటనలు వాటి వెనుక ఉన్న వ్యక్తుల స్వభావం, ఉద్దేశాలను సూచిస్తాయి. చట్టాన్ని అమలుచేసే సంస్థల అధికారులు వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలి' ఎంఈఏ పేర్కొంది. కాగా, జాగ్రెబ్‌లోని భారత రాయబార కార్యాలయంలోకి కొందరు ఖలిస్థాన్ వేర్పాటువాదులు చొరబడి విధ్వంసం సృష్టించినట్టు గురువారం ఉదయం వార్తలు వెలువడ్డాయి. భారత రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఈయూ నేతలు న్యూఢిల్లీలో పర్యటించనున్న వేళ ఈ ఘటన చోటుచేసుకుంది.

## క్రొయోషియాలో మోదీ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది క్రొయేషియాలో పర్యటించారు. ఆ దేశంలో పర్యటించిన తొలి భారత ప్రధానిగా కూడా ఆయన రికార్డును సొంతం చేసుకున్నారు. జాగ్రెబ్‌లో మోదీకి క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ సాదర స్వాగతం పలికారు. ద్వైపాక్షిక సమావేశంలో ఇరువురు నేతలు పాల్గొన్నారు. భారత విదేశాంగ శాఖ



మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీలు కూడా హాజరయ్యారు. మోదీ పర్యటనలో వ్యవసాయం, సంస్కృతి, సైన్స్ రంగాల్లో నాలుగు ఎంఓయూలపై సంతకాలు .జరిగాయి.

# మనసులో మాట దినపత్రిక డైలీ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న రాష్ట్ర జిసిసి చైర్మన్




- విద్యాశాఖ అధికారిని క్యాలెండర్ అందిస్తున్న మనసులో మాట తెలుగు దినపత్రిక జిల్లా ఇన్చార్జి

**పాడేరు జనవరి 22 (మనసులో మాట)..** పాడేరు మండల కేంద్రంలోని స్థానిక జీసీసీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో కంచర్ల మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో వెలువడుతున్న మనసులో మాట దినపత్రిక డైలీ క్యాలెండర్‌ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యాశాఖ అధికారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు క్యాలెండర్లు డైరీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పగల శక్తి పత్రికలకే ఉందని పేర్కొన్నారు. మనసులో మాట దినపత్రిక ప్రజా సమస్యలపై మరింత లోతైన కథనాలతో పాఠకుల విశ్వాసాన్ని సంపాదించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం



అధ్యక్షులు పి. సూర్యారావు, మనుషులు మాట తెలుగు దినపత్రిక జిల్లా ఇన్‌చార్జి బాక లవకుశ, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి,విలేకరులు పాడేరు రూరల్ విలేకరి కొర్రా ఆనంద్, ఉదయ్, పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణీయమైన డిజైన్లతో రూపొందించిన ఈ డైలీ క్యాలెండర్ పాఠకులకు నిత్యం ఉపయోగపడే విధంగా ఉండటంతో పాటు, మరిన్ని ముఖ్యమైన అంశాలను సమగ్రంగా తెలియజేస్తుందని నిర్వాహకులు తెలిపారు.



# అయోధ్య బాలరాముని సేవలో ఏపీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్

**నర్సీపట్నం రూరల్/ అయోధ్య, జనవరి 22, ( మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు గురువారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సమేతంగా బాలరాముడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి చేరుకున్న స్పీకర్, డిప్యూటీ స్పీకర్లకు ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన సతీమణి పద్మావతితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించగా, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు కూడా తన సతీమణితో కలిసి రాముడిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ పండితులు వారికి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు . రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అరకు చలి ఉత్సవ్ - 2026

## ప్రజలు,పర్యటకుల భాగస్వామ్యంతో, అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు జనవరి 22 ( మనసులో మాట ):** పర్యాటకులు, ప్రజల భాగస్వామ్యంతో, అధికారులసమన్యాయంతో మూడు రోజుల పాటుఘనంగా అరకు చలి ఉత్సవ్ ను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో అరకు చలి ఉత్సవ్ 2026 నిర్వహణ ఏర్పాట్లు పై ఆయన ప్రిలిమినరీ (ముందస్తు) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అరకు అందాలను ప్రపంచానికి చాటిచెప్పేలా, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు ఉండాలని పేర్కొన్నారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. మొదటి రోజు 30 జనవరి 2026 అడ్వెంచర్ & కాంటెంపోరారీ కల్చర్ సాహస క్రీడలు, ట్రెకింగ్ మరియు ఆధునిక సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రత్యేక అడ్వెంచర్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నారు. రెండవ రోజు 31 జనవరి 2026 యూత్, స్పోర్ట్స్ & ట్రైబల్ లైఫ్ స్టైల్ యువత కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహిస్తారు. గిరిజన జీవనశైలిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు, గిరిజన కళారూపాలు మరియు సంప్రదాయ వంటకాల ప్రదర్శనలు, స్టాల్స్ ఏర్పాట్లు ఉంటాయి. మూడవ రోజు (01 ఫిబ్రవరి 2026): ముగింపు వేడుకలు స్థానిక కళాకారుల ప్రదర్శనలు మరియు బహుమతి ప్రధానోత్సవంతో ఉత్సవాల కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాలకు వచ్చే పర్యాటకుల కోసం రవాణా, తాగునీరు, మరియు భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఉత్సవ్ కార్యక్రమం ఏర్పాట్లు నోడల్ అధికారులు, జిల్లా అధికారులు,అనంతగిరి, డుంబ్రి గూడ, పాడేరు, ఎంపీడీవోలు మండల తాసిల్దార్లు, పర్యటకశాఖ, డి ఆర్ డి ఏ, గిరిజన సంక్షేమ శాఖ, సంబంధిత శాఖలో నిర్వహణ లో భాగసమ్యం అవుతారని పేర్కొన్నారు.

# 29, 30 లలో అనకాపల్లి ఉత్సవ్ నిర్వహణ

## ఉత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పిలుపు






**అనకాపల్లి, జనవరి 22 (మనసు లో మాట):** జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ తెలిపారు. ఈ నెల 29, 30 తేదీలలో జిల్లాలో నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవ ఏర్పాట్ల పై గురువారం కలెక్టరు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఈ నెల 29, 30 తేదీలలో అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు చోట్ల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొండకర్ల ఆవ, తిక్కవానిపాలెం, అనకాపల్లి లలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా కొండకర్ల ఆవ వద్ద బోటింగ్, జిల్లా సంస్కృతి సాంప్రదాయాలు, స్థానిక ఉత్పత్తులపై ప్రజలకు, విద్యార్థులకు సృజనాత్మకత, అవగాహన కలిగించేవిధంగా స్టాల్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిక్కవానిపాలెం వద్ద సాహస క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు పట్టణంలో కార్నివాల్, అనకాపల్లి బెల్లం మార్కెట్ యార్డు నందు ఫ్లవర్ షో, ఎన్.టి.ఆర్. స్టేడియం నందు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన, బాణాసంచా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్.టి.ఆర్. స్టేడియం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 29 న సింగర్ సునీత, 30 న రామ్ మిరియాల సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శాసనసభ్యులు రామకృష్ణ, రమేష్ బాబు, విజయ్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ పర్యాటక అభివృద్ధికి ఎంతో అవకాశాలు కలవన్నారు. విద్యార్థులకు, ప్రజలకు స్థానిక ఉత్పత్తులపై అవగాహన కల్పించే విధంగా ఏటికొప్పాక బొమ్మలు తయారీ, కుండలు, వెదురుబుట్టలు, చేపల వలలు తయారీ విధానాలపై స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ కార్యక్రమాలు ఏర్పాటుచేసే ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. పోలీసు బందోబస్తు, గజ ఈతగాళ్లను ఏర్పాటుచేయాలని తెలిపారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి జిల్లాకు బ్రాండింగ్ తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థానికంగా ప్రతిభ గల యువతను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఆర్డీఓ షేక్ ఆయిషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల భద్రతకు మరిన్ని పటిష్ట చర్యలు చేపట్టాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం (మనసులోమాట) జనవరి 22 :** మహిళా పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో రికార్డు రూము, కంప్యూటర్ రూములను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను, మహిళలపై జరిగిన అఘాయిత్యాలు పై నమోదైన కేసుల దర్యాప్తు వివరాలను అడిగితెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో భాగంగా సీజ్ చేసిన వస్తువులను ప్రాపర్టీ రిజిస్టర్లో నమోదుచేస్తున్నది లేనిది అధికారులని అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్స్ ను పరిశీలించి, దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేసారు. మహిళా పోలీసు స్టేషన్ను ఆశ్రయించే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో విని, సహాయపడాలన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే అఘాయిత్యాల పట్ల, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, శక్తీ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోక్సో కేసుల లో నిర్ణీత గడువులోగా సంబంధిత కోర్టులలో అభియోగ పత్రాలు దాఖలు చేసి, నిందితులకు శిక్ష పడే విధంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మమేకమై వృత్తిపరమైన మరియు వ్యక్తిగత సమస్య లను తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతా మన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐ ఇ. నరసింహ మూర్తి, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

# కేజీబీవీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ కే. సాహిత్

- 9వ తరగతి విద్యార్థినులతో ముఖాముఖి విద్యా ప్రమాణాలపై ఆరా



**పాడేరు రూరల్, జనవరి 22 (మనుసులో మాట)..** పాడేరు మండలం లగ్గపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను అసిస్టెంట్ కలెక్టర్ కే. సాహిత్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న వసతులు, విద్యార్థినులకు అందుతున్న భోజన సదుపాయాలను ఆయన స్వయంగా గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన 9వ తరగతి విద్యార్థినులతో ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినుల చదువు తీరును, పాఠ్యాంశాలపై వారి అవగాహన స్థాయిని, పాఠశాలలో అమలవుతున్న ముస్తాబు కార్యక్రమం నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థినుల నైపుణ్యాలను అంచనా వేసేందుకు కొన్ని ప్రశ్నలు వేసి, వారి సమాధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. వసతి గృహ పరిశీలనలో భాగంగా గదుల పరిశుభ్రత, సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినులకు నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేలా చూడాలని వార్డెన్, సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గిరిజన ప్రాంత విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బందికి ఆయన పునరుద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు



# పదోన్నతి పొందిన ఏఆర్ఎస్ఐ లకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ అభినందనలు

**అనకాపల్లి టౌన్, జనవరి 22: మనసులో మాట..** పదోన్నతి అనేది బాధ్యతను పెంచుతుందని, నూతన హోదాలో మరింత అంకితభావంతో పనిచేసి జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకాంక్షించారు. ఇటీవల ఏఆర్ఎస్ఐ లుగా పదోన్నతి పొంది, అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో బాధ్యతలు స్వీకరించిన 8 మంది అధికారులు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్పీ కి పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా పోలీసు వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని కోరారు. తమపై నమ్మకంతో పదోన్నతి కల్పించినందుకు తమను అభినందించినందుకు ఏఆర్ఎస్ఐలు డీ.పీ పైడినాయుడు, కే . జే .ప్రకాష్,డి.తాతం నాయుడు,ఎం. బ్రహ్మ , కె . ఎన్ మూర్తి,బి.వై.నాయుడు,ఎల్. సన్యాసి నాయుడు,ఎం.ఏ నయీమ్ లు ఎస్పీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంటింటి కొళాయిలు ఇవ్వడమే లక్ష్యం

- జిల్లా కార్య నిర్వహాక ఇంజనీర్ అనిల్ కుమార్



**అనకాపల్లి రూరల్, జనవరి 22 (మనసులో మాట):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలందరికీ రక్షిత మంచినీటి సరఫరా కోసం పనిచేస్తున్నట్లు జిల్లా కార్యనిర్వాహక అధికారి జె అనిల్ కుమార్. అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్న అనకాపల్లి, కసింకోట మండలాలలో జరుగుతున్న గ్రామీణ మంచినీటి సరఫరా చేయు అభివృద్ధి పనులలో భాగంగా జిల్లా కార్యనిర్వక ఇంజనీరు జే. అనిల్ కుమార్ కాంట్రాక్టర్లు, అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. అనకాపల్లి సబ్ డివిజన్ నందు జరుగుతున్న పనుల పురోగతి తెలుసుకొని వాటిని పూర్తిచేసే దిశలో చర్యలు తీసుకోవడం జరిగింది. నియోజకవర్గానికి 28.77 కోట్లు రూపాయలతో 184 పనులకు గాను పూర్తయిన పనులు 106 కాగా ప్రస్తుతం జరుగుతున్న పనులు 78 సకాలంలో పూర్తి చేసి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికి కులాయి వెయ్యడమే లక్ష్యముగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు జరిపే విధంగా దిగువ స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మండలంలో మంచినీటి పథకముల మరమ్మత్తులు కొన్ని విధముగా సమ్మర్ క్రాస్ ప్రోగ్రామ్ని నిర్వహించవలసిందిగా ఆదేశాలు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పి ఎల్ న్ ప్రసాద్, డి ఈ ఈ, ఆర్డబ్ల్యూఎస్, అనకాపల్లి, పి. వనజాక్షి, ఏ ఈ ఈ, డివిజన్ ఆఫీసు, అనకాపల్లి, ఏ ఈ ఈ హిమబిందు, ఆర్డబ్ల్యూఎస్, అనకాపల్లి, కె. శ్రీనివాస్, ఏఈ, కశింకోట, సంబంధిత కాంట్రాక్టర్లు హాజరయ్యారు.

# రెవిన్యూ, హోంమంత్రిని కలిసిన విఆర్వోల సంఘం ఉపాధ్యక్షుడు శంకర్



**దేవరాపల్లి, జనవరి 22, (మనసులో మాట) :** రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత ను వీఆర్వోల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్లె శ్రీరామ్ మూర్తి, రాష్ట్ర వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల శంకరరావు గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. శంకరరావు మాట్లాడుతూ వీఆర్వోలు ఈ ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ కు వివరించినట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షుడు శశిధర్, జిల్లా డివిజన్ అధ్యక్షుడు పెదబాబు, జిల్లా జనరల్ సెక్రెటరీ చిననాయుడు, తదితరులు ఉన్నారు.



# తీయ అధ్యక్షుడిగా సమర్థ నేత నితిన్ నబీన్ కు పగ్గాలు

## అభినందనలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి

**అనకాపల్లి రూరల్, జనవరి 22 (మనసులో మాట):** భారతీయ జనతా పార్టీ 13వ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్ కు బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. గురువారం చదువులవారి వీధి, జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నితిన్ నబీన్ పిన్న వయసులో బీహార్ రాష్ట్రంలో ఐదు సార్లు వరుసగా ఎమ్మెల్యేగాను, రెండుసార్లు మంత్రిగాను పనిచేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయ అనుభవం గడించడం, బిజెపి పార్టీలో జాతీయ అధికార ప్రతినిధి వంటి అనేక పదవులు నీతి నిజాయితీ, నైతిక విలువలతో వ్యవహరించడం, ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగి ఉండడంతో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయినా బిజెపి పార్టీ నేడు 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అధికారంలో ఉందని మిగిలిన 9 రాష్ట్రాలలో నితిన్ నవీన్ ఆధ్వర్యంలో అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, స్థానిక ఎంపీ సీఎం రమేష్ సహాయ సహకారాలతో అనకాపల్లి జిల్లాలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పొలమరశెట్టి నాగేశ్వరరావు, మారిశెట్టి బాస్కరరావు, గేదెల స్వరూప్, కొణతాల సాయిరాం, ప్రసాద్, బల్లెన నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# జంతు సంక్షేమం పై విద్యార్థి స్థాయి నుంచే అవగాహన అవసరం

## రోలుగుంట పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావు



**రోలుగుంట మనసులో మాట జనవరి 22..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం నిండుకొండలో జాతీయ జంతు సంక్షేమ పక్షోత్సవాలులో భాగంగా రోలుగుంట పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావ నిండుగొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జంతు సంక్షేమం గూర్చి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు రవివర్మ, ఉపాధ్యాయులు జోగారావు,సోమేష్,శివాజీ,సత్య,ఈశ్వర్ మరియు విద్యార్థులు పశుసంవర్ధక సహాయకులు హారిక, గోపాలమిత్ర సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ మనిషి తో పాటు అన్ని జీవరాశులకు ఈ భూమి పై నివసించే హక్కు, వనరులు వినియోగించుకునే హక్కు ఉన్నాయని తోటి జీవులు గా వాటి పై జాలి దయ కలిగి ఉండడం ఇప్పటినుండే అలవర్చుకోవాలని తెలియచేశారు.
అనాదిగా వస్తున్న మానవుల మరియు పశు పక్ష్యాదుల పరస్పర ప్రయోజక జీవన విధానాలకు గుర్తు గా ప్రతీ సంవత్సరం జనవరి 23 న జాతీయ జీవ జంతు కళ్యాణ్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కైండ్ నెస్ క్లబ్ ల ఏర్పాటు చేయడం, వ్యాసరచన,ప్రసంగాలు, గ్రూప్ డిస్కషన్ ఇతరత్రా అలవాట్లు ద్వారా విద్యార్థులులో దయాగుణం, ప్రేమ,సేవాభావం పెరిగి ప్రకృతి ప్రేమికులుగా, సహజ సంపద పరిరక్షకులుగా, పర్యావరణ హితులుగా మారే అవకాశం ఉంది అని తెలిపారు.

# నేడు సామూహిక అక్షరాభ్యాసం

చోడవరం,జనవరి 22(మనసులో మాట ): మండల కేంద్రం చోడవరం శ్రీ విజ్ఞాన్ స్కూల్ లో నేడు(శుక్రవారం ) సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది . వసంత పంచమి సందర్భంగా ఉదయం 9.09 గంటల ముహూర్త సమయానికి హాజరైన చిన్నారులకు వేద పండితుల వేద మంత్రోత్సరణతో అక్షరాభ్యాసం చేయించనున్నారు. ఆసక్తి గల తల్లి దండ్రులు తమ చిన్నారుల నిర్ణీత సమయానికి ముందుగా గాంధీగ్రామం పంచాయతీ పరిధి శాంతి నగర్ లో శ్రీ విజ్ఞాన్ పాఠశాలకు హాజరు కావాలని కోరారు . ఇదిలా ఉండగా స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరాలయం లో వసంతపంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు . ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

## - టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



**నర్సీపట్నం రూరల్, జనవరి 22, ( మనసులో మాట) :** నిరుపేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం నర్సీపట్నంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి ఆపద్బాంధవిలా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన బాధితులకు సత్వరమే సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ. 4.50 లక్షల విలువైన చెక్కులను ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. నర్సీపట్నం శారదానగర్‌కు చెందిన చిన్నారి వాగ్దేవి వైద్యం కోసం మంజూరైన రూ. 3,45,679, మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన శెట్టి దేముడుకు రూ. 36,327, మాకవరపాలెంకు చెందిన రుత్తల రామాయమ్మకు రూ. 31,843, నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామానికి చెందిన రొంగలి నూకాలతల్లికి రూ. 36,084 ఆర్థిక సాయం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండలం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, మాకవరపాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు నాయుడు, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ జంపన నాగేంద్ర రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రేమ, పెళ్లి పేరుతో బాలికను మోసం చేసిన నిందితుడికి 20సం.ల కఠిన కారాగార శిక్ష, జరిమాన

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం (మనసులోమాట) జనవరి 22:** సంవత్సర కాలంలోనే నిందితుడికి 20 సం.లు కఠిన కారాగార శిక్ష, రూ.3వేలు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి రూ.5 లక్షలు పరిహారం మంజూరు చేసారని జిల్లా ఎస్పీపేర్కొన్నారు. ఒక పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగార శిక్ష పడిందని, గడిచిన 6 నెలలలో 13 పోక్సో కేసులలో నిందితులకు శిక్షలు విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.పోక్సో కేసులలో శిక్షలు పరంగా రాష్ట్రంలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని జిల్లా ఎస్పీతెలిపారు.మైనర్ బాలికలు మరియు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు.
జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషనులో 2024 సం. నవంబర్ మాసంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు బొబ్బిలి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సింగారపు అజయ్ (20 సం. లు) అనే వ్యక్తికి విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీమతి కే.నాగమణి గారు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,000/-లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ. 5 లక్షలను మంజూరు చేయాలని జనవరి 20న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.
వివరాల్లోకి వెళ్ళితే.. బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామంలో ఒక మైనరు బాలిక తన అమ్మమ్మ వాళ్ళ ఇంటిలో ఉంటూ ఇంటర్మీడియట్ చదువుకొనుటకు రోజూ బొబ్బిలి వెళ్లి వస్తుండేది. నిందితుడు సింగారపు అజయ్ (20 సం. లు) పై గొల్లపల్లి గ్రామానికి చెందిన సింగారపు అజయ్ (20 సం. లు) అనే వ్యక్తి ఆ మైనరు బాలికను ప్రేమ పేరుతో వెంటపడి, తనను ప్రేమించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆ బాలికను శారీరకంగా అనుభవించి మోసం చేసాడన్నారు. ఆ బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై బొబ్బిలి పోలీసు స్టేషను ఎస్ఐ ఆర్.రమేష్ తే.24.11.2024దిన పోక్సో కేసు నమోదు చేశారన్నారు. అనంతరం అప్పటి బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించి, నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసేటట్లు పోలీసు మరియు జ్యుడిషియల్ అధికారులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.
నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు శ్రీమతి కె.నాగమణి గారు నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగారం మరియు రూ. 3,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎస్.రామమూర్తి నాయుడు వాదనలు వినిపించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన అప్పటి బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఎస్ఐ ఆర్.రమేష్, సి.ఎం.ఎస్. హెచ్చి సిహెచ్.రామకృష్ణ, కోర్టు హెడ్ కానిస్టేబులు ఎం.మన్మధరావు, స్పెషల్ పిపి ఎస్.రామమూర్తి నాయుడులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.
నిన్నటికి నిన్న ఒక పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగార శిక్ష పడిందని, గడిచిన 6 నెలలో 13 పోక్సో కేసులలో నిందితులకు శిక్షలు విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. పోక్సో కేసులలో శిక్షలు పరంగా రాష్ట్రంలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. మైనర్ బాలికలు మరియు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు

# పద్మనాభంలో వైసీపీ సమరశంఖం

## - కార్యకర్తల్లో జోష్ నింపిన మజ్జి శ్రీనివాసరావు, సిరమ్మ



**విజయనగరం పద్మనాభం (మనసులోమాట) జనవరి 22 :** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ , ప్రజల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది. పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల స్థాయి పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**క్షేత్రస్థాయిలో పోరాడదాం: మజ్జి శ్రీనివాసరావు పిలుపు**

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఉత్తరాంధ్ర రీజనల్ కో -ఆర్డినేటర్ కూరసాల కన్నబాబు, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, ఉత్తరాంధ్ర జోన్-1కో-ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి గార్లు మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో గళమెత్తాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజలకు అండగా నిలవడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. మరియు కార్యకర్తలకు ధైర్యం నూరి పోశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీఎల్లప్పుడూ ప్రజా పక్షమే నని, ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు.

**యువతకు స్ఫూర్తిగా సిరమ్మ**

ఈ సమావేశంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆమె, కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. వారసత్వం అంటే కేవలం పదవి కాదు, ప్రజల పట్ల ఉండే బాధ్యత అని ఆమె తన నడవడికతో చాటిచెప్పారు.
ముఖ్యంగా యువతను రాజకీయాల్లో క్రియాశీలకం చేయడంలో సిరమ్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. "నాయకుడు అంటే కార్యకర్తలతో కలిసి నడిచేవాడు" అనే సిద్ధాంతంతో ఆమె క్యాడర్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలకు, నాయకత్వానికి మధ్య వారధిలా నిలుస్తూ ఆమె చూపిస్తున్న చొరవ భీమిలి నియోజకవర్గ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది.

**నాయకుల ఐక్యమత్యం.**

ఈ కార్యక్రమంలో విశాఖ వైస్ జెడ్పీ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కె రాంబాబు, బుగత సత్యనారాయణ, తలాడ పద్మనాభం (పద్దు)తో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. సిరమ్మ రాకతో పద్మనాభం మండల పార్టీలో కొత్త జోష్ నెలకొందని, పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషి భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జోనల్ స్థాయి ఇంగ్లీష్ స్పెల్ బీ పోటీల్లో మాకవరపాలెం మండలం విద్యార్థుల సత్తా



**మాకవరపాలెం జనవరి 22 ( మనసులో మాట)..** మాకవరపాలెం మండలానికి చెందిన విద్యార్థులు జోనల్ స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ స్పెల్ బీ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షణీయంగా మారింది. ఈ పోటీల్లో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని మాసారపు లక్ష్మీ లావణ్య, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎరుకన్నపాలెం నుండి ఐదవ తరగతి విద్యార్థిని అడిగర్ల గంగా భవాని, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరుగుపాలెం లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని కే. నేహ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తాజాగా ప్రకటించారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోట గురువు లో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి ఎంపికైన విద్యార్థులకు గౌరవ రీజనల్ జాయింట్ డైరెక్టర్, విశాఖపట్నం శ్రీ విజయ భాస్కర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభకు తోడ్పడిన పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.



# నూతన గుంట పాలెం లో పశు వైద్య శిబిరం

## - డాక్టర్ అల్ఫోన్సా జార్జ్

**కశింకోట,జనవరి 22,మనసులో మాట..** మండలంలోని నూతలగుంట పాలెం గ్రామంలో గురువారం రోజున పశు ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని నర్సింగబిల్లి పశు వైద్యాధికారి డా. ఆల్ఫోన్సా జార్జ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆల్ఫోన్సా జార్జ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలలో భాగంగా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో పెద్ద జంతువులు, దూడలు, గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు (డీవార్మింగ్) అందించి ఉత్పాదకత, రోగనిరోధక శక్తి పెంపు , మరణాల తగ్గింపునకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా అనారోగ్యంతో ఉన్న జంతువులకు చికిత్స, గర్భ కోసం వ్యాధులు చికిత్స చేయడంతో పాటు రైతులకు ఖనిజ మిశ్రమాలు మరియు సప్లిమెంట్లు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కలిగోట్ల నూకరత్నం నాయుడు, వైస్ ఎం.పి.పీ. నమ్మి మీనా గణేశ్, మాజీ సర్పంచ్ ఎలమంచలి వెంకట్రావు, పాల సంఘం అధ్యక్షుడు గౌరి బాబురావు, జెర్రిపోతుల నూకనాయుడు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాళ్లపాలెం పశు వైద్య శిబిరంలో పాల్గొన్న 40 మంది పశుపోషకులు

## - పశు వైద్యాధికారిని... డాక్టర్ దయానా



**కశింకోట, జనవరి 22 మనసులో మాట..** మండలంలోని తాళ్లపాలెం గ్రామీణ పశు గణశాల కేంద్రం నందు జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకమువారి సౌజన్యంతో కన్నూరుపాలెం పశువైద్యాధికారిణి డాక్టర్ దయానా పశు ఆరోగ్య శిబిరాలు శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు కర్రీ సత్యనారాయణ, కాయలమురళీధర్, ఉల్లింగల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయానా మాట్లాడుతూ పశు వైద్య శిబిరాలు ను మండలం లో ఉన్న పశు పోషకులు అంధరు సధ్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఈనెల 19 నుండి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడును అన్నారు. తాళ్లపాలెం శిబిరానికి వచ్చిన 30పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు.35 పశువులకు 50 పెయ్యలకు ,200 గొర్రెలు, మేకలకు నట్టల నివారణా మందుని అందజేశామని తెలియజేశారు.40 మంది పశుపోషకులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది తేజ, నాగమణి , సన్యాసిరావు, కరుణశ్రీ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బట్టల బ్యాగును బాధితులకు అందజేత

## - విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు



**విజయనగరం (మనసులోమాట) జనవరి 22:** పట్టణంకు చెందిన ఒక మహిళ పట్టణంలో వివిధ షాపులలో బట్టల షాపింగ్ చేసి విజయనగరం ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద ఆటో ఎక్కి కోట, మూడు లాంతర్ల మీదుగా బూడి వీధిలో దిగి సుమారు రూ.15,000లు విలువగల బట్టల బ్యాగును ఆటోలో మరిచిపోయి తన ఇంటికి వెళ్ళిపోయింది. అనంతరం విజయనగరం 2వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు వెంటనే తన పరిధిలో ఏర్పాటు చేసిన సి.సి.టి.వి. కెమెరాల ద్వారా ఆ ఆటోను గుర్తించి తన బృందాన్ని పంపించి ఆ బ్యాగును రికవరీ చేసి బాధిత మహిళకు అందించటం జరిగిందని అన్నారు. పోలీసులు ఎంతో బాధ్యతతో వెంటనే పోయిన బ్యాగును వెతికి ఇచ్చినందుకు ఆమె ఆనందాన్ని వ్యక్తం చేసి, 2వ పట్టణ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామగిరిలో ఉచిత పశు వైద్య శిబిరం

## - డాక్టర్ సుమతీ రాణి ఆధ్వర్యంలో



**మునగపాక, జనవరి 22, మనసులో మాట..** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుమతీరాని రైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో గల రామగిరిగ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుమతీరాణి పశువులకు గర్భకోస పరీక్షలు చేసి తగిన చికిత్సలు చేయడం జరిగింది. మరియు పశు వైద్య పరీక్షలు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42 మంది పాడి రైతులకు ప్రయోజనం చేకూరింది. ఈ పశు వైద్య శిబిరంలో 65 పాడిపశువులకు చికిత్స అందించడం 450 గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. 200 మేకలకు టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ సుమతీరాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు నిఖిల, జయలక్ష్మి పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## రోలుగుంట ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు వేడుకలు

**రోలుగుంట మనసులో మాట, జనవరి 22.** అనకాపల్లి జిల్లా రోలుగుంట ఎంపీపీ కార్యాలయంలో చోడవరం ఇంచార్జ్ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు వేడుకలు ఎంపీపీ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా, నిర్వహించారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు తమరాన వెంకటరమణ, ఓబిసి మోర్చ్ సెల్ రాష్ట్ర సభ్యుడు పోతల లక్ష్మీశ్రీనివాసరావు, మండల యూత్ ప్రెసిడెంట్ దోసపత్ని రాజు సహా మండలంలోని ఉధృత కార్యకర్తలు అందరూ పాల్గొని మాజీ మంత్రిని అభినందించారు. పార్టీ, బ్యానర్లతో అలంకరించిన వేదికపై జరిగిన కార్యక్రమం మండలంలో వైఎస్ఆర్సిపి బలాన్ని మరింత పెంచినట్లైంది. ఎంపీపీ వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుడివాడ అమర్నాథ్ పార్టీకి, ప్రజలకు చేసిన అమోఘ సేవలను ప్రశంసించారు. ఆయన చోడవరం ఇంచార్జ్ గా, మనందరికీ అందుబాటులో ఉండడం, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తి దాయకమని చెప్పారు. "ఆయన నాయకత్వంలో మన వైఎస్ఆర్సిపి మరింత బలపడి, ప్రజాసేవలో ముందుండాలి" అని ఆయన పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు తమరాన వెంకటరమణ మాట్లాడుతూ, ఈ వేడుకలు పార్టీలో ఐక్యత, ప్రతిబింబిస్తాయని అన్నారు. అనంతరం రోలుగుంట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పళ్ళు పంచారు. ఈసంబరాలలో భాగంగా కేకును కట్ చేసి, కార్యకర్తలు మిఠాయిలు, స్వీట్స్ పంచుకుని ఆనంద సంబరాలు చేసుకున్నారు. "హ్యాపీ బర్త్ డే" పాటలతో వాతావరణం మరింత ఉత్సవ స్ఫూర్తితో నిండిపోయింది. ఓబిసి మార్చ్ సెల్ సభ్యుడు లక్ష్మీశ్రీనివాసరావు, యూత్ ప్రెసిడెంట్ దోసపత్ని రాజు, సీనియర్ పార్టీ నాయకులు ఎం. అప్పలనాయుడు, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీలో వివిధ విభాగాలకు చెందిన కార్యకర్తలందరూ ఈ సంబరాల్లో పాలుపంచుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ

### అనకాపల్లి పట్టణ పౌర సంక్షేమ సంఘసహయ కార్యదర్శి పి. శ్రీనివాసరావు, కోశాధికారి తేలయ్యబాబు సూచన



**అనకాపల్లి, జనవరి 22 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించింది. గురువారం అనకాపల్లి పట్టణ పౌరు సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి పెంటకోట శ్రీనివాసరావు, కోశాధికారి తేలయ్య బాబు పలు విషయాలు ప్రస్తావించడం జరిగింది. సర్దుబాటు చార్జీలు అన్నిటిని రద్దు చేయాలి. వస్తున్న విద్యుత్ బిల్లులో 24 కాలమ్స్ ఉంటున్నాయి. వాటిలో నాలుగు కాలమ్ లే వినియోగానికి సంబంధించినవి, మిగిలినవన్నీ కూడా అదరపు చార్జీలే. అందువల్ల వాటన్నిటినీ రద్దు చేయాలని వారు కోరారు. విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని అప్పుడే ప్రజలందరికీ ఉపయోగపడు తుందని తెలియజేశారు. అలాగే గతంలో హైడ్రాలిక్ పవర్ ఉత్పత్తి అయినప్పుడు ఉత్పత్తి ఖర్చులు బాగా పెరిగేవి ,కానీ ప్రస్తుతం థర్మల్ విద్యుత్తు, వాయు విద్యుత్తు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. దీనివల్ల ఉత్పత్తి ఖర్చులు తగ్గుతున్నందున విద్యుత్తు చార్జీలు తగ్గాలే గాని పెరగకూడదు. అందువల్ల విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో అక్షరాస్యల శాతం సుమారుగా 70 శాతం ఉన్నది అలాగే లిటర్సీ ఆఫ్ ఎక్సలెన్సీ చూసుకుంటే ఇంకా తక్కువగా ఉంటుంది. దానిలో భాగంగా ఇప్పుడు ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల ని ప్రజలు వినియోగించుకునే స్థితి ఉన్నదో లేదో ప్రత్యేకం గా ఆలోచించి వాటిని రద్దు చేయాలి. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేయటం మానుకొని ప్రజలందరికి ఉపయోగపడేటట్టుగా ఉండాలి. దీనికి అధనం అయితే ఇతర సంక్షేమ పథకాలకు ఎలాగ నిధులు కేటాయిస్తున్నారో దీనికి కూడా నిధులు కేటాయించి ఒక విద్యుత్ వినియోగం చార్జీలు తప్ప మిగిలిన వాటిని రద్దు చేయాలని అవసరమైన వాటన్నిటికీ ఇతర చార్జీల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని శ్రీనివాసరావు, తేలయ్యబాబు విజ్ఞప్తి చేశారు .

## చెట్టుపల్లిలో పల్లె పండుగ రెండవ దశ పనులు ప్రారంభం



**నర్సీపట్నం రూరల్, జనవరి 22 ( మనసులో మాట) :** మండలంలోని చెట్టుపల్లిలో పల్లె పండుగ రెండవ దశ పనులు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పలువురు కూటమి నాయకులు హాజరయ్యారు. రూ. 60 లక్షలతో ఆరు సిమెంట్ రోడ్ల తో పాటు డ్రైన్లకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాన్ని నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ, టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, మండల టిడిపి అధ్యక్షులు సుకల అప్పలనాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి మాట్లాడుతూ, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో చెట్టుపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి నాయకులు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ పరిణామం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదములు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి సమపాళ్ల లో జరుగుతుందని మరో 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో–ఆపరేటివ్ ప్రెసిడెంట్ అప్పికొండ రాజు, ఉప సర్పంచ్ గజాల సూరిబాబు, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం రమణ, రెల్లి సంఘం నాయకులు ఎర్రం శెట్టి పాపారావు, మోపాడ సత్య ప్రసాద్, మట్ట సతీష్, పచ్చికారి ఈశ్వరరావు, కరణం సంతోష్, మాజీ సర్పంచ్ అగ్రహారపు రమణ, వసంత నాగేష్, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కలిమి సత్తిబాబు, గజాల నానాజీ, వడ్డీ శ్రీను, ఎర్ర ఈశ్వరరావు, వెలంకాయల బుజ్జి, ములకపాక నానాజీ, అగ్రహారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చటర్జీపురం భూ కేసులో అరెస్టయిన ఆదివాసీల విడుదల..

### - సిపిఐఎంఎల్ నాయకులు పరామర్శ



**రోలుగుంట మనసులో మాట, జనవరి 22..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం చటర్జీపురం గ్రామంలో భూ వివాద సంఘటనలో అరెస్టయిన ఎనిమిది మంది ఆదివాసీలు విడుదలయ్యారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు వారిని సందర్శించి, పట్టుదల పోరాటానికి వెల్లడించారు. గ్రామంలో పూర్వీకుల నుంచి వచ్చిన భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన అధికారులు, పోలిసులు ఆదివాసీలపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుల్లో అరెస్టైన వారిని విడుదల చేయడంతో గ్రామస్థుల్లో సంతోషం నెలకొంది. సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి గతా బంగార్రావు, అఖిలభారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి. హరినాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మానికొండలచ్చ బాబు, కె. జనార్ధన్లు ఆదివాసీలతో సమావేశమైనారు. జైలు బానిసత్వం, భూమి కోసం ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకున్నారు. "ఎన్ని నిర్బంధాలు ఎదురైనా భూములు వదులుకోము. ఆదివాసీలకు భూములు దక్కే వరకు ఆందోళనలు, పోరాటాలు కొనసాగుతాయి. మా అందరికీ సిపిఐఎంఎల్ లిబరేషన్ పూర్తి అండగా ఉంటుంది" అని నాయకులు చెప్పారు. ప్రస్తుతం భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రత్యేకంగా, పిఎస్ అజయ్ కుమార్పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయబడే వరకు పోరాటం ఆగదని, ఆదివాసీలపై కొత్త కుట్రలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని కె. జనార్ధన్ హెచ్చరించారు. చటర్జీపురం గ్రామంలో ఆదివాసీల భూములు కోసం జరుగుతున్న పోరాటం పార్టీ స్థాయిలో జోరుగా సాగుతోంది. గ్రామవాసులు నాయకుల సందర్శనకు కృతజ్ఞతలు తెలిపారు.

### మునగపాక బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో

## గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి స్వీట్లు తినిపిస్తున్న అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, జనవరి 22, మనసులో మాట..** వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, చోడవరం నియోజవర్గం సమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు మునగపాక బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి వైసీపీ శ్రేణులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అమర్నాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఆ భగవంతుడు ఆశీస్సులు అందించాలని ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు, వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, సర్పంచులు బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగప్పల నాయుడు, ఆడారి త్రిమూర్తులు, తిమ్మరాజుపేట ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ బుజ్జి, వైసీపీ శ్రేణులు పిట్ట మంగారెడ్డి, దాసరి అప్పారావు, మొల్లేటి శంకర్, పెంటకోట హరే రామ, ఆడారి కాశిబాబు, లంబ అప్పారావు, ఆడారి గోపి, మల్ల రామ జోగి, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఐద్వా 14వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కసింకోటలో పతాకావిష్కరణ




**కశింకోట, జనవరి 22 మనసులో మాట..** ఐద్వా (అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం) 14వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కశింకోట మండలం ఐద్వా కమిటీ కోరుతూ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డి. డి. వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు ఎం. తారక మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల అనగా 2026 జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే ఐద్వా 14వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని, అందులో భాగంగా 25వ తేదీన జరిగే భారీ ర్యాలీ బహిరంగ సభకు మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, తదుపరి రోజులలో దేశం నలుమూలల నుండి మహిళా సమస్యల పరిష్కారం కొరకు అనేక ఉద్యమాలు పోరాటాలు కి నాయకత్వం వహిస్తున్న ప్రతినిధుల సభ జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలో గడిచిన మూడు సంవత్సరాలలో జరిగిన ఉద్యమాలు, పోరాటాల పై సమీక్ష , భవిష్యత్తులో జరిగే పోరాటాలు, ఉద్యమాల కార్యాచరణ రూపకల్పన జరుగుతుందని అన్నారు. దేశంలో పసి పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా మహిళలపై అనేక అత్యాచారాలు, హత్యాచారాలు, లైంగిక వేధింపులు, నేరాలు, ఘోరాలు విపరీతంగా పెరుగుతున్న సరే సంబంధిత నేరస్తులపై చట్ట ప్రకారం కఠినమైన శిక్షలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందని అన్నారు. నేరస్తులు ఎంతటి వారైనా సరే వారిపై ఫోక్సో, నిర్భయ, దిశా వంటి చట్టాలను పటిష్టంగా ఏర్పాటుచేసి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య, నూకరత్నం, శాంతి, చిన్న అప్పల నరస, లక్ష్మీ , బుల్లెమ్మ, వరలక్ష్మి, అప్పలనార్స, చెల్లయమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

## మంగళగిరిలో ఘనంగా ప్రారంభమైన మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శుల శిక్షణ శిబిరం

### - జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిస్తున్న టీడి జనార్ధన్ రావు





**మునగపాక, జనవరి 22, మనసులో మాట..** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శుల శిక్షణ శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి టీవీ జనార్ధన్ రావు, ఎమ్మెల్సీ వ్యాపాడ చిరంజీవి రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం నాలుగు విడతలుగా నిర్వహించడానికి పార్టీ సమయత్వం అయిందని, మొదటిరోజు రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి టిడి జనార్ధన్ రావు, రెండవ విడత ఎమ్మెల్యే బెందాల అశోక్ కుమార్, అదేరోజు మధ్యాహ్నం పరుచూరి ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, తర్వాత రోజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ రావు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొంటారని తెలిసింది. ఈ శిక్షణ శిబిరాలు తెలుగుదేశం పార్టీ కేడర్కు ఎంతగానో దోహదపడుతుందని, మంచి మంచి విషయాలు, ప్రజలకు చేరువయ్యే విధానాలు ఈ శిక్షణ శిబిరాల్లో వివరించడం జరిగిందని ఈ శిబిరంలో శిక్షణ పొందుతున్న మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ తెలిపారు.



## శ్రీ ప్రకాష్ లో 37వ జాతీయ రహదారి భద్రతా అవగాహనా సదస్సు

**పాయకరావుపేట జనవరి 22 మనసులో మాట..** స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు భారత జాతీయ రహదారి ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో డ్రైవర్ లకు మరియు విద్యార్థులకు రహదారి భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ జాతీయ రహదారి పై ప్రయాణించేటప్పుడు భద్రతా ప్రమాణాలు పాటించాలని, నిర్దిష్ట ప్రదేశాలలో నిర్ణీత వేగంలో మాత్రమే ప్రయాణించాలని, మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడుపరాదని పవర్ పాయింట్ ద్వారా కొన్ని వీడియోలు చూపించి తగు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు మరియు డ్రైవర్స్ తో భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ మొహమ్మద్ ఆలీ, జాతీయ రహదారి ప్రాధికార సంస్థ అధికారులు నాగేశ్వర్రావు, సత్యరాజు, నూనె శ్రీనివాస్, కిరణ్, కృష్ణ, సత్యన్నారాయణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడ సామాగ్రి పంపిణీ



**దేవరాపల్లి, జనవరి 22, (మనసులో మాట) :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. సాయి సేవా సమితి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మండలంలోని పెదనందిపల్లి, వాలాబు, పాత వాలాబు, రేగుల బంద, బుచ్చంపాలెం గ్రామాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. రావాడ శశిభూషణరావు, జోన్ ఇంచార్జ్ రవిశంకర్ మాట్లాడుతూ ఈ క్రీడా సామాగ్రితో ఆడటం వల్ల పిల్లలు జ్ఞాపకశక్తి, చురుకుదనం ఏకాగ్రత పెరిగి ఆనందంతో జీవితం సాగిస్తూ చదువులపై మరింత దృష్టి పెట్టగలుగుతారని అన్నారు. ముఖ్యంగా గిరిజన దూర ప్రాంతాల్లోని పిల్లలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పిల్లలందరికీ భగవంతుడు సుస్థిరమైన ఆరోగ్యం, ఆనందో ప్రకాశవంతమైన భవిష్యత్తును ప్రసాదించాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి చిన్న కన్నబాబు, పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక చెరువు కాలువ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

### పూజ నిర్వహిస్తున్న మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం



**మునగపాక, జనవరి 22, మనసులో మాట** ఎలమంచిలి నియోజవర్గం శాసనసభ్యులు ఆదేశాల మేరకు మునగపాక ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రాము నిధులు నుండి లేదు 5 లక్షల రూపాయలు కమిటీ హాల్ నిర్మాణానికి ఇవ్వడం జరిగింది. మునగపాక గ్రామ జనసేన నేత, ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాంగురువారం కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రాము, ఆడారి గణేష్, ఆడారి జగ్గారావు, బొడ్డేటి రామారావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## తురువోలు గ్రామంలో లేగ దూడల ప్రదర్శన



**చీడికాడ, జనవరి 22, (మనసులో మాట)..** మండలం లో తురువోలు గ్రామములో పశు సంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం గురువారం జరిగింది. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. వి. చిట్టి నాయుడు లేగ దూడలను రైతులు శ్రద్ధ వహించి వాటి పోషణ కోసం పచ్చ గడ్డి దానాన్ని అలవాటు చేయాలన్నారు. దూడలు పట్ల రైతులు ప్రతి నెల పాములు మందులు పట్టాలని ఏడో నెల వచ్చే వరకు గర్భంతో ఉన్న పాడి పశువులకు పాములు ముందు పట్టాలని దానివల్ల పేయ్యలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో మొదటి బహుమతి మైచర్ల ముత్యాల నాయుడు (అర్జునిగిరి) రెండవ బహుమతి పొట్నూరి తాతబాబు (అర్జున్ గిరి) 3వ బహుమతి జెర్రిపోతుల ఈశ్వరరావు (తురువోలు) నాలుగో బహుమతి పాత్రుని అప్పడమ్మ (తురువో లు) 5వ బహుమతి లాలం శ్రీరామ్ మూర్తి (తురువోలు) మిగిలిన పాడి రైతులకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ,డాక్టర్ సౌజన్య, పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ కే రాఘవమ్మ డాక్టర్ సిహెచ్ గణేష్ రెడ్డి డాక్టర్ మణి లక్ష్మణ్ ఎంపీటీసీ బీలా కోటి, ఉప సర్పంచ్ పీటీ బాబు, మాజీ సర్పంచ్ రెడ్డి సన్యాసినాయుడు, పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# అధికారకంగా ఐదు మద్యం షాపులు

- అనది కారకంగా సుమారు 150 బెల్టు షాపులు!? - చోద్యం చూస్తున్న అధికారులు!?
- చెలరేగిపోతున్న మద్యం షాపు యజమానులు!?? - టెంట్లు వేసి మరి విక్రయాలు.!
- మామూళ్ల మత్తులో అధికారులు.!?



**విమాడుగుల జనవరి 22 (మనసులో మాట)..** నిబంధనలకు విరుద్ధంగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ప్రధాన షాపులలోనే మద్యం విక్రయించాలని బెల్ట్ షాపులు నిర్వహించరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్న క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని నిర్వాహకులు అధికారులకు మామూళ్ల ఎరవేసి బెల్ట్ షాపులు జోరుగా నిర్వహిస్తున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలో సంక్రాంతి అనంతరం ప్రతి గ్రామంలో తీర్థాలు నిర్వహిస్తారు. తీర్థాల్లో మద్యం విక్రయదారులు ఉన్నప్పటికీ టెంట్లు వేసి లైసెన్సు షాపు మాదిరిగా బహిరంగంగా మద్యం విక్రయాలు చేస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో ఐదు లైసెన్సు షాపులు ఉన్నప్పటికీ మండలం మొత్తం మీద సుమారు 150 వరకు బెల్ట్ షాపులు గ్రామ గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు నిర్వహించేందుకు గ్రామానికి పండగలకు కొంత సొమ్ము ఇస్తామని నిర్వాహకులు లక్ష నుండి గ్రామాన్ని బట్టి ఐదు లక్షల వరకు కట్టుబడి కట్టి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ కానీ పోలీసులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం అంతుచిక్కడం లేదు. లైసెన్స్ షాపు పొందిన వారు సిండికేట్ గా ఏర్పడి ఒకే మాట మీద ఉండి గ్రామాలకు కట్టుబడి కట్టి బెల్ట్ షాపులు దర్జాగా విక్రయిస్తున్నప్పటికీ ప్రజాప్రతినిధులు కానీ అధికారులు సైతం స్పందించకపోవడం గమనార్హం. బెల్ట్ షాపుల విషయాన్ని ఎవరైనా విలేకరులు ఎక్సైజ్ సిబ్బంది గానీ పోలీసులకు గాని సమాచారం అందిస్తే వీరు వెళ్లే లోపు అక్కడ సరుకుమాయం అవుతుందంటే అసలు ఈ వ్యాపారం వెనుక గల లాజిక్కులు అంతుచిక్కడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులు నిరోధించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.








## 23న వమ్మాలి శ్రీ మోదకొండమ్మ వారి తీర్థ మహోత్సవం



**వి మాడుగుల జనవరి 22 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని వమ్మలి గ్రామంలో ఈనెల 23న శుక్రవారం నాడు గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామ పెద్దలు నిర్వాహకుడు ఉగ్గిన వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి శ్రీ మోదకొండమ్మవారిని పట్టు వస్త్రములు వెండి బంగారు ఆభరణములు పూలమాలలతో అలంకరించడంతోపాటు కుంకుమ పూజలు అభిషేకములు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద చిడతల భజనలు, కోలాటములు, కంజరి డాన్సులు వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అలాగే రాత్రికి వీనులు విందుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## గుడివాడ అమర్నాథకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బలిరెడ్డి దంపతులు



**మునగపాక, జనవరి 22, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన సందర్భంగా మునగపాక మండల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు బలిరెడ్డి సూరి అప్పారావు దంపతులు గుడివాడలో అమర్నాథ్కు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు ఆశీస్సులు మీకు ఇవ్వాలని బలిరెడ్డి సూరి అప్పారావు ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ క్విజ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక




**రావికమతం జనవరి 22 (మనసులో మాట):** మండలంలో మ మరుపాక మోడల్ స్కూల్ కి చెందిన ఆరవ తరగతి విద్యార్థి కే చైతన్య రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ సునీల్ తెలిపారు. స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంగ్లీష్ మాధ్యమంపై మండల స్థాయి, జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో చైతన్య ప్రతిభ కనబరచడంతో జోనల్ స్థాయి పోటీలకు చైతన్యను నిర్వాహకులు ఎంపిక చేశారు. గురువారం విశాఖపట్నంలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని ఆయన చెప్పారు.

## ఆటో బైకు ఢీ పలువురికి గాయాలు

**డుంబ్రిగుడ, జనవరి 22, ( మనసులో మాట):** మండలంలోని కించుమండ సంతబయలు జాతీయ రహదారి సమీపంలో బైకును ఆటో ఢీ కొంది ద్విచక్ర వాహనదారుడికి గాయాలవ్వగా, ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు.స్థానికుల సాయంతో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా కొత్తపెంట, సీతంపేట గ్రామాల్లో తీర్థాలు

- ఉత్సాహంగా ఎడ్ల పరుగు ప్రదర్శనలు



**దేవరాపల్లి, జనవరి 22, (మనసులో మాట) :** మండలంలోని కొత్తపెంట, సీతంపేట గ్రామాలలో అమ్మవారి తీర్థాలు ఘనంగా జరిగాయి. కొత్తపెంట గ్రామంలో పైడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన రసవత్తరంగా జరిగాయి. ఈ ప్రదర్శనను తిలకించేందుకు మండల నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ నగర బహుమతులను అందజేశారు. అంతకు ముందు అమ్మవారిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు ఉదయం నుంచి భక్తి శ్రద్ధలతో అమ్మవారి మొక్కులను తీర్చుకున్నారు. అలాగే గ్రామంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గ్రామాల్లో తీర్థాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఆగని డోలిమోతలు

- రోడ్డు సౌకర్యం లేక ఆదివాసుల ప్రాణాలు గాలిలోనే - డోలు కష్టాలు తీరేది ఎప్పుడు
- చిట్టం జ్యోతి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని గిరిజన సంఘం డిమాండ్
- కుటుంబ సభ్యులతో మాట్లాడుతూన్న గిరిజన సంఘం





**హుకుంపేట జనవరి 22 (మనసులో మాట)..** ఏజెన్సీ ప్రాంతంలో రహదారి సదుపాయం లేక ఇప్పటికీ డోలిమోతలు కొనసాగుతూనే ఉన్నాయి. డోలిలో మోసుకుంటూ ఆసుపత్రులకు తరలించే క్రమంలో ప్రాణాలు కోల్పోతున్న ఆదివాసుల ఘటనలు కలచివేస్తున్నాయి.

మండలంలోని బూర్జ పంచాయతీ, సుల్లిపక్కన్ గ్రామం (మజ్జివలస)కు చెందిన చిట్టం జ్యోతి (19) అనారోగ్యంతో బాధపడుతూ డోలిమోత ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, సుల్లిపక్కన్ గ్రామం నుంచి మజ్జివలస వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర రహదారి సదుపాయం లేకపోవడంతో గ్రామం వరకు అంబులెన్స్ రాలేదు. దిక్కుతోచని స్థితిలో గ్రామస్తుల సహాయంతో జ్యోతిని డోలిమోతలో మజ్జివలస వరకు తరలిస్తుండగా, అక్కడికి చేరుకునేలోపే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. రోడ్డు సదుపాయం లేకపోవడంతో వాహనాలు గ్రామాలకు రాక, సకాలంలో వైద్య సేవలు అందక ఇలాంటి మరణాలు జరుగుతున్నాయని కుటుంబ సభ్యులు వాపోయారు.

ఈ ఘటనపై ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "జ్యోతి నిన్న (21-01-2026) ఒంటిగంట సమయంలో ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోయింది. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినా, గ్రామానికి రహదారి లేక అంబులెన్స్ రాలేదు. గ్రామస్తుల సహకారంతో సుల్లిపక్కన్ నుంచి మజ్జివలస వరకు 6 కిలోమీటర్లు డోలిమోతలో తరలించాం. దాదాపు రెండున్నర గంటల పాటు ఎదురు చూసినా 108 రాలేదు. అప్పటికే జ్యోతి మృతి చెందింది. సమయానికి వైద్య సేవలు అందితే ఆమె బతికేది" అని కుటుంబ సభ్యుల ఆవేదనను ఆయన వెల్లడించారు.

రహదారి సదుపాయం లేకపోవడం, సమయానికి అంబులెన్స్ రాకపోవడమే జ్యోతి మరణానికి కారణమని పేర్కొంటూ, "ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన మరణం. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి" అని అన్నారు.

చిట్టం జ్యోతి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సుల్లిపక్కన్, ఎగసల్తంగి, దిగస ల్తంగి, కొండైపాడు, సొంటారి పాడు గ్రామాలకు తక్షణమే తారు రహదారి సదుపాయం కల్పించి గిరిజనుల ప్రాణాలను కాపాడాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా రోజూ ఎక్కడో ఒకచోట డోలిమోతలు జరుగుతూనే ఉన్నా ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ప్రచారాలు ఆపి, వాస్తవంగా రహదారి సదుపాయాలు కల్పించి ఆదివాసులకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాజారావు, గోపాల్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.



## వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

### స్వయంగా తయారు చేసిన రకరకాల పిండివంటలు తో హాజరైన మహిళలు

**అనకాపల్లి, జనవరి 22 (మనసులో మాట):** ఒకటిన్నర శతాబ్ధల పైగా చరిత్ర కల్గి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవం ఈనెల 24 న ఘనంగా నిర్వహించడానికి సన్నహాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్వయంగా ఇంటి వద్ద తయారు చేసిన వివిధ రకాల పిండివంటలు (సారె) తో పురవీదులలో పెద్ద ఎత్తున మహిళలు ఊరేగింపు చేపట్టారు. ముందు గా ఈ సారె ను అమ్మవారి కి సమర్పించారు. అనంతరం సారె ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు, సెక్రటరీ నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవకమిటీ సభ్యులు, వేల్పులవీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## అద్వానంగా మెల్లిపాక జగన్నాథపురం రహదారి



**మునగపాక, జనవరి 22, మనసులో మాట..** గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన మేల్లిపాక జగన్నాధపురం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గతుకులు పడి అధ్వానంగా తయారయింది. ఈ రోడ్డుమీద ప్రయాణం సాగించే వాహనదారులు, పాద చారులు చాలా ఇబ్బందిగా ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి మొత్తం రెండు మీటర్లకు ఒక గుంత ఏర్పడి రోడ్డంతా ధ్వంసం అయింది. మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లే రహదారులు బాగుపడినప్పటికీ మిల్లిపాక నుండి జగన్నాధపురం వెళ్లే రహదారి మాత్రం అనేక గతుకులతో ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. కనీసం కూటమి ప్రభుత్వం అయినా ఈ రోడ్డుపై దృష్టి పెట్టి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - డాక్టర్ మౌనిక



**మునగపాక, జనవరి 22, మనసులో మాట..** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మౌనికరైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో గల మంగళవరపుపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆవరణలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మౌనిక పశువులకు గర్భకోస పరీక్షలు చేసి తగిన చికిత్సలు చేయడం జరిగింది. మరియు పశు వైద్య పరీక్షలు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు రైతులకు ప్రయోజనం చేకూరింది. ఈ పశు వైద్య శిబిరంలోపాడిపశువులకు చికిత్స అందించడం నట్టల నివారణ మందులు అందజేయడం జరిగింది. పశువులకు కావలసిన మందులను డాక్టర్ మౌనిక, పిఎస్ సత్తిబాబు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాపేటి రామకృష్ణ, వై కృష్ణారెడ్డి, వై గోవిందా, మొల్లేటి వెంకట భోగేశ్వరరావ్, కోయిలాడ పరుశురాం, పివీఎస్ ఎన్ మూర్తి, ఆడారి భాస్కరరావు, రాపేటి అప్పల నాయుడు, గొల్లవిల్లి త్రిమూర్తులు, పల్లా సన్యాసిరావు, ద్రాక్షారపు రామచంద్రరావు, బీశెట్టి అప్పలనాయుడు పలువురు రైతులు పాల్గొన్నారు.

## తురువోలు అర్జునగిరి లో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**చీడికాడ, జనవరి 22, (మనసులో మాట)..** ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఈరోజు నిర్వహించారు.దానిలో భాగంగా, చిడికాడ మండలంలోని, తురువోలు , అర్జునగిరి,గ్రామంలో మోదకొండమ్మ ఆలయం వద్ద వద్ద ఉదయం 8 గంటలకు ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పశు సంవర్ధక శాఖ ఖండీవరం వైద్య అధికారి డాక్టర్ ఏ సి హెచ్ గణేశ్వర్ రెడ్డి, చీడికాడ వైద్య అధికారిని, డాక్టర్ కే .రాఘవమ్మ , అధ్యక్షతన ఉచిత పశు ఆరోగ్య శిబిరం యొక్క పోస్టర్ను అర్జునగిరి, సర్పంచ్,బి .రమాదేవి ఎంపిటిసి అమ్మతల్లి నాయుడు,ఆవిష్కరించారు .అనంతరం ఉచిత పశు ఆరోగ్య శిబిరం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ గారు మాట్లాడుతూ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ వైద్య సిబ్బంది శిబిరం ద్వారా పశు వైద్య చికిత్సలు నట్టల నివారణ మందులు పంపిణీ గర్భకోశ వ్యాధులకు చికిత్స పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు వ్యాధినిరోధక టీకాలు శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన కార్యక్రమాలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, పాడి ప్రజలు పశుసంవర్ధక శాఖ సిబ్బంది,గ్రామములో ప్రజలు పాడిపశువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## రాజకీయ లబ్ధికి పాల్పడితే సహించం

**దుంబ్రిగుడ, జనవరి 22, (మనసులో మాట):** మేజర్ పంచాయతీ పోతంగిలో చేపట్టిన అభివృద్ధి పనులను కొంతమంది చోట నాయకులు తాము చేపట్టినట్లు రాజకీయ లబ్ధికి పాల్పడడం సరికాదని సర్పంచ్ వెంకటరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతుంటే నాయకులు వారి వ్యక్తిగత ప్రచారానికి బయలుగుడలో సోలార్ విద్యుత్తుతో తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన ఖండించారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు ఉప సర్పంచ్ జగ్గునాయుడు, సభ్యులు నాయుడు, అప్పలస్వామి, గాసి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ నూతన వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్. శోభిక (ఐఏఎస్) బాధ్యతలు స్వీకరణ



**పాడేరు రూరల్, జనవరి 22 (మనసులో మాట)..** గిరిజన సహకార సంస్థ (జి.సి.సి), విశాఖపట్నం నూతన వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎస్.ఎస్. శోభిక, ఐఏఎస్ గురువారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అకౌంటింగ్, మార్కెటింగ్, రిటైల్ మార్కెటింగ్ తదితర విభాగాల పనితీరును సమీక్షించిన ఎస్.ఎస్. శోభిక, గిరిజనుల జీవనోపాధి అభివృద్ధే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి నుంచి ప్రధాన కార్యాలయం వరకు సిబ్బంది అందరూ నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేసి సంస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే కాఫీ, పసుపు, లాక్స్, రాగి తదితర శాఖల కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, గిరిజన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజన రైతులకు మంచి ధరలు లభించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎస్. శోభిక, ఐఏఎస్ కి గిరిజన సహకార సంస్థ జనరల్ మేనేజర్, అధికారులు మరియు సిబ్బంది శాలువా సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు

## అరకు బి ఎల్ ఓ శిరీష వంపురుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్నికల పద్ధతుల అవార్డు



**పాడేరు రూరల్ (అరకువ్యాలీ) జనవరి 21 (మనుసులో మాట)..** ఎన్నికల విధుల్లో అంకితభావంతో పనిచేసి విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను, అరకు వ్యాలీ నియోజకవర్గ పరిధిలోని 113వ పోలింగ్ కేంద్రం బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ) శిరీష వంపురు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్నికల పద్ధతుల అవార్డుకు ఎంపికయ్యారు. 2025 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించిన ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఆమెను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ విధుల్లో శిరీష వంపురు చూపిన చొరవ, నిబద్ధతను గుర్తించి ఈ పురస్కారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 11:30 గంటలకు జరిగే కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును స్వీకరించనున్నారు. శిరీష వంపురు రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికవ్వడంపై అరకు వ్యాలీ తహశీల్దార్ మరియు ఏ ఈ ఆర్ ఓ హర్షం వ్యక్తం చేశారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమెను విధుల నుంచి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఉన్నతాధికారులను కోరారు. అరకు ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం పట్ల స్థానిక రెవెన్యూ సిబ్బంది, సహచర (బి ఎల్ ఓ) లు శిరీష వంపురుకు శుభాకాంక్షలు తెలియజేశారు

### శరవేగంగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారి

# దేవాలయ పునః నిర్మాణ పనులు

- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పర్యవేక్షణ
- రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లుపై ఎమ్మెల్యే రామకృష్ణ అదికారులకు సూచన





**అనకాపల్లి, జనవరి 22 (మనసు లో మాట):** రాష్ట్రం లోనే ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన పునః నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమ్మవారి జాతర కు రాష్ట్ర స్థాయి గుర్తింపు గత ఏడాదే కూటమి ప్రభుత్వం కల్పజేసింది. అదే స్థాయి లో ఈ ఏడాది జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు జరుగుతుండడంతో ఆ ఏర్పాట్లు తోపాటు అమ్మవారి దేవాలయ పునః నిర్మాణ పనులను గురువారం మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించి ఆదికారులకు పలు సూచనలు చేశారు.ల అంతకుముందు ఎమ్మెల్యే రామకృష్ణ ను పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మర్యాద లతో స్వాగతం పలికి, వేద పండితులతో ఆశీర్వచనం గావించారు. అనంతరం అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం అతిత్వరలోనే పునః ప్రారంభం కానున్న అమ్మవారి నూతన దేవాలయ ప్రారంభోత్సవం నకు మిగిలి ఉన్న పనులను, త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో చేయవలసిన పనులను, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి కి, ఏపీ ఈపీడీసీఎల్ డిఇ , జీవీఎంసీ డిఈ లకు ఎమ్మెల్యే రామకృష్ణ పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ధర్మకర్తలు సూరే సతీష్, పొలిమేర ఆనంద్, దాడి రవికుమార్, మజ్జి శ్రీనివాసరావు, కాండ్రేగుల రాజారావు,వడ్డాది మంగ, కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్, ఏఈ లు, ఇతర ఆదికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టుపల్లిలో పల్లె పండుగ పనులు ప్రారంభం



**నర్సీపట్నం, జనవరి 22 (మనసులో మాట)..** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో పల్లె పండుగ రెండవ దశ రూ.60లక్షలతో చేపట్టబోయే ఆరు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సంబంధించి గురువారం కూటమి నాయకుల సమక్షంలో జెడ్పీటీసీ సుకల రమణమ్మ, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, నర్సీపట్నం మండల టీడీపీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో చెట్టుపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి నాయకులు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి సమపాలలో జరుగుతుందని, మరో 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ ప్రెసిడెంట్ అప్పికొండ రాజు, ఉప సర్పంచ్ గజాల సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ, రెల్లి సంఘం నాయకులు ఎర్రంశెట్టి పాపారావు, మోపాడ సత్య ప్రసాద్, మట్ట సతీష్, పచ్చికారి ఈశ్వరరావు, కరణం సంతోష్, మాజీ సర్పంచ్ అగ్రహారపు రమణ, వసంత నాగేష్, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ కలిమి సత్తిబాబు, గజాల నానాజీ, వడ్డీ శ్రీను, ఎర్ర ఈశ్వరరావు, వెలం కాయల బుజ్జి, ములకపాక నానాజీ, అగ్రహారపు రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



**నర్సీపట్నం, జనవరి 22 (మనసులో మాట)..** నిరుపేదల ఆరోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. గురువారం నర్సీపట్నంలో నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు దాదాపు రూ.4.50 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి ఆపద్బాంధవిలా నిలుస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన బాధితులకు సత్వరమే సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నర్సీపట్నం శారదానగర్ కు చెందిన చిన్నారి వాగ్దేవి వైద్యం కోసం మంజూరైన రూ.3,15,679 చెక్కును అందజేశారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన శెట్టి దేముడుకు రూ.36,327 చెక్కు, మాకవరపాలెంకు చెందిన రుత్తల రామాయమ్మకు రూ.31,843 విలువైన చెక్కును అందజేశారు. నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామానికి చెందిన రొంగలి నూకాలతల్లికి రూ.36,084 చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం మండలం టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాకవరపాలెం మండల టీడీపీ అధ్యక్షులు ఆర్వె.పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ జంపెన నాగేంద్రరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారుల కుటుంబీకులు పాల్గొన్నారు.

## నీలంపేట గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు



**నర్సీపట్నం ,జనవరి 22 (మనసులో మాట)..** నర్సీపట్నం మండలం నీలంపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ పెట్ల సత్యవతి, గ్రామ పెద్దలు వెంకునాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ డాక్టర్ రామ్మోహన్ రావు, డాక్టర్ శ్రీనివాసరావు, నర్సీపట్నం సంచాలకులు డాక్టర్ రాంబాబు, మాజీ డిఎన్ఏడీ ఛైర్మన్ రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి ఆడపెయ్యిల కొరకు లింగ నిర్ధారణ వీర్యం పథకం గురించి వివరించారు. పశువులు ఈనిస 45 రోజుల తర్వాత వచ్చే కట్టుకు చూలి ఇంజక్షన్ చేయాలని చెప్పారు. అలాగే రెండు నెలల లోపు పశువు కట్టుకు రాకపోతే పశువును తనిఖీ చేయి కట్టు వచ్చేలా తగిన ఇంజక్షన్లు చేయిస్తే కట్టుకు వస్తాయన్నారు. ఈ శిబిరంలో మొత్తం 142 పశు పులకు డాక్టర్ నరేష్, డాక్టర్ పుష్ప వైద్య పరీక్షలు చేశారు. అలాగే 33 లేగదూడలకు, 38 గొర్రెలకు పాముల మందులు వేశారు. అనంతరం గ్రామంలో పని చేస్తున్న గోపాల మిత్రలు గంగరాజు, దొరబాబు, లోవలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు సిహెచ్.కన్నబాబు, ఆర్.రూపవతి, నర్సీపట్నం, గొలుగొండ గోపాలమిత్రలు కృష్ణ, రాము, గోపాలకృష్ణ, పెద్దినాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నిబంధనలు పాటించని దుకాణంలో

## ఎరువులు అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేత

- వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుబ్రమణ్యం



**రావికమతం జనవరి 22( మనసులో మాట) :** ప్రభుత్వ నిబంధనలు పాటించని రావికమతం ఈశ్వర జనరల్ స్టోర్స్ లో తాత్కాలికంగా ఎరువులు అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుబ్రమణ్యం తెలిపారు. మండలంలో ఆరు ఎరువుల దుకాణాలు, నాలుగు సహకార సంఘాలలో ఎరువులు నిల్వలు రికార్డులు నిర్వహణ గురువారం మండల అగ్రికల్చర్ అధికారి రమేష్ బాబుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో అమ్మకం బిల్లులపై రైతుల సంతకాలు లేవని, ధరల పట్టిక చీకట్లో ప్రదర్శించారని గుర్తించారు. వీటిని సవరించుకోవాలని ఆదేశించారు లేనియెడల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## హెచ్పీటీఎస్లో క్రమం తప్పకుండా వివరాల నమోదు

**పెదబయలు జనవరి మనసులో మాట:** గిరిజన సంక్షేమ పాఠశాలలు, కళాశా లలు, హాస్టళ్ల వివరాలను సాంకేతిక విజ్ఞానంతో రూపొందించిన హాస్టల్ పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (హెచ్పీటీఎస్) యాప్లో ప్రతీ రోజు నమోదు చేయాలని ఇన్చార్జి ఏటీడబ్ల్యూవో జన్ని జగన్రాయ్ సూచించారు. బుధవారం తన కార్యాల యంలో మండలంలోని ఆశ్రమ పాఠశాల వార్డెన్లు, హెచ్ఐడబ్ల్యూవోలకు నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. వార్డెన్లు లక్ష్మి, గంగాభవాని, చక్రధర్, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిరోధంపై అవగాహన

**దేవరాపల్లి, జనవరి 22, (మనసులో మాట) :** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని యువతకి 18 సంవత్సరాలు, యువకునికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్. కళ్యాణి అన్నారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ వికాసం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన



**నర్సీపట్నం ,జనవరి 22 (మనసులో మాట)..** నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేట పీటర్ ఇంగ్లాండ్ షోరూమ్ నుంచి శ్రీనివాస ల్యాబ్ వరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణానికి సంబంధించి గురువారం వార్డు కూటమి నాయకులు శంకుస్థాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు నీటికొండ గోవింద్(టీడీపీ), అద్దేపల్లి గణేష్(జనసేన), మారిశెట్టి రాజా(జనసేన) మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.7లక్షలతో ఈ డ్రైన్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోనేటి రామకృష్ణ, వార్డు మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా చీమలపల్లి గ్రామంలో సీతారాముల తీర్థం

**అచ్యుతాపురం జనవరి 22 మనసులో మాట..** మండలంలో గల చెమలాపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల తీర్థం గురువారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కారించుకొని మహిళలు ఉదయం నుండి స్వామివారికి గ్రామ సర్పంచ్ సింహాద్రి బుజ్జి , ఎంపీటీసీ నగిరెడ్డి నాగేశ్వరరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు పురుషులు సంక్రాంతిలో భాగంగా కొత్త అల్లుళ్లకు, ఆడపిల్లలతో గ్రామంలో తల్లితండ్రులు ఆనందోత్సవం నెలకొంది. దీనిలో భాగంగా పలు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు బాల వినాయక నాటి మండలి వారిచే బొబ్బిలి పంజా అను సాంఘిక నాటకం తప్పెడగుల్లతో, భజనలతో గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది.

## పాడేరులో కోట్ని బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసిన కిల్లు వెంకట రమేష్ నాయుడు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేయాలని పిలుపు.



**పాడేరు రూరల్, జనవరి 22 (మనసులో మాట)..** ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు పాడేరుకు విచ్చేసిన సందర్భంగా జిల్లా సహకార సంస్థ మార్కెటింగ్ చైర్మన్ గౌరవనీయులు కోట్ని బాలాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆశీస్సులు స్వీకరించి, అనంతరం అయ్యప్ప స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా టీడీపీ జెండా ఎగురవేయాలని నాయకులు, కార్యకర్తలకు చైర్మన్ కోట్ని బాలాజీ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాశి మణికుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటగుల్లి సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్, యూనిట్ ఇన్‌చార్జ్ మూర్తి బాబు, బీసీ సెల్ నాయకులు కొణతాల ప్రశాంత్, బీజేపీ నాయకులు సల్ల రామకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినోద్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలకు అంతా సిద్ధం

**అచ్చుతాపురం జనవరి 22 మనసులో మాట..** యువగళం రథసారథి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రేపు అనగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , ఎలమంచిలి నియోజవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మతి లాలం భవాని భాస్కర్ , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ పాల్గొంటారు కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షుడు పేలా తులసిరావు తెలిపారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, జనవరి 22(మనసు లో మాట):** గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ కు ఏర్పాట్లు పూర్తి చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈనెల 26 న స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లపై అధికారులకు కేటాయించిన విధులకు సక్రమంగా పూర్తిచేయాలని తెలిపారు. వేదిక, శకటాలు, స్టాళ్లు ఏర్పాటు, మైదానం సిద్ధం చేయడం, అలంకరణ, ప్రముఖులు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు, సాధారణ పౌరులు వేడుకలను వీక్షించేందుకు అనువుగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పి.ఎ. సిస్టమ్, శానిటేషన్ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. బహుమతుల అందజేత, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, గీతాలపన, ప్రగతి నివేదిక తదితర కార్యక్రమాల ఏర్పాట్లలో అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని, క్రమశిక్షణతో నడుచుకోవాలని తెలిపారు. అధికారులు చేనేత లేదా సాంప్రదాయ వస్త్దారణలో వేడుకలకు హాజరుకావాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లాలో అటవీ భూముల ఆక్రమణల తొలగింపు

### - జిల్లా అటవీ శాఖ అధికారి కొండలరావు

**విజయనగరం, (మనసులోమాట) జనవరి 22 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అటవీ శాఖ తరపున విజయనగరం జిల్లాలోని వివిధ మండలాల్లో అక్రమంగా ఆక్రమించబడిన రిజర్వు అటవీ భూములను స్వాధీనం చేసుకున్న వివరాలను విజయనగరం జిల్లా అటవీ శాఖ అధికారి కొండలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కోదూరు రిజర్వు అడవి ఆక్రమణల తొలగింపు**

**ప్రాంతం:** బాండంగి మండలంలోని కోదూరు రిజర్వు అడవి, కంపార్టుమెంటు నంబరు 165లో 212.06 హెక్టార్ల విస్తీర్ణం గల భూమి.

**ఆక్రమణదారులు:** ఆకులకట్ట (9 మంది), రామచంద్రాపురం (6 మంది), బ్రహ్మణవలస (4 మంది), మరియు కోదూరు (12 మంది) గ్రామాల నుండి మొత్తం 31 మంది వ్యక్తులు ఈ భూమిని ఆక్రమించారు.

**సాగు వివరాలు:** మొత్తం 45,700 చెట్లు నాటి సాగు చేస్తున్నారు. ఇందులో మామిడి (28,803), జీడిమామిడి (15,680), జామ (1,150) ప్రధానమైనవి. వేప, ఎర్ర చందనం, అకేషియా వంటి అటవీ జాతులు కూడా ఉన్నాయి.

**విచారణ మరియు చర్యలు:** 18.12.2025న బీటు అధికారి గస్తీలో ఈ ఆక్రమణను గుర్తించారు.

జిల్లా అటవీ అధికారి 20.12.2025 మరియు 01.01.2026 తేదీలలో రెండుసార్లు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు.

**హక్కుల నిరాకరణ:** రామచంద్రాపురం నివాసితులు కొందరు అటవీ హక్కుల చట్టం, 2005 ప్రకారం పట్టాలు కోరారు. అయితే వీరు 2015 నుండి మాత్రమే సాగులో ఉన్నందున మరియు చట్టపరమైన నిబంధనలు (మూడు తరాలు లేదా 2005 నాటికే సాగులో ఉండాలి) పాటించనందున వారిని అనర్హులుగా గుర్తించారు.

**స్వాధీనం:** 13.01.2026న అటవీ భూమితో పాటు వృక్ష సంపదను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

కుమిలి మరియు కోనాడ రిజర్వు అటవీ చర్యలు. కుమిలి రిజర్వు అడవి (పూసపాటిరేగ మండలం):

**ఆక్రమణ:** పెదబత్తివలస గ్రామానికి చెందిన శ్రీ బోర అప్పలస్వామి 1.05 హెక్టార్ల అటవీ భూమిని ఆక్రమించి, అనధికార విద్యుత్ ఏర్పాటుతో మామిడి, కొబ్బరి సాగు చేస్తున్నారు.

**చర్యలు:** రెండు నోటీసులు ఇచ్చినా స్పందన లేనందున, 09.07.2025న 1.04 హెక్టార్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు.

కోనాడ రిజర్వు అడవి (పూసపాటిరేగ మండలం):

**ఆక్రమణ:** కిలుగుపేట గ్రామానికి చెందిన శ్రీ జీరు కొండ మరియు మరో 36 మంది గ్రామస్తులు 1.00 హెక్టారు అటవీ భూమిని ఆక్రమించి తోటలు పెంచుతున్నారు.

**చర్యలు:** 16.12.2025న రెండవ నోటీసు జారీ చేసి, 26.12.2025న భూమిని తిరిగి స్వాధీనపరుచుకున్నారు.

**ప్రజలకు హెచ్చరిక..**అటవీ భూమిని ఆక్రమించడం, సాగు చేయడం లేదా కట్టడాలు నిర్మించడం ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం, 1967 మరియు అటవీ సంరక్షణ చట్టం, 1980 ప్రకారం శిక్షార్హమైన నేరాలు.


దురాక్రమణల గురించి సమాచారం ఉన్నవారు ఈ నంబర్లను సంప్రదించవచ్చు: జిల్లా అటవీ అధికారి, విజయనగరం: 94408 10038 అటవీ పరిధి అధికారి, విజయనగరం: 94408 10201.

### కోర్టు వివాదంలో ఉన్న దేవదాయ భూముల

# ఫల సాయం అక్రమ తరలింపు

### - చోద్యం చూస్తున్న దేవదాయ శాఖ అధికారులు - దేవదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు





**దేవరాపల్లి, జనవరి 22, (మనసులో మాట) :** మండలంలోని మారేపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 115 లో 23.15 సెంట్లు కోర్టు వివాదంలో ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే దేవదాయ భూముల్లో అక్రమంగా ఫలసాయం నరికి తరలించుకుపోతున్న దేవదాయశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఫలసాయం తోలగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. మారేపల్లిలోని కోర్టు వివాదంలో ఉన్న దేవుని భూముల్లో అక్రమంగా తరలించుకుపోతున్న సరుగుడు తోటను గురువారం ఆయన పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మారేపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 115 లో 23.15 సెంట్లు భూమి హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని కేసు తేలేంతవరకు ఫలసాయం తీసుకోవడానికి కవిత అగ్రిపామ్ యాజమాన్యానికి ఎటువంటి హక్కు లేదన్నారు ఫలసాయం తోలగింపును వెంటనే దేవదాయ శాఖ అధికారులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూములు అడ్డ గోలుగా కోనుగోలు చేసినప్పుడే దేవదాయశాఖ అధికారులు అడ్డుకున్నారని అయినప్పటికి అధికారులు కళ్ళుగప్పి భూముల్లో ఉన్నామని కోర్టును నమ్మించడం కోసం ఫలసాయం వేసి ఈ భూములపై కవిత అగ్రిపామ్ యాజమాన్యం హైకోర్టును అశ్రమించడం జరిగిందని తెలిపారు. ఈ భూములు పూర్వం మారేపల్లి గ్రామానికి చేందిన అవుగడ్డ సకూరు నాయుడు, శ్రీ రాములు వారి దేవస్థానానికి దానం చేయగా 1956లో సెటిల్మెంట్ ఫేయిర్ ఆడగంల్ లో శ్రీరాములు వారి పేరు నమోదు అయ్యిందని తెలిపారు. అదే సెటిల్మెంట్ ఫేయిర్ ఆడంగ్ ల్లో రెండవ పేరును అల్లు గౌరునాయుడు పేరు రాసుకొని తారువ గ్రామానికి చెందిన కొంతమంది అప్పటికే సిస్థులకు దున్ను కుంటున్న రైతులు 1999లో మున్సిపల్ సీవిల్ జడ్జి కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. దీంతో కోర్టు ఇండో మేంటుకు అనుకూలంగా తీర్పునివ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ రైతులు తప్పుడు రికార్డులు సృష్టించి కవిత అగ్రిపామ్ యాజమాన్యంకు అమ్మకాలు చేశారని తెలిపారు. దీనిపై సిపిఎం పార్టీ గత మూడు సంవత్సరాల నుంచి దశల వారీగా పోరాటం చేయడంతో దేవదాయ శాఖ అధికారులు స్పందించి కవిత అగ్రిపామ్ యాజమాన్యం వెంచర్ వేసిన భూములు అమ్మకాలు కోనుగోలు చెల్లుబాటు కావని ఇవీ దేవదాయశాఖకు చెందిన భూములని నిలుపుదల చేయడం జరిగిందన్నారు. దీనిపై కవిత అగ్రిపామ్ యాజమాన్యం తేదీ 10/10/2023 న (కేసు నెంబరు 26804) హైకోర్టులో పీల్ వేయడం జరిగిందని తెలిపారు. దీనిపై దేవదాయ శాఖ అధికారులు కూడా కోర్టులో కౌంటర్ వేయడం జరిగిందని, ఇప్పటికే కోర్టు పలు దఫాలు వాయిదాలు వేసిందన్నారు. ప్రస్తుతం హీరింగ్ తేదీ ఇవ్వవలసి ఉందని తెలిపారు. అయితే కవిత అగ్రిపామ్ యాజ మాన్యం హైకోర్టును ప్రభావితం చేసే విధంగా కోర్టులో పైరవీలు చేస్తు లక్షలాది రూపాయలు విలువ చేసే ఫలసాయం తీసుకుపోతున్నారని ఆరోపించారు. వెంటనే దేవ దాయశాఖ అధికారులు నిలుపుదల చేసి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే 1999లో మున్సిపల్ సీవిల్ జడ్జి కోర్టు విశాఖపట్నం వారు ఇండోమేంటుకు అనుకూలంగా తీర్పు నివ్వడం జరిగిందని తెలిపారు. అన్ని రెవెన్యూ రికార్డులోను దేవదాయ భూముల గానే నమోదు అయ్యి ఉన్నాయని తెలిపారు. హైకోర్టులో తుది తీర్పు వచ్చేంత వరకు ఈ భూములు గాని ఫలసాయంపై గాని కవిత అగ్రిఫామ్ యాజమాన్యంకు ఎటువంటి హక్కులు ఉండవని తెలిపారు. దీనిపై దేవదాయ శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని, అన్యాక్రాంతం అవ్వకుండా రక్షణ కల్పించాలని వెంకన్న దేవదాయ శాఖ అధికారులను కోరారు. ఈ మేరకు అనకాపల్లి ఎండోమెంట్ కమిషనర్ కు వెంకన్న ఫిర్యాదు చేశారు.

# పెనుమత్సకు అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభ పురస్కారం

### - పలువురు ప్రముఖుల అభినందనలు



**అనకాపల్లి రూరల్, జనవరి 22 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు పెనుమత్స కృష్ణంరాజు కు అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభ పురస్కారం వరించడంతో పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. పెనుమత్స కృష్ణంరాజు జాతీయ ఉపాధ్యాయ అవార్డు వంటి అనేక అవార్డులు పొందడం విశేషంగా చెప్పవచ్చును. శ్రీ శ్రీ కళావేదిక నిర్వహణలో ప్రాచీన కవుల వారసులచే అనకాపల్లి వాసులకు అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభ పురస్కారాల పంట కార్యక్రమం జరిగింది.విద్య, సామాజిక, పత్రికా రంగంలో చేస్తున్న సాహితీ సేవకు గాను పెనుమత్స కృష్ణ రాజు, అలాగే సాహిత్య రంగంలో కోరాడ అప్పలరాజు, జి. ఎల్. ఎన్. శాస్త్రి, ధర్మారావు, ఆధ్యాత్మిక ప్రవచన కర్త అల్లాడ బాల సౌజన్య కుమారికి జాతీయ ప్రతిభ పురస్కారాలు లభించాయి. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, శ్రీశ్రీ కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న సాహితీ సంస్కృతిక -పట్టాభిషేక మహోత్సవం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆడిటోరియంలోవిజయవాడలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కళా రత్న అవార్డు గ్రహీత కత్తి మండ ప్రతాప్, శ్రీనాధ కవి వారసుడు కావూరి శ్రీనివాసశర్మ, ఏనుగు లక్ష్మణ కవి, బమ్మెర పోతన ఘన చరిత్ర గల వారసులు కూడా పాల్గొని ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉభయ తెలుగు రాష్ట్రాలే కాకుండా జాతీయ స్థాయిలో అనేక మంది కవులు సాహితీ వేత్తలు పాల్గొనడం గొప్ప విషయం.

# ప్రకృతి వ్యవసాయ విజయగాధ

### – వంతల వెంకట్




**పాడేరు రూరల్, జనవరి 22 (మనసులో మాట)..** గొందివలస గ్రామంలో ఉదయపు సూర్యకాంతి నేలపై పడగానే, పొలంలో అడుగుపెడతాడు యువ రైతు వంతల వెంకట్. చిన్ననాటి నుంచే వ్యవసాయం అతని జీవితంలో భాగమే. కుటుంబ సభ్యులతో కలిసి పొలాలకు వెళ్లడం, మట్టితో మమేకమవడం, చెమట చిందించడంఇవన్నీ అతనికి సహజంగా అలవడిన అనుభవాలు.

అయితే 20192020 వరకు అతను చూసిన వ్యవసాయం రసాయనాలపై ఆధారపడిన వ్యవసాయం. ఖర్చులు పెరుగుతున్నాయి, నేల బలహీనమవుతోంది, ఆదాయం మాత్రం ఆశించిన స్థాయికి చేరడం లేదు. ఈ పరిస్థితుల్లోనే వెంకట్ జీవితంలో ఓ కీలక మలుపు వచ్చింది.

**మార్పుకు నాంది ప్రకృతి వ్యవసాయం**

ఏపీసీన్ పి (ఆర్ వై ఎస్ ఎస్ ) ఇసీ ఆర్ పి ల సూచనలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పరిచయం అతనిలో కొత్త ఆలోచనకు దారితీశాయి. మొదట ఎన్ పి ఎం పద్ధతులతో ప్రయోగం చేశాడు. ఫలితాలు స్పష్టంగా కనిపించాయి.

"నేల బతికితే రైతు బతుకుతాడు" అన్న నమ్మకం అతనిలో బలపడింది. 2020 నుంచి పూర్తిగా ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించాడు.

**జీవ వైవిధ్యంగా మారిన పొలం**

రెండు ఎకరాల ఎర్ర నేలలో, వర్షాధారంతో పాటు బోర్‌వెల్ నీటిని వినియోగిస్తూ, 20 పశువుల పశు సంపదను వ్యవసాయంతో అనుసంధానం చేశాడు.

బీజామృతంతో విత్తన శుద్ధి, ఘనద్రవ జీవామృతంతో నేలకు జీవం పోయడం, ప్రధాన పంటలతో పాటు అనుబంధ పంటలుఇలా అతని పొలం ఒక జీవ వైవిధ్య తోటగా మారింది.

ఒకే పొలంలో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, నూనెగింజలు కలిసి 40కు పైగా రకాల మొక్కలు పెరుగుతుండగా, మిత్ర పురుగులు తిరిగి వచ్చాయి. ప్రకృతి సమతుల్యత తిరిగి నెలకొంది.

**ఆదాయంలో అద్భుత మార్పు**

పీఎండ్స్ పద్ధతిలో ఒక్క ఖరీఫ్ సీజన్‌లోనే 30 రకాల విత్తనాలతో సాగు చేశాడు.కేవలం రూ.1,500 పెట్టుబడితో రూ.14,000 ఆదాయం రావడం అతనికి కొత్త ధైర్యాన్ని ఇచ్చింది.

**తదుపరి కాలాల్లో అమలు చేసిన ఏ -గ్రేడ్ నమూనాలు మరింత ఆశ్చర్యం కలిగించాయి:**

ఖరీఫ్‌లో నికర ఆదాయం రూ.88,500

రబీలో నికర ఆదాయం రూ.98,000

ఈ సంఖ్యలకన్నా ఎక్కువ సంతోషం ఇచ్చింది నేలలో వచ్చిన మార్పుపొలంలో ఎర్రలు కనిపించడం, తేమ శాతం పెరగడం, సారవంతత తిరిగి రావడం, పంట నాణ్యత మెరుగుపడటం.

**సవాళ్లు కానీ నష్టాలు లేవు**

మార్పు దశలో కొంతవరకు కలుపు సమస్య, స్వల్పంగా పురుగులు కనిపించినా, ప్రకృతి సమతుల్యతే వాటిని అదుపులోకి తీసుకొచ్చింది. పెద్ద నష్టాలు లేకుండానే పంట నిలబడింది.

వెంకట్ పండించిన పంటలు ముందుగా గ్రామ రైతులకే చేరాయి. మిగిలినవి స్థానిక వారపు సంతలో అమ్ముడయ్యాయి.

"మనమే పండించినది మనమే తినాలి" అన్న భావన అతని గ్రామంలో బలపడింది.

గుర్తింపు కానీ నిజమైన అవార్డు వేరే గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అతనికి సన్మానం జరిగింది. రైతు సాధికార సంస్థ, సంజీవని, వాషన్ సంస్థలు అతని కృషిని ప్రశంసించాయి.

కానీ అతనికి నిజమైన అవార్డుతన పొలాన్ని చూసి ప్రకృతి వ్యవసాయం వైపు ముందుకు వచ్చిన పది మంది రైతులు. వారిలో ఐదుగురు ఇప్పటికే అతనితో పాటు ఈ మార్గంలో నడుస్తున్నారు.

**భవిష్యత్ లక్ష్యం**

"ఖర్చు తగ్గింది, ఆదాయం పెరిగింది. నేల ఆరోగ్యం బాగుంది. కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నాను,"

అని వెంకట్ చెప్పే మాటల్లో ఆత్మవిశ్వాసం కనిపిస్తుంది.భవిష్యత్తులో ఐదు ప్రధాన పంటల నుంచి పది ప్రధాన పంటల వరకు విస్తరించి, 20 రకాల జీవవైవిధ్య పంటలతో ఏ+ గ్రేడ్ నమూనా సాధించాలన్నదే అతని లక్ష్యం.

"ఈ విధానం అద్భుతం. రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరిస్తే వ్యవసాయ సంక్షోభం నుంచి బయటపడవచ్చు,"

అని అతను గట్టిగా చెబుతాడు.

వంతల వెంకట్ కథఒక రైతు కథ మాత్రమే కాదు. నేలతో, ప్రకృతితో, జీవితంతో మళ్లీ కలిసిపోయిన ఒక తరం ఆశ.



# లాలంకోడూరు తీర్థంలో బాలికల కబడ్డీ పోటీలు

### - ప్రారంభించిన మాజీ ఎంపీ: పప్పల



**రాంబిల్లి జనవరి 22 (మనసులో మాట)..** మండలంలోని లాలంకోడూరు గ్రామంలో గురువారం జరిగిన ఏరికినాయుడు తీర్థంలో నిర్వహించిన బాలికల కబడ్డీ పోటీలను మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు తో కలిసి ప్రారంభించారు. పప్పల మాట్లాడుతూ తీర్థాలు మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు స్నేహ బంధాలను గుర్తు చేస్తాయన్నారు. తీర్థం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ లాలం భవాని భాస్కర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ మండల టిడిపి అధ్యక్షులు లాలం భరత్ కుమార్ మాజీ సర్పంచ్ లాలం రమేష్ టిడిపి నాయకులు డిఎస్ఎన్ రాజు లాలం చందు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



**నర్సీపట్నం రూరల్, జనవరి 22, ( మనసులో మాట) :** మండలంలోని చెట్టుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను గురువారం నర్సీపట్నం రూరల్ పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు . ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ పి రాజారావు మాట్లాడుతూ, చెట్టుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి రూ. 6500 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం మరియు అసాంఘిక కార్యకలాపాల సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

# నూకాంబిక అమ్మవారు ఆర్చి వద్ద తాగునీటికి ఇక్కట్లు

### తాగునీటిని దూరంగా వెళ్లి తెచ్చుకుంటున్న స్థానికులు



**అనకాపల్లి రూరల్, జనవరి 22 (మనసులో మాట):** స్థానిక నూకాంబిక అమ్మవారు ఆర్చి, అనకాపల్లి స్థానిక బైపాస్ రోడ్ నవోదయ ఏరియాలో తాగునీటి లేక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. గురువారం సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు, హ్యూమన్ రైట్స్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోరుబిల్లి పరి ఒక ప్రకటనలో మాట్లాడుతూ తాగునీటికై స్థానికులు పడుతున్న ఇబ్బందులను పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో మంచినీటి కుళాయి పైప్ లైన్లు ధ్వంసం అయ్యాయి అన్నారు. దీంతో ప్రజలకు తీవ్ర నీటి కొరత ఏర్పడి, ఇతర ప్రాంతాల నుంచి నీటిని స్థానిక మహిళలు తెచ్చుకొని ఉపయోగించుకుంటున్నారన్నారు. సంవత్సర కాలంగా తాగునీటి సమస్య స్థానికులను వేధిస్తున్న సంగతిని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సోషల్ మీడియాలో కూడా పెట్టినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తక్షణమే జీవీఎంసీ అధికారులు స్పందించి పరిష్కరించాలని ఆయన కోరారు. మహిళలు, మధు, బోగిష్, రాజు, రమణాజీ పాల్గొన్నారు.

# 23న వమ్మలి శ్రీ మోదకొండమ్మ వారి తీర్థ మహోత్సవం

**వి మాడుగుల జనవరి 22 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని వమ్మలి గ్రామంలో ఈనెల 23న శుక్రవారం నాడు గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామ పెద్దలు నిర్వాహకుడు ఉగ్గిన వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి శ్రీ మోదకొండమ్మవారిని పట్టు వస్త్రములు వెండి బంగారు ఆభరణములు పూలమాలలతో అలంకరించడంతోపాటు కుంకుమ పూజలు అభిషేకములు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద చిడతల భజనలు, కోలాటములు, కంజరి డాన్సులు వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అలాగే రాత్రికి వీనులు విందుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# ప్రెస్‌క్లబ్.. ప్రెస్టేజీ!



- 'విచారణలు' పేరుతో కాలయాపన
- ఎన్నిమార్లు, ఎంతమంది?
- ఈ సమస్యకు ముగింపు ఎప్పుడో?
- జిల్లా కలెక్టర్ సీరియస్ గా దృష్టి సారించక తప్పదు..

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** చూస్తుంటే..రాజమండ్రి ప్రెస్ క్లబ్ వివాదం ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. విడవమంటే పాముకు కోపం..కరవమంటే కప్పకు కోపం అన్నట్టు తయారైంది ఈ సమస్య. ఇరువర్గాలూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగైనా ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరిపి తీరాల్సిందే అని వర్కింగ్ జర్నలిస్టులు ఉద్యమ బాట పట్టిన విషయం తెలిసిందే. వాళ్ళు ఎన్ని చేసినా ఇప్పట్లో ఎన్నికలు జరిగేదే లేదని మరొక వర్గం మీసాలు మెలేస్తోంది. ఏ అధికారి వస్తే మాకేంటనే ధోరణితో ప్రెస్ క్లబ్ ను కబ్జా చేసి విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారు. నిజానికి.. జేసీ ప్రస్తుతం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదేశాలు లేకుండా డీఆర్వో, ఆర్డీఓ, తహసీల్దారు ఎటువంటి నిర్ణయాలూ తీసుకోరు. పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దారు.. డిప్యూటీ తహసీల్దారును నిరసన దీక్షాధారుల అభిప్రాయం, అటు జేఏసీకి వ్యతిరేక వర్గీయుల అభిప్రాయం సేకరించేందుకు వచ్చారు. నిజానికి ప్రెస్ క్లబ్ కు తాళం వేయాలని పై అధికారుల ఆదేశాల మేరకే
డిప్యూటీ తహసీల్దారు వచ్చారని సమాచారం. దీంతో డిప్యూటీ తహసీల్దారుపై సహనం, విచక్షణా కోల్పోయిన జేఏసీ వ్యతిరేక వర్గానికి చెందిన ఇద్దరు పాత్రికేయులు ఒంటి కాలిపై లేచి రంకెలు వేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలపై బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడానికి వచ్చిన అధికారి..అందులోనూ మండల మేజిస్ట్రేట్ తరువాత ఆ స్థాయి అధికారి అయిన డిప్యూటీ తహసీల్దారు పై ఇలా వీరంగం చేయటం ఎంత వరకూ న్యాయం, సంస్కారమనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పాత్రికేయుడంటే సమాజంలో పదిమందికీ ఆదర్శంగా నిలవాలే కానీ.. ఇలా రెవెన్యూ అధికారిని రోడ్డుపై నిలదీసి..ఏ అధికారంతో ప్రెస్ క్లబ్ కు తాళాలు వేస్తారు, కాగితం రాసివ్వండని అడిగే అధికారం లేదని న్యాయ నిపుణులే చెబుతున్నారు. ప్రెస్ క్లబ్ స్థలం ప్రభుత్వానిది. ఆ భవనానికి వెచ్చించిన నిధులు ప్రభుత్వానివి. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిధులైనా..ప్రభుత్వం మంజూరు చేసినవే కదా. ఇక రికార్డు ప్రకారం చూస్తే..కమ్యూనిటీ హాలు. అటువంటి భవనాన్ని ఫోర్త్ ఎస్టేట్ పాత్రికేయులు కార్యకలాపాలకు అనువుగా ఉండే నిమిత్తం 'కమ్యూనిటీ హాలు'ను ప్రెస్ క్లబ్ కు ఇచ్చారు. అంతే కానీ..ఈ క్లబ్ ను అడ్డాగా చేసుకుని అక్రమార్జనలకు పాల్పడమని కాదు. ఈ క్లబ్ ముసుగులో మాఫియాలతో చేతులు కలిపి సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించమని కాదు. పాత్రికేయ వ్యవస్థను భ్రష్టుపట్టించమని కాదు. పత్రికా విలేకరుల గౌరవం కాపాడేలా ఉండాలే తప్ప..ఇది నా అడ్డా..తగ్గేదేలే, నేను చెప్పేది వేదం..అదే శాసనం అంటే ఎలా. ప్రెస్ క్లబ్ కు అధికారులు తాళం వేస్తే..క్లబ్ విలువ పోతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ తాళం వేయనిచ్చేది లేదని చెబుతున్న సదరు వ్యక్తులు.. మరి అదే క్లబ్ కు చెందిన సభ్యులను ఏ అధికారంతో తొలగించినట్టు ప్రకటించారో వివరణ ఇవ్వగలరా?.. ఎన్నికల వద్దకు వచ్చేసరికి దండీగా ఓటర్లను చేర్పించుకుని, తీరా ఎన్నికలయ్యాక 'మీరు జర్నలిస్టులు కాదు..మీపై క్రిమినల్ కేసులు ఉన్నాయి, మీది పీడీఎఫ్, యూట్యూబ్.. మీది లోకల్ పేపర్, ఈ-పేపర్..ఇలా రకరకాల కారణాలు చూపించి తొలగించే అధికారం మీకెక్కడిదని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి తప్పుడు చర్యలతో పాత్రికేయుల విలువ పోలేదా?.. చట్టం తన పని తాను చేసుకుంటుంది. క్రిమినల్ కేసులుంటే అటువంటి వారిపై పోలీసులు, కోర్టులు, న్యాయవాదులు చూసుకునే పని. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదు. న్యాయ స్థానం నిర్ణయం తరువాత.. సంబంధిత పత్రికా యజమాన్యం సదరు రిపోర్టర్ సేవలు పొందాలా వద్దా, ఏ విధమైన చర్యలు తీసుకోవాలో నిర్ణయించుకుంటుంది. పెద్ద పెద్ద పత్రికా యజమానులపైనే సవాలక్ష కేసులు ఉన్నాయి. పరిశీలించి తగిన తీర్పు చెప్పేందుకు న్యాయ స్థానాలు ఉన్నాయి. అంతే కానీ..నిందలు పడిన ప్రతీ ఒక్కరూ దోషి కాదు. అయినా అతగాడు దోషో, నిర్దోషో, రౌడీ షీటరో, ఛీటరో నిర్ణయించే అధికారం ప్రెస్ క్లబ్ ది కాదు. ఇలా అన్ని వ్యవహారాలూ నా కనుసన్నల్లోనే జరగాలనేలా వ్యవహరించటం అది మూర్ఖత్వమే అవుతుంది.

**ఏటా ఎన్నికలు జరపడానికి ఇబ్బందులు ఏంటి?..**

ప్రెస్ క్లబ్ నిబంధనలు ప్రకారం ఏటా ఎన్నికలు నిర్వహించడంలో ఇబ్బందులు ఏంటనేది ప్రధానమైన ప్రశ్న, సందేహం. ఒక పాలకవర్గం ఏడాది తర్వాత స్వచ్ఛందంగా తప్పుకుని..అర్హులు, ఉత్సాహవంతులైన పాత్రికేయులకు అవకాశం కల్పించి తగిన సలహాలు సూచనలు చేస్తే అది పెద్ద తరహాగా ఉంటుంది. పరువు, ప్రతిష్టా అంటూ ఏళ్ళ తరబడి అదే కుర్చీని పట్టుకుని నేను వదలను, దిగను అంటే ఎవరూ హర్షించరు. తిన్నా తినకపోయినా ఎంతో తినేశాడనే అపవాదును మూటగట్టుకోవడం మినహా మరొకటి లేదు. ఇన్ని నిందలు పడుతూ..భీష్మించడం చూస్తే ఎవరైనా అనుకునేది ఒకటే..అక్రమ సంపాదన కోసమే అని. ఈ మాటలు పడటం అవసరమా?.. కొద్ది సేపు ఆలోచించండి.

నగరంలోని పాత్రికేయులు చూసేందుకు, బయటకు కనబడుతున్నవి రెండు గ్రూపులే. కానీ..ఆరు వర్గాలు. పెద్ద పేపర్లు, చిన్న పేపర్లు, పీడీఎఫ్ పేపర్లు, యూట్యూబ్ ఛానల్స్..ఇంకా రకరకాలుగా సోషల్ మీడియా వేదికగా కనిపించే ప్రసార సాధనాలు. దేని పంథా దానిదే. వేటినీ చిన్నచూపు చూడాల్సిన అవసరమే లేదు. చిన్నా పెద్దా వ్యత్యాసం అసలే లేదు. మనం పనిచేసే సంస్థను గొప్పగా భావించకుంటే..పూర్తి స్థాయిలో మనసు పెట్టలేరు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం అప్రస్తుతమైనా..సందర్భం కాకపోయినా.. కొంతమంది పాత్రికేయుల మనసులో పేరుకుపోయిన అభిప్రాయాలివి.

**అధికారుల విచారణ..ఒక ప్రహసనం..**

రాజమండ్రి ప్రెస్ క్లబ్ వివాద విషయంలో అధికారులు కాలయాపనకు కారణం ఏమిటనేది పాత్రికేయులందరిలోనూ కలుగుతున్న ప్రశ్న. ఎన్నాళ్ళు, ఎంతమంది విచారణల పేరుతో కాలయాపన చేస్తారని ప్రశ్నిస్తున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి ఉన్నప్పుడు త్రిసభ్య కమిటీ వేశారు. వారు విచారణ చేశారు. సమగ్ర నివేదిక రూపొందించారు. ఆ నివేదిక కలెక్టర్ టేబుల్ పైకి వెళ్ళింది. అది పరిశీలించి చర్యలు తీసుకునే సమయానికి కలెక్టర్ బదిలీ అయ్యారు. త్రిసభ్య కమిటీలో అధికారులూ బదిలీ అయ్యారు. కథ మొదటికి వచ్చింది. తాజాగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి మళ్ళా వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ కలిసి సమస్యను వివరించింది. అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులను కలిసి వివరించింది. అయితే ఇప్పుడు తాడో పేడో తేల్చుకోవాలనే పట్టుదలతో వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ..ఒక సాహస నిర్ణయం తీసుకుంది. అదే రిలే నిరాహార దీక్షలు. వరుసగా కాకపోయినా మొత్తంపై నాలుగు రోజుల పాటు రిలే దీక్షలు నిర్వహించింది. అధికారులలో కదలిక వచ్చింది. సమస్య పరిష్కరించాలనే ఆలోచనలో కసరత్తు ప్రారంభించారు. ఒక నిర్ణయానికైతే వచ్చారు. ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలని. దానికన్నా ముందు.. ప్రెస్ క్లబ్ కు తాళాలు వేసి, తమ స్వాధీనంలోకి తీసుకోవాలనే నిర్ణయం రెవెన్యూ అధికారుల చర్యల్లో కనిపిస్తోంది. అది ఎన్ని రోజుల్లో అనే ప్రశ్న పక్కన పెడితే..ప్రెస్ క్లబ్ కు అధికారికంగా తాళాలు వేయటం అనేది పక్కా. ఆ తరువాత ప్రత్యేక అధికారి నియామకం, సభ్యత్వాల పునరుద్ధరణ.. ఎన్నికల నిర్వహణ.. ఇలా ఒకదాని తరువాత ఒకటి ప్రక్రియలు కొనసాగే సమయం ఆసన్నమైంది. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శిక్షణలో ఉన్నారు. ఆమె వచ్చేలోగా మొత్తం కసరత్తు అంతా చేసి, కలెక్టర్ రాగానే..జేసీ, డీఆర్వో, డీసీఓ, సబ్ రిజిస్ట్రార్ ఐ అండ్ పీఆర్వో లు..రాజమండ్రి ప్రెస్ క్లబ్ వివాదం, దానికి తగిన పరిష్కార చర్యలను వివరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లోగా పాత్రికేయుల మధ్య వివాదాలు శృతిమించకుండా, అలజడులు జరగకుండా.. సముదాయించే పనిలో భాగంగానే నోటీసులు, విచారణలు, అభిప్రాయ సేకరణలు. జిల్లా కలెక్టర్ రావాలి. ఆమె వచ్చిన తరువాతనే ఒక పరిష్కార మార్గం కనిపించే అవకాశం ఉందంటున్నారు. అంత వరకూ అందరూ వేచి ఉండాల్సిందే.



## పంచరామ క్షేత్రాన్ని దర్శించిన సీఎం సతీమణి భువనేశ్వరి

**సామర్లకోట (మనసులో మాట) జనవరి 22;** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం సాయంత్రం సామర్లకోట పంచరామ క్షేత్రాన్ని సందర్శించి, బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, పాలకవర్గ సభ్యులు అర్చక స్వాములు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వర్ కి ఘన స్వాగతం పలికారు. ముందుగా నారా భువనేశ్వరి క్షేత్రపాలకులు కాలభైరవ స్వామిని దర్శించి, రావిచెట్టు వద్ద ఉన్న శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, సత్యనారాయణమూర్తి, వేద పండితులు అళ్ళకి రాజగోపాల్ శర్మ, సోమేశ్వర్ శర్మ, వినయ్ శర్మ, దత్తాత్రేయ శర్మ, సాయి శర్మ తదితర పండితులు బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి నారా భువనేశ్వరి కోరికపై విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. నంది మండపంలో చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో భువనేశ్వరికి స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు, వేద పండితులు భువనేశ్వరి కి ఆశీస్సులు అందించారు. చంద్రబాబుతో సహా కుటుంబ సభ్యులకు కోసం, రాష్ట్రం కోసం, కూటమి ప్రభుత్వం కోసం భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణవంశి, నిడదవోలు వీర్రాజు పాల్గొన్నారు.

### రూ. 3.9 కోట్ల పంచాయితీరాజ్ నిధులతో

## రోడ్డు నిర్మాణం

- కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- శివరాత్రిలోపు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు
- గిరిప్రదక్షణ మార్గం నమూనా లే అవుట్ పరిశీలన
- కోటప్పకొండ జింకలపార్క్ పరిశీలన



**పల్నాడు, జనవరి 22,(మనసులో మాట):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి వారి భక్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కోటప్పకొండ - కొత్తపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం కోట్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై నడుస్తూ నాణ్యతను పరిశీలించారు. రూ. 3.9 కోట్ల నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ నూతన రహదారిని నిర్మించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ అరవింద్ బాబు భక్తుల సౌకర్యార్థం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పవన్ కళ్యాణ్ కి అర్జీ ఇచ్చారు. శివరాత్రి ఉత్సవాలలోపు రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కోటప్పకొండ - కొత్తపాలెం మధ్య నిర్మించిన ఈ రోడ్డుతో శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి పాఠశాల విద్యార్థులు పవన్ కళ్యాణ్ ని కలిసి తమ కోసం రహదారి సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు క్రీడా మైదానంతోపాటు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు.

**- గిరిపద్రక్షణ మార్గం లే అవుట్ పరిశీలన..**

త్రికోటేశ్వర స్వామి దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కొండ చుట్టూ గిరిప్రదక్షణ మార్గం నిర్మాణానికి సంబంధించి రూపొందించిన లే అవుట్ ని పరిశీలించారు. పల్నాడు రేంజ్ డీఎఫ్ఓ శ్రీమతి జి. కృష్ణప్రియ అటవీ మార్గంలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని చూపించారు. అటవీశాఖ నుంచి ఇవ్వాల్సిన అనుమతుల ప్రక్రియను వివరించారు. కోటప్పకొండ గిరిప్రదక్షణకు వచ్చే భక్తుల సంఖ్య రాను రాను పెరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన గిరిప్రదక్షణ మార్గం నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశించారు.

**- వనవిహారి పార్క్ సందర్శన..**

అనంతరం కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనవిహారి జింకల పార్కును పవన్ కళ్యాణ్ సందర్శించారు. పార్కులోనికి వెళ్లి జింకలకు స్వయంగా ఆహారం అందించారు. ఈ జింకల పార్కులో మచ్చల జింకలు ఉన్నాయని, జింకల సంరక్షణకు, వాటికి ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు ఏర్పాట్లు చేసినట్టు అటవీశాఖ అధికారులు ఆయనకు వివరించారు. వనవిహారి పార్కుకు అనుసంధానంగా ఉన్న అటవీ భూబాగాన్ని పార్కులో ఉన్న వివిధ రకాల పక్షి జాతుల వివరాలు తెలియజేశారు. పార్కులో ఉన్న వృక్ష జాతుల వివరాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రైన్ ను పరిశీలించి, దాని నిర్వహణ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కానిస్టేబుల్ కు హోంమంత్రి ఆతిథ్యం

**కాకినాడ (మనసులో మాట) జనవరి 22..** సామర్లకోట ఫ్లైఓవర్ వంతెన పై ఇటీవల రాత్రి వేళ ట్రాఫిక్ విధులు నిర్వర్తించిన రంగంపేట మహిళా కానిస్టేబుల్ జయ శాంతికి రాష్ట్ర హోం మంత్రి అనిత గురువారం ఆతిథ్యాన్ని అందించారు. అంబులెన్స్ కు ప్రజలకు,మంచి సేవలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మహిళా కానిస్టేబుల్ను పట్టు వస్త్రాలతో హోం మంత్రి అనిత సత్కరించారు

## మంత్రి కందుల పరామర్శ



**నిడదవోలు జనవరి 22 (మనసులో మాట)..** నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలం కలవచర్ల గ్రామంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మన్యం సూరిబాబు అమ్మమ్మ ముప్పిడి పాపాయమ్మ మరియు పాస్టర్ దాసరి డేవిడ్ అత్తయ్య వందే బాలమ్మ మరణ వార్త తెలుసుకుని వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మండలాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా

- పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ - జిల్లాలో మహిళల భద్రతకు గట్టి చర్యలు
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** జిల్లాలో ప్రజల జీవన విధానానికి ఎటువంటి అశాంతి, అభద్రతా భావం లేకుండా చేయాల్సిన బాధ్యత పోలీసు శాఖపైనే ఉందని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ తెలిపారు. అందువల్ల పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. గురువారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఎస్పీ డీ నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్బీడబ్ల్యూలు, ఎన్డీపీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిషోర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేసులో టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి, అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించి దర్యాప్తు చేయాలన్నారు. తద్వారా కన్విక్షన్ రేటు పెంచవచ్చునని తెలిపారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. జిల్లాలో మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలని, ఓపెన్ డ్రింకింగ్ ద్వారా నేరాలను నియంత్రించవచ్చు కావున ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల విషయంలో ప్రత్యేక నిఘా అవసరమన్నారు. వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రేవ్ కేసులలో నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తి చేసి, ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాపర్టీ క్రైమ్ కేసుల్లో రికవరీ పెంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్లలో డ్రోన్ సర్వైలెన్స్ విరివిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమైన అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, అనుమానిత ప్రాంతాలలో కార్డన్ ఆపరేషన్స్ నిర్వహించాలని ఎస్పీ సూచించారు. సంబంధిత పోలీసు అధికారులు అందరూ విలేజ్ విజిట్స్ తప్పక చేయాలని, తద్వారా రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో ఎదురయ్యే వివిధ సమస్యలను అరికట్టవచ్చునని తెలిపారు. రాత్రి పూట అన్ని స్టేషన్ల లలో గస్తీలు ముమ్మరం చెయ్యాలని, అనుమానితుల వేలిముద్రలు ఎంఎస్డీ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఎస్పీ డీ నరసింహ కిషోర్ సూచించారు.

## క్రీడా రంగం అభివృద్ధిలో ఎమ్మెల్యే వాసు కృషి సూపర్

- అభినందించిన జిల్లా క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** నగరాన్ని క్రీడా హబ్ గా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని జిల్లా క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు. స్థానిక తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వాసును మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో రూ. 13.76 కోట్లతో నిర్మించనున్న మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి విశేషంగా కృషి చేసినందుకు గాను వారంతా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని కలిసి అభినందనలు తెలిపారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు కేలం శ్రీనివాస్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీరా గంగాధరరావు, సిటీ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, కోచ్ ఎల్ అనిల్, వ్యాయామ అధ్యాపకుడు పీఏ కిషోర్ బాబు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు సీహెచ్ రమేష్, ఎస్ శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యానాం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం..!

**- పార్టీ నాయకులు రామ్మూర్తి, దినేష్ ధీమా - ఇద్దరి నాయకుల పాలనలో కుంటుపడిన యానం అభివృద్ధి**

**- ఆ ఇద్దరినీ సాగనంపేందుకు యానం ప్రజలు సిద్ధంగా ఉన్నారు.. - యానాం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం**

**యానాం (మనసులో మాట), జనవరి 21:** త్వరలో జరుగనున్న యానాం అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని పార్టీ యానాం నియోజకవర్గ ఇంఛార్జ్ కాటంశెట్టి రామ్మూర్తి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థాని దినేష్ లు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా యానాం అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ప్రస్తుత ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ లు యానాం అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు. మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు యానాంను ఎంతో అభివృద్ధి చేసానని చెప్పుకుంటారు తప్ప నిజానికి ఎటువంటి అభివృద్ధి జరుగలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలుగాని, నిరుపేదలకు ఇండ్లపట్టాలుగాని, ప్రజలకు సరైన 'విద్య, వైద్యం కూడా అందించలేకపోయారని విమర్శించారు. తనకు ఇల్లు తప్ప ఏమీలేదని చెప్పే మల్లాడి, ఒక ఇంటర్వ్యూలో పేదలకు 37 ఎకరాలు ఇచ్చానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిజంగా ఇస్తే ఆ 37 ఎకరాలు ఎక్కడివో ఎవరికి ఇచ్చారో వివరాలు



వెల్లడించాలని డిమాండ్ చేసారు. ప్రజలకు కనీసం పూర్తిస్థాయిలో తాగునీరు కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేసారు. ఈ సారి తనకు మద్దతు ఇవ్వకపోతే సంక్షేమ పథకాలు తీసేస్తామని బెదిరిస్తున్నారని, అటువంటి బెదిరింపులకు ప్రజలెవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. ఇలా ఉండగా మల్లాడిని పక్కన పెట్టేందుకు పత్యామ్నాయంగా యానాం ప్రజలు గత ఎన్నికలలో గొల్లపల్లిని గెలిపించారని, అయితే ఐదేళ్లపాటు ఆయన కాలయాపన చేసారు తప్ప ప్రజలకు చేసిందేమీలేదని విమర్శించారు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లిని పలు సందర్భాల్లో మేము గుర్తు చేయడం తప్ప ఆయన్ని యానాం ప్రజలు మరచిపోయారన్నారు. మరో వ్యక్తి తాను యానాం భవిష్యత్ ను మార్చేస్తానని, యానాం ప్రజలకు అన్ని ఇచ్చేస్తానని హామీలు ఇస్తున్నారని, అయితే గత ఐదేళ్లుగా యనాం ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అప్పుడు ఆయన ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు వచ్చి లేనిపోని హామీలు ఇస్తే నమ్మేసే పరిస్థితుల్లో యానాం ప్రజలు లేరన్నారు. గత ఐదేళ్లుగా యానం ప్రజల పక్షాన పోరాడుతూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వెంటే యానాం ప్రజలు ఉంటారన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని జోస్యం చెప్పారు. దీనికి 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికలే నిదర్శనం అన్నారు. పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 28 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆదిక్యం సాధించిందని తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో 30 నియోజకవర్గాల్లోనూ ఆధిక్యం సాధించి కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని అందుకుంటుందని రామ్మూర్తి దినేష్ లు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పెడికొండల లోవరాజు, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మృతిని కుటుంబానికి నష్టపరహారం అందించిన కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం (మనసులో మాట) జనవరి 22:** సౌదీ అరేబియాలోని రియాద్ లో బిన్ సాల్మన్ ఫ్యాక్టరీలో పని చేస్తూ బ్రెయి న్ స్ట్రోక్ రావడంతో కొన్నాళ్లు కోమా లో ఉండి మృత్యువాత పడిన వ్యక్తి కుటుంబానికి 13 లక్షల 98వేల రూపాయల చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం సఖి నేటిపల్లికి చెందిన దివంగత గొల్ల శామ్యూల్ గత 29 సంవ త్సరాల క్రితం సౌత్ అరేబియా రియాదలో బిన్ సాల్మన్ ఫ్యాక్టరీలో పనిచేసే 2025 జనవరి 9న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రియాజ్ లోని హాస్పటల్లో మూడు నెలల పాటు కోమాలో ఉండి మార్చి 11న చనిపోయాడు. మార్చి 28న మృతదేహాన్ని భారత రాయబార కార్యాల యం వారు వారి బంధువు లకు అప్ప గించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సామ్యూల్ పనిచేసిన కంపెనీ వారు చట్టపరంగా మరణ పరిహారం, రావాల్సిన బకాయి ముగింపు ప్రయోజన నిధులైన రూ. 13,98,568 ల మొత్తా న్ని భారత రాయబార కార్యా లయ విదేశీ వ్యవహారాల రెవెన్యూ చట్ట ప్రకారం సక్రమంగా ఏప్రిల్ 28న జమ చేయడం జరిగిందన్నారు. సఖినేటిపల్లి తాహసిల్దారు వారి ద్వారా వారి వారసులైన భార్య మార్తమ్మ ఇద్దరు కుమారులు ఒక కుమార్తెను చట్టపరంగా ధ్రువీకరించగా చెక్కును గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వర రావు కే సి ఎం సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ సిబ్బంది కే సత్తి బాబు సఫియా దుర్గా తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీని మరింత బలోపేతం చేయడానికి పనిచేస్తా..

**- ఎస్సీ మోర్చా గోదావరి జోన్- 2 ఇంచార్జ్ సుమన్ బాబు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** రాష్ట్ర ఎస్సీ మోర్చా గోదావరి జోన్ -2 ఇంచార్జి గా దున్న సుమన్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, ఇతర బీజేపీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో, పార్టీ బలోపేతం కోసం అంకిత భావంతో పనిచేస్తానని" ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమంలో దళితులను భాగస్వాములుగా చేసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## జనవరి 24వ తేదీన ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ నిలిపి వేత

**- వినియోగదారులు సహకరించండి...**

**- విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు**

**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 22..** ఏలేశ్వరం మండలం, అడ్డతీగల మండలం లోని కొన్ని గ్రామాలాలో ఉన్నా విద్యుత్ వినియోగదారులకు జనవరి 24 వ తేది శనివరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలేశ్వరం విద్యుత్ సబ్టేషన్లో లో ఉన్న ఫీడర్లు మీద ఏవి స్విచ్ అరేంజ్ చేయుట ఇంజనీర్ బి వీరభద్రరావు నిలిపి వేస్తున్నట్లు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోగల నర్సీపట్నం రోడ్డు, రాజమండ్రి కాలనీ, చైతన్ నగర్, కోరి పేట, లింగంపర్తి రోడ్డు ,మార్కెట్ రోడ్, శివాలయం వరకు, దిబ్బలపాలెం, లక్కవరం కాలనీ, కాలేజీ రోడ్ మరియు షిరిడి నగర్ లో కొంత భాగం వరకు మరియు సి. రాయవరం, రమణయ్యపేట, గుంటువానుపాలెం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, సరంపేట పాడు, పులిగోగులపాడు జె.అన్నవరం, లింగంపర్తి ,బద్రవరం, కే. తిమ్మాపురం మరియు పేరవరం గ్రామాలా పరిధిలో ఉన్నా ఇంటి వినియోగదారులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులుకు ,పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్‌లకు మరియు ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం వెళ్లే దారిలో ఉన్న స్టోన్ క్రషర్లు అన్నింటికీ కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాము.

## ప్రజలకు అందించే సేవలు ఫీడ్ బ్యాక్ వ్యవస్థను బలోపేతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం (మనసులో మాట) జనవరి 22:** ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయా నంద్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి ప్రజాసంతృప్తి స్థాయిలు అన్నా క్యాంటీన్ల నిర్వహణ మహిళలపై బహి రంగ ప్రదేశాల్లో వేధింపులు గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ చర్యలు పట్టణాలలో పారిశుద్ధ్యం మెరుగుదల, సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు అమలు చేయడంతో పాటు, ఆన్ లైన్ మరియు ఆఫ్‌లైన్ సేవలలో పారదర్శకత పెంచుతూ ప్రజల సంతృప్తి స్థాయిలను మెరుగుపరచా లన్నారు.అన్నా క్యాంటీన్ల లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



పెట్టి తాజాగా. మెనూ విస్తరణ, సక్రమ సర ఫరాకై సిబ్బంది శిక్షణ వంటి చర్యల ద్వారా సేవల నాణ్య తను పెంచాలన్నారు. తనిఖీలు నిర్వ హిస్తూ సంతృప్తి స్థాయి లను నాణ్యతను పెంచాల న్నారు.మహిళల భద్రత కోసం బహిరంగ ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పెట్రోలింగ్ మరియు షీ-టీమ్స్ కార్యక లాపాల బలోపేతం చేయాలని ఆదేశించారు అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఫిర్యాదుల సంఖ్యను గణనీయంగా తగ్గించాల న్నారు.గంజాయి రవా ణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయ డంతో పాటుగా చెక్ పోస్టులు, గూఢచారి సమాచారం ఆధారంగా దాడులు నిర్వ హించి, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు సంబంధిత శాఖల సమన్వ యంతో అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలన్నారు. విద్యార్థి వసతి గృహాలలో మౌలిక సదుపాయాల అభి వృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, భద్రత వంటి వస తులు మెరుగుపరచాలన్నారు నిర్వహణపై క్రమం తప్పకుండా సమీక్ష లు నిర్వహిస్తూ పై అంశాలన్నింటిలోనూ ప్రగతి కనిపించేలా పూర్తి సమన్వయం వహించాలన్నారు కొనసాగు తున్న చర్యల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం తోపా టుగా భద్రత చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, మున్సిపల్ కమిషనర్లు వి నిర్మల్ కుమార్ రవి వర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘ అభివృద్ధికి సేవలు అందించిన సీనియర్ సంఘ సభ్యులకు నివాళులు

**తణుకు జనవరి 22 (మనసులో మాట)..** తణుకు పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం స్వర్ణకార సంఘ అభివృద్ధికి విశేషసేవలు అందించిన సీనియర్ సంఘసభ్యులు పశ్చిమగోదావరి జిల్లా స్వర్ణకార సంఘ మాజీ అధ్యక్షులు చిప్పాడ వెంకటేశ్వరరావు, పట్టణ స్వర్ణకార సంఘ మాజీ అధ్యక్షులు అప్పల బత్తుల అప్పారావు, స్థానిక సంఘ సీనియర్ నాయకులు చిప్పాడ శ్రీనివాస్ లకు వర్ధంతిసభ ఏర్పాటు చేసినారు. తొలుత వెంకటేశ్వరరావు చిత్రపటానికి జిల్లా స్వర్ణకార సంఘ మాజీ ప్రధాని కార్యదర్శి గురజాపు రాజలింగాచారి పట్టణ స్వర్ణకార



సంఘం గౌరవాధ్యక్షులు శొంఠియాన లక్ష్మణరావు పూలమాలాంకృతిలను చేసి నివాళులర్పించినారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జిల్లా సంఘానికి చేసిన సేవలను కొనియాడారు, ఆయన సుమారు 20 సంవత్సరములు స్వర్ణకార సంఘానికి సేవలందించి తదుపరి జిల్లా అధ్యక్ష పదవిని పట్నాల శేషగిరిరావు కి అప్ప చెప్పారని తెలిపారు. రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లాసంఘం మంచి పేరు తెచ్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కీర్తి శివప్రసాద్ పట్టణ అధ్యక్షులు నాగుమల్లి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కోరుమిల్లి సుబ్బారావు, తమిరి శ్రీనివాస్ (వెండి శ్రీను) బొల్లోజు మల్లికార్జునరావు, అనుపోజు జగన్నాథం, కడలి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బర్లంక లంక భూముల ఆక్రమణ ఆపాలి

**- నిరసన చేస్తున్న గ్రామస్తులు**

**కొత్తపేట (మనసులో మాట) జనవరి 22..** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బొబ్బర్లంక గ్రామ ప్రజలు మత్స్యకార సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నరని, గ్రామానికి చెందిన రెగుల్లంక భూములను సాగు చేస్తూ జీవిస్తున్న రైతులు, మత్స్యకారులు



వశిష్ఠ ఫార్మింగ్ అండ్ కల్టివేటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధి పొందుతున్నమని సొసైటీ సభ్యులు నిరసన తెలిపారు.

ఈ పరిస్థితిలో జిల్లా మొత్తానికి నీరు సరఫరా చేయాలనే పేరుతో మేఘ కంపెనీ బొబ్బర్లంక గ్రామ పరిధిలో నీటి ప్లాంట్ల నిర్మాణం ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు పేరుతో గ్రామానికి చెందిన లంక భూములను అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నం జరుగుతోంది. ఇది గ్రామ ప్రజల జీవనాధారంపై ప్రత్యక్ష దాడి చేయడమే. లంక భూములు లేకపోతే బొబ్బర్లంక గ్రామ ప్రజలకు జీవనం లేదని, సాగు లేకపోతే రైతులకు ఉపాధి లేదు. మత్స్యకారం లేకపోతే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నరు. గ్రామ ప్రజలతో ఎలాంటి చర్చలు లేకుండా, వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా భూములను తీసుకోవడం తీవ్రమైన అన్యాయం, ప్రజల భూములను తీసుకుంటే న్యాయమైన పరిహారం, ప్రత్యామ్నాయ భూములు, స్థిరమైన ఉపాధి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదీ, కంపెనీదీ. కానీ ఇప్పటివరకు గ్రామ ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వలేదు. ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక చర్య.

ఈ పరిస్థితిని వసిష్ఠ ఫార్మింగ్ అండ్ కల్టివేటింగ్ సొసైటీ తీవ్రంగా ఖండిస్తోంది. బొబ్బర్లంక గ్రామ లంక భూముల ఆక్రమణను వెంటనే ఆపాలి. గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు మేము మౌనంగా ఉండబోము. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని: భూముల ఆక్రమణను నిలిపివేయాలి గ్రామ ప్రజలతో బహిరంగ చర్చలు నిర్వహించాలి న్యాయమైన పరిహారం, హక్కులు హామీ ఇవ్వాలి లేకపోతే గ్రామ ప్రజలతో కలిసి ఉద్యమాలు, నిరసనలు మరింత ఉధృతం చేస్తామన్నరు.

## జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి రూ 10వేలు విరాళం



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 21..** ప్రసిద్ధిగాంచిన జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి దొండపూడి చెందిన మద్దాల నాగేంద్ర శ్రీలక్ష్మీ దంపతులు రూ10వేలు116. ఆలయ ఈఓ భాగవతుల వెంకటరమణమూర్తి, చైర్మన్ నాగేశ్వరరావు కి అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి, చిత్రపటం అందజేశారు, ఈ కార్యక్రమంలో వేదపండిట్ ఫణి కుమార్ శర్మ, దత్తు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ. లక్ష విరాళం



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 21** కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి వెంకన్న ఆలయంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన గొల్లపూడి వీరమంగారావు, గంగామణి దంపతులు రూ, లక్ష 116 ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, బ్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు. దాతలకు స్వామి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## మనసులో మాట క్యాలెండర్ ఆవిష్కరించిన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 22..** ప్రముఖ తెలుగు దినపత్రిక మనసులో మాట 2026 క్యాలెండర్ ను జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆవిష్కరించారు. జగ్గంపేట కృష్ణవేణి సెంటర్ వద్ద నిర్వహించిన సమావేశానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై మనసులో మాట దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించి మనసులో మాట రిపోర్టర్ నరవ వీరన్న, ఇతరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం సంచలన వార్తలు తమ దినపత్రిక లో వ్రాస్తూ , ప్రజా పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీ సుకువెళ్తున్న మనసులో మాట యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మనసులో మాట పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మీడియా ప్రతినిధులు,మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, అంకం ఓం కృష్ణ, ఉప్పలపాడు కాపు,మండపాక పాపన్నదోర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో భూముల మార్కెట్ విలువ పెంపు.. ఫిబ్రవరి 1 నుంచి అమలు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 22..** ఆంధ్రప్రదేశ్ లో భూముల మార్కెట్ విలువను ప్రభుత్వం మరోసారి పెంచింది. ఈ సవరించిన విలువలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ ఈ మేరకు మెమో జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి భూముల మార్కెట్ విలువల పెంపు. ఈ పెంపుతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం ద్వారా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.13,150 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులచే మనసులో మాట క్యాలెండరు ఆవిష్కరణ



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 22..** పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులచే మనసులో మాట క్యాలెండరు ఆవిష్కరణ ఘనంగా జరిగింది.వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్, జనసేన పార్టీ జగ్గంపేట ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, బి ఎస్ పి జగ్గంపేట ఇంచార్జి జుత్తుక నాగేశ్వరరావు, మల్లేపల్లి గ్రామ సర్పంచ్ దొమ్మా శ్రీను,కాట్రావులపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి స్వామిని మణి భాస్కర్,ఎక్స్ పి ఏ సి ఎస్ ఉప్పలపాడు గ్రామ అధ్యక్షుడు పాము సూరిబాబు చేతులమీదుగా క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం సంచలన వార్తలు తమ దినపత్రిక లో వ్రాస్తూ ,ప్రజా పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీ సుకువెళ్తున్న మనసులో మాట యాజమాన్యానికి ఈ సందర్భంగా వారు శు భాకాంక్షలు తెలియజేశారు. మనసులో మాట పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.









# అయోధ్య బాలరాముడి రెండవ వార్షికోత్సవం

## - హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ భారీ ద్విచక్ర ర్యాలీ



**కిర్లంపూడి (మనసులోమాట) జనవరి 22..** కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి అయోధ్య బాల రాముడి రెండో వార్షికోత్సవం సందర్భంగా కిర్లంపూడి మండలం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ సోమవరం, కృష్ణవరం, బూరుగుపూడి, సోమరాయణం పేట, మీదుగా గోనేడ చేరుకుంది. అక్కడ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ర్యాలీకి స్వాగతం పలికి సంఘీభావం తెలియజేశారు. అనంతరం తామరాడ, వీరవరం మీదుగా కిర్లంపూడి మండలం సింహాద్రిపురం వరకు అన్ని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం ప్రతి హిందువు కల అని దానిని నరేంద్ర మోడీ నెరవేర్చడం జరిగిందని రామ మందిరం నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కిర్లంపూడి మండలం హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం అందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, యడాలి రాంబాబు, శరకణం రాజబాబు, భువనగిరి కాశీ విశ్వనాథం, కంటా కాశీ విశ్వనాథం, జ్యోతుల దుర్గాప్రసాద్, దొడ్డ అప్పారావు, ఏనుగుపల్లి జల బాబు, పెంటకోట సత్యనారాయణ, బుద్ధ వీర వెంకట సత్యనారాయణ, కిర్లంపూడి శ్రీ అయోధ్య బాల రామ్ సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే దాట్ల

# 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర

## - అడుగడుగునా నాయకులు ఘన స్వాగతం





**తాళ్లరేవు (మనసులో మాట) జనవరి 22:** ముమ్మిడివరం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు గురువారం పాదయాత్రగా వచ్చి మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారి మొక్కు తీర్చుకున్నారు. మురమళ్ల శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామివారి ఆలయంలో తెల్లవారుజామున 4 గంటలకు పూజలు నిర్వహించి పాదయాత్ర చేపట్టారు. మద్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆలయానికి చేరుకుని మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సుమారు 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసారు. పలు కూడళ్లలో కూటమి నాయకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. సుంకరపాలెం జంక్షన్ వద్ద మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు దూళిపూడి వెంకటరమణ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పలుచోట్ల మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నాయకులు గుత్తుల సాయి. చెల్లి వివేకానంద పాల్గొన్నారు.

# ఈనెల 28 నుంచి భీమేశ్వరస్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం



**రామచంద్రపురం (మనసులోమాట) జనవరి 22 :** పంచరామ క్షేత్రాలలో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న శైవ క్షేత్రం ద్రాక్షారామ మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవములు ఈనెల 28 నుంచి వచ్చేనెల 3 వరకు అంగరంగ వైభవం గా నిర్వహించనున్నట్లు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి అల్లూ వెంకటదుర్గాభవానీ వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో గురువారం స్వామివార్ల కల్యాణ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 28తేదీ రాత్రి రోహిణి నక్షత్ర యుక్త సింహాళగ్న మందు 10:17 నిలకు సుముహూర్తాన అమ్మవారి, స్వామివార్ల కల్యాణం నిర్వహించేందుకు పెద్దలు దైవజ్ఞులు నిర్ణయించారన్నారు. 30న సదస్యం 31న రథోత్సవం 1వ తేదీన త్రిశూల చక్ర స్నానములు 2న తెప్పోత్సవం 3నపుష్పోత్సవం కా ర్య క్ర మ ము లు నిర్వహించబడుతుందన్నారు. భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవానికి తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఆలయ అర్చకులు జుత్తిక శ్రీకాంత్ శర్మ, జుత్తుకు చిన్నా,కల్లేపల్లి శ్రీనివాస్ శర్మ,మద్దిరాల రాజకుమార్ శర్మ, కల్లేపల్లి గణేష్ శర్మ, ఆలయ బ్రహ్మగారు దేవులపల్లి ఫణి రామకృష్ణ వేద పండితులు సామంచి రామ జోగి రాజేశ్వర శాస్త్రి ఇంద్రకంటి రామారావు శర్మ వైదిక సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొనుట జరిగినది.

# తూర్పు కాపులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ జిఓ విడుదల చేసిన ప్రభుత్వం



**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 22..** తూర్పు కాపు కులస్తులు గత ఎనిమిది సంవత్సరాలుగా ఓ బి సి రిజర్వేషన్ కోసం పోరాటం చేయడం జరిగినది. తూర్పు కాపు కులస్తుల విజ్ఞప్తులు విన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్విని స్పందించి తూర్పు కాపు కులస్తులకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ కల్పించి విద్య ఉద్యోగాలలో తూర్పు కాపు నిరుద్యోగులు ఉన్నత స్థాయిలో ఉండాలని ఈడబ్ల్యుఎస్ జీవోను పాస్ చేయడం జరిగినది, నిరుద్యోగులైన తూర్పుకాపు లు మైగ్రేషన్ ద్వారా అంటే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుంచి మనం ఈ ప్రాంతాలకు వలస వచ్చినందు వలన అక్కడ నుంచి మైగ్రేషన్ తెచ్చుకున్న తరువాత ఇక్కడ ఎమ్ ఆర్ ఓ కి ఇస్తే ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ తక్షణమే మనకు ఇవ్వడం జరుగుతుంది, కనుక కలెక్టర్లు ఈ జీవోను సంబందిత ఎమ్ ఆర్ ఓ కార్యాలయా లకు సర్కులర్ లు పంపించడం జరిగింది కావున తూర్పు కాపు కులస్తుల అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరుకుంటున్నాము. ఏలేశ్వరం బాలాజీ చౌక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరోతు గాంధి, జొన్నాడ వీరబాబు, సామంతుల కిషోర్, మామిడి లలిత, కోరాడ కృష్ణ, పాంద్రంకి సత్తిబాబు, సామంతుల గోపి,శంఖని బాబ్జి, కిలారి రామచంద్ర రావు, గెద్ద రాము, లంక రాజు,సామంతుల సత్యనారాయణ, శిడగం బాలు, పాంద్రంకి రామకృష్ణ పాల్గొన్నారు .

# హలో యువత చలో విజయవాడ

## నిరుద్యోగ రణభేరిని జయప్రదం చేయండి

## వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి



**కాకినాడ (మనసులో మాట) జనవరి 22..** కాకినాడ జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జనవరి 30 తేది న చలో విజయవాడ నిరుద్యోగ సమస్యలపై నిరుద్యోగ రణభేరి ని జయప్రదం చేయాలని కోరుతూ కాకినాడ ఆర్టీవో ఆఫీస్ అవరణలో ఆవరణ లో వాల్ పోస్టర్ ను ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఆ ఉసే మరిచారని అన్నారు ప్రతి జనవరిలో జాబ్ కేలండర్ పేరుతో ప్రతి సంవత్సరం ఉద్యోగాలు నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు రెండు జనవరిలు వచ్చిన క్యాలెండర్లో డేటు మారుతున్న తప్ప ఉద్యోగాలు లేవని విమర్శించారు యువత భవిష్యత్తుతో చెలగాటా లు ఆడుతున్నారని మండిపడ్డారు కనీసం ఉద్యోగం లేక నెలకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని నమ్మించి నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మూడు లక్షల 50 వేలు పైగా ఉద్యోగాలు భర్తీ చేయాలని వెంటనే దాని నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు అలాగే కాంట్రాక్ట్ విధానాలను రద్దుచేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని అన్నారు అలాగే జనవరి 30 న విజయవాడలో జరిగే నిరుద్యోగ రణభేరిని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎం వీరబాబు. గోనెల నాగభూషణం. సిద్దు. బాలాజీ. దుర్గారావు. లోవ రాజు. సబీర్. కోటి. కృష్ణ. కోదండరావ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కూటమి నాయకులు

**తణుకు/ ఇరగవరం జనవరి 22 (మనసులో మాట)..** బుధవారం ఐతంపూడి లో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. తణుకు శాసనసభ్యులు రాధాకృష్ణ ని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దూషించటం బూతులు తిట్టడం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ జడ్పీటీసీ,టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు అన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్పంచ్ చేసే కక్ష సాధింపు చర్యల్ని ఖండించడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొంతుశ్రీనివాస్ చోడే సంజీవరావు వేంద్ర నాగ రాజేశ్వరరావు వేంద్ర జనార్ధన్ ముప్పిడి నరసింహమూర్తి చవాకుల సత్యనారాయణ దాయం పాలేశ్వరరావు తామరపల్లి రాజేష్, కునుకుజనార్ధన్ ఏలూరు వీర వెంకటేశ్వరరావు తానేటి సుబ్రహ్మణ్యం వీరవల్లి రామకృష్ణ బొక్కా రాంపండు గంధం నాగు తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలపై అవగాహన సదస్సు



**నిడదవోలు/ పెరవలి జనవరి22 (మనసులో మాట)..** పెరవలి మండలం నడుపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న నడుపల్లికోట గ్రామంలో 22 వ తేదీ అంగన్వాడీ కేంద్రములో ప్రతీ నెల నాల్గవ గురువారం సంచార చికిత్స కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ కె. హేమరాజు గ్రామంలో ప్రజలకు షుగర్, రక్తపోటు ఉన్నవారికి రక్త పరీక్షలు చేసి వారికీ మందులు అందజేశారు. సాధారణ రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. మరియు వైద్యాధికారి మరియు గ్రామ సర్పంచ్ మరియు తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ గ్రామంలో పారిశుధ్యం పనులను పరిశీలించి ప్రజలకు జ్వరాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో కానూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె. హేమరాజు , గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు ,మరియు తణుకు సి హెచ్ ఓ. కే. జయమణి తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ జి. వెంకటేశ్వర రావు, యమ్పిహెచ్ఈఓ.ఏ. రాజమోహన్,హెల్త్ సూపెర్వాయిజెర్ కె.వి.నాగేశ్వరావు మరియు గ్రామ వైద్య సిబ్బంది ఏ యన్ యమ్. యన్. జ్యోతి, యమ్ యల్ హెచ్ పి. సి. హెచ్. అంజు హెల్త్ అసిస్టెంట్ ఏ. ప్రేమ్ కుమార్ మరియు ఆశాలు పి. ఝాన్సీ రాణి, బి. కాంచన కుమారి, జి. సుజాత మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ స్కాలర్షిప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు ఉపకార వేతనాలు



**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 22..** ఏలేశ్వరం లోని ప్రతిభా స్కాలర్షిప్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ వారి చదువును ప్రోత్సహిస్తుంది. అమెరికాలో స్థిరపడిన చెక్కపల్లి రమేష్ ఆర్థిక సహాయంతో ఈ ట్రస్ట్ నిర్వహించబడుతుంది.ట్రస్ట్ చైర్మన్ వరుపుల తమ్మయ్య బాబు(చిట్టిబాబు) మాట్లాడుతూ ప్రతిభ గల పేద విద్యార్థులు చదువుకి ఆటంకం కలగకుండా సహాయం చేయడం కోసం ఈ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్.విజయబాబు,తాళ్లూరి గొల్లాజి హాజరయి మాట్లాడుతూ ఉపకార వేతనం అందుకున్న విద్యార్థులు భవిష్యత్తులో అభివృద్ధి చెందాక అవకాశం మేరకు మిగిలిన వారికి సహాయం చేయవలెనని పిలుపునిచ్చారు.ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ ఏడు మంది ఎంబిబిఎస్ విద్యార్థులకు 30 వేల చొప్పున 2,10,000 రూపాయలు,ఆరుగురు బీటెక్ విద్యార్థులకు 15 వేల చొప్పున 90,000 రూపాయలు,బిఎస్సి, బీకాం విద్యార్థులకు 4000 రూపాయలు ఉపకార వేతనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్స్ జోగిరాజు, మూర్తి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కారుమూరి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**తణుకు జనవరి 22 (మనసులో మాట)..** తణుకులో జరుగుచున్న జగన్ 2.0 క్రికెట్ టోర్నమెంట్ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుచున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం ముక్కమల & తణుకు మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్ లో ముక్కమల టీం విజయం సాధించడం జరిగినది వారికి వైఎస్ఆర్సిపి తణుకు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగం ఆనంద్ కుమార్ చేతుల మీదుగా మాన్ అఫ్ ది మ్యాచ్ ఇవ్వడం జరిగినది. వైఎస్ఆర్సిపి తణుకు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుమాల రాజేష్ కెప్టెన్ సతీష్ పాల్గొన్నారు.



### కాకినాడ లోని ఈవీఎంలుకు

## భద్రతకు చర్యలు..

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ (మనసులో మాట) జనవరి 22..** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.

గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును ఆయన తో పాటు రెవిన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోదాము పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ పరిశీలనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం

- మారాయిగూడెంలో ఫిబ్రవరి 3 నుండి సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం
- నాలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో జరిగే మహా జాతర






**ఎటపాక( మనసులో మాట), జనవరి 22:** ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని మారాయి గూడెం గ్రామంలో మినీ మేడారం గా పిలవబడే సమ్మక్క సారలమ్మ జాతర వచ్చేనెల ఫిబ్రవరి మూడవ తారీకు నుండి ఏడవ తారీఖు వరకు మహా జాతర జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, చత్తీస్గడ్, ఒరిస్సా నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో జరిగే ఈ జాతరకు భక్తులు లక్షలలో పాల్గొనే అవకాశం ఉండడంతో ఆలయ కమిటీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. మారాయిగూడెంలో జరిగే మహా జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ సమ్మక్క సారలమ్మ దేవరుబాలలు సోడే శాంతమ్మ, మడకం అచ్చమ్మ ప్రకటనలో తెలిపారు.

## ఆనంద్ నగర్ హైస్కూలుకు ఛాంబర్ ట్రస్టు వితరణ

### సీసీ కెమెరాలు, మెగాఫోన్, 20 కుర్చీలు ఆందజేత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** స్థానిక గౌతమీ ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆనంద్ నగర్ మున్సిపల్ హైస్కూలుకు విద్యా సామాగ్రి అందజేసింది. విద్యార్థుల విద్యా సౌలభ్యం నిమిత్తం రూ.53 వేల విలువ చేసే 8 సీసీ కెమెరాలు, ఒక మెగా ఫోను, 20 కుర్చీలను ట్రస్టు ఉపాధ్యక్షుడు యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ, గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, డైరెక్టర్లు లక్కోజు వీరభద్రరావు (లక్కోజీ), మండవిల్లి వెంకటరాజు (రాజా), సభ్యుడు శిఖాకొల్లి సీతారామాంజనేయులు చేతుల మీదుగా స్కూలు స్టాఫ్, సీహెచ్ వీవీ సత్యనారాయణ, పీ సుధాకర్ లకు అందజేశారు.

### రమణయ్యపేట జె అన్నవరం మధ్య ఉన్న ఆర్ అండ్ బి

# రహదారి నిర్మాణం చేస్తారా..

### ఆమరణ నిరాహార దీక్ష చేయమంటారా... - ప్రాణ త్యాగానికైనా సిద్ధం...

### ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోత తమ్మారావు





**ఏలేశ్వరం (మనసులో మాట) 22 జనవరి ..** 350 గ్రామాలకు రహదారి అయినా రమణయ్యపేట – జె. అన్నవరం మధ్య ఉన్న పది కిలోమీటర్ల రహదారిని వేయడానికి అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 28 కోట్ల 85 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రహదారి నిర్మాణానికి 8 కల్వట్లు పళ్ళు చోట్ల సిసి రోడ్లు అదేవిధంగా 12 మీటర్ల రహదారిని నిర్మించేందుకు ప్రభుత్వం హైదరాబాద్ కు చెందిన నాగార్జున ఇన్ఫ్రాస్ట్రక్చర్కు కాంట్రాక్టు మంజూరు చేయడం జరిగింది. 2023లో ప్రారంభించిన ఈ రహదారి కేవలం అటు ఇటు మేటిన్నర మేటన్నర బెరమలం తవ్వి వాటిని వారికి నచ్చిన మట్టితో నింపి కాంట్రాక్టర్ చేతులు దులుపుకొని అప్పట్లో సుమారు 22 లక్షల రూపాయలు డ్రా చేసుకున్నట్టుగా తెలిసింది. అనంతరం మరో ఏడాది పోయిన తర్వాత అక్కడక్కడ బెలూన్స్ నిర్మాణం మిగిలిపోయి ఉంటే దాన్ని చేయడం జరిగింది. తిరిగి 2024 సంవత్సరంలో కొంతమేర ఆ బెరముల నిర్మాణం చేపట్టి కాంట్రాక్టర్ వదిలేశాడు. మళ్లీ ఏం గుర్తొచ్చిందో ఏమిటో తెలీదు గానీ జె అన్నవరానికి రమణయ్యపేటకు మధ్య నున్న ప్రస్తుతం పోలవరం జిల్లా అడ్డతీగల మండలం గొంటివానిపాలెంలో ఆర్ అండ్ బి రహదారికి కొంతమేర అటు ఇటు మురికి కాలవల నిర్మాణం చేపట్టి మధ్యంతరంగా పనులు నిలిపివేశారు. ఆరు నెలల్లో 10 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాలి కానీ కాంట్రాక్ట్ తీసుకున్న అసలు కాంట్రాక్టు సబ్లిజికి ఇవ్వడంతో ఈ రహదారి పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. అక్కడికి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రమణయ్యపేట జె.అన్నవరం ఆర్ అండ్ బి రహదారిని పరిశీలింప చేసి కాంట్రాక్టర్ ని పిలిచి త్వరగా పూర్తి చేయవలసిందిగా సూచించడం జరిగింది.

ఈ నేపథ్యంలో సబ్ కాంట్రాక్టర్ తన ఐదు కోట్ల రూపాయలు ముందస్తుగా మంజూరు చేసి ఇస్తే పని పూర్తయిన వెంటనే మిగతా సొమ్మును బిల్ చేయాలని ఒప్పందం మీద ఆ సమ్మను డ్రా చేయించుకున్నారు. సొమ్ము డ్రా చేసుకున్న తర్వాత తనకు మొత్తం 14 కోట్ల రూపాయలు ప్రభుత్వ నుండి రావాల్సి ఉంది ఆసుమ్మును కూడా విత్ డ్రా చేస్తే తాను ఈ పనులు చేపడతానని చెప్పడంతో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఏం చెప్పాలో తెలియక ఏం చేయాలో కూడా తెలియక కాంట్రాక్టర్ పై చర్య తీసుకునేందుకు మూడు నోటీసులు ఇవ్వడం జరిగింది. అయినా దున్నపోతుపై వర్షపు నీరు పడ్డట్టుగా కాంట్రాక్టర్ మీ దిక్కున కాడ చెప్పుకోండి అంటూ మిగతా పనిని పూర్తి చేయకుండా చేతులు దులుపుకున్నాడు. ఇప్పుడు ఆ పనిని పూర్తి చేయాలంటే పూర్తిగా డబ్బులు డ్రా చేసి ఇవ్వాలి లేదా ఆ కాంట్రాక్ట్ చేయాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రికే సాధ్యమని స్థానిక నాయకులతోపాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే కూడా అక్కడక్కడ అన్నట్లుగా దాఖలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో రమణయ్యపేట జె అన్నవరం ఆర్ అండ్ బి రహదారికి మోక్షం కలిగే సూచనలు కనుచూపుమేరలో కనబడకపోవడమే కాక ఈ రహదారి పై వెళ్లే సుమారు 350 గ్రామాలకు చెందిన గిరిజన ప్రజలు గత సెప్టెంబర్ లో ఒకసారి ఆందోళన కార్యక్రమం చేపట్టగా అప్పటి రంపచోడవరం సబ్ కలెక్టర్ ఈ రహదారి నిర్మాణానికి ఒక నెల రోజుల లోగా వేసేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో లోతా తమ్మా రావు చేపట్టిన ఆందోళన ఆనాడు విరమించుకోవడం జరిగింది. అధికారులు ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతో తిరిగి జనవరి 22వ తేదీన తన నేపథ్యంలో గిరిజన సంఘాలతో కూడి గొంటివానుపాలెం లో వంట వార్పు ధర్నా రాస్తారోకో భారీ ఎత్తున నిర్వహిస్తామని జనవరి 18వ తేదీన లోతా తమ్మారావు పత్రిక ప్రకటన వెలువడించారు. గురువారం మరోసారి ఆందోళన చేపట్టే పరిస్థితి నెలకొంది. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా తమ్మారావు ఆధ్వర్యంలో జనవరి 22వ తేదీన ఆందోళన కార్యక్రమం చేపడతామని వెల్లడిచేసిన తరువాత కూటమి ప్రభుత్వం నాయకులు సిగ్గు లేకుండా పోలీస్ బందోబస్తుని బుధవారం రాత్రికి రాత్రే ఎక్కడకక్కడ పికెట్లను ఏర్పాటు చేసి ఆందోళన కారులను నిర్వరించేందుకు పూలుకుంది. ఈ రహదారి నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాన్ని ఉపగ్రహించేందుకు గిరిజన ప్రాంతాల నుండి యువకులు నాయకులు సర్పంచులు గొంటివానిపాలెం వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని ఆ ప్రాంతానికి చేరనివ్వకుండా వారిలో భయభ్రాంతాలకు గురి చేశారు. ఇదే పరిస్థితి గత ఐదు నెలల క్రితం లోతా రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న సుమారు 55 మంది యువకులపై అడ్డతీగల పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. గురువారం జరిగిన ఆందోళన కార్యక్రమానికి సుమారు ఒక 50 మంది లోతారామారావు నేతృత్వంలో బుధవారం రాత్రి ఈ రహదారికి సమీపంలో తుప్పల్లోనే డొంకల్లో నిద్రించి కడకి అనుకున్న ప్రాంతము కాకుండా రమణయ్యపేట అటవీ శాఖ చెక్ పోస్ట్ కి కొద్ది దూరంలో లోతా రామారావు తోపాటు రాజవొమ్మంగి జడ్పిటిసి వడుగుల ఆశా జ్యోతి కలిసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా చేసేందుకు ఇటు ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు తో పాటు ప్రతిపాద ఎస్సై లక్ష్మీకాంతం ఏ ఆర్ పోలీస్ వర్గాలు అటు అడ్డతీగల రాజువొమ్మంగి ప్రాంతాల నుండి జే.అన్నవరం గుంటువానిపాలెం తూర్పు లక్ష్మీపురం రమణయ్యపేట సి. రాయవరం గొంటివానిపాలెం ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద భారీ బందోబస్తుని ప్రభుత్వం ఏర్పాటు చేసి గిరిజనుల ఆందోళన గాలికి ఎగరవేసి వారిపై పోలీస్ కేసులను నమోదు చేసింది. ఎన్ని పోలీస్ కేసులు నమోదు చేసిన తమను ఎన్కౌంటర్ చేసిన రమణయ్యపేట గొంటివానిపాలెం జే అన్నవరం వరకు ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం జరిగేంత వరకు తాము ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ గిరిజనులు పడుతున్న బాధలను బాహ్య ప్రపంచానికి వెల్లడి చేస్తామని లోత రామారావు ఆశాజ్యోతి లు వెల్లడి చేశారు. వై రామవరం అడ్డతీగల ఏలేశ్వరం రాజవొమ్మంగి మండలాలకు చెందిన 350 లోతట్టు గిరిజన గ్రామాల ప్రజల ఆక్రందన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి పట్టలేదని వారు ప్రశ్నించారు. ఈ రహదారి నిర్మాణం అయ్యేంతవరకు తాము వామపక్షాలతో కూడి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూనే ఉంటామని అంతేకాక త్వరలో ఆమరణ నిరాహారదీక్ష కూడా ఉపక్రమిస్తామని లోతా రామారావు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఈ ఆర్ అండ్ బి రహదారి సుమారు 15 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉన్నతాధికారులకు అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారులకు కాకినాడ జిల్లా ఉన్నతాధికారులకు రంపచోడవరం ప్రభుత్వం ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారికి గాని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష గాని ప్రతిపాది ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గాని చీమకుట్టినట్లుగా కూడా లేదని వారు విమర్శించారు. తమ గిరిజన ప్రాంతాలకు చెందిన అనేక మహిళ గర్భవతులు ఈ రహదారి గుండానే ప్రయాణించే పరిస్థితుల్లో గర్భస్రావం జరిగి ఎంతోమంది చనిపోయారని, అలాగే అనేకమంది గిరిజన యువకులు ఈ రహదారిలో ఉన్న గుంతల వల్ల ప్రమాదాన్ని కి లోనై మృత్యువాత పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ పరిస్థితిని గమనించి వెంటనే ఈ రహదారి నిర్మాణానికి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# జలజీవన్ మిషన్ పనులు వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి..
- త్వరలో క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించడం జరుగుతుంది..
- డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశంలో ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్





**కాకినాడ (మనసులో మాట) జనవరి 22..** జిల్లాలో జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను గురువారం ఆదేశించారు.

కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాల్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ సంబంధిత కమిటీ సభ్యులతో కలసి సమావేశం నిర్వహించారు. జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనుల పురోగతి, స్వచ్ఛ భారత్ కింద చేపట్టిన మరిగుదొడ్ల నిర్మాణ పనుల ప్రగతిని, వాటర్ గ్రిడ్ కింద చేపట్టిన పనులపై ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి త్రాగునీరు అందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జలజీవన్, స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపట్టిన పనులను క్షేత్ర స్తాయిలో పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. త్వరలో తాను కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తి చేసిన పనులను, పురోగతిలో ఉన్న పనులను పరిశీలిస్తాన్నన్నారు. జిల్లాలో జలజీవన్ మిషన్ కింద రూ.498.59 కోట్లతో 1007 పనులు చేపట్టగా వాటిలో ఇంతవరకు 581 పనులు పూర్తయ్యాన్నారు. పురోగతిలో ఉన్న మిగిలిన 426 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో 20 మండలాల పరిధిలో 667 నివాసిత ప్రాంతాల్లో 2,02,084 గృహాలకు గాను ఇంతవరకు 1,12,858 గృహాలకు కుళాయి కనెక్షన్ లు అందించారని మిగిలినవి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో వాటర్ గ్రిడ్ కింద నాబార్డ్ నిధులు 1650 కోట్లతో త్రాగు నీటి సరఫరా ప్రాజెక్ట్ పనులు వివరాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఆయా మండలాల్లో వివిధ ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో చేపట్టిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులలో పురోగతి క న బ ర చా ల ని అ ధి కా ర ు ల కు సూచించారు.

ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎండి అబ్దుల్ మతీన్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్వామా పిడి ఎ వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, సమాచార పౌర సంబంధాల శాఖ ఇంచార్జి డీడీ ఆర్వీఎస్ రామచంద్ర రావు, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### పిఠాపురం శాఖా గ్రంథాలయానికి

## సొంత భవనం అవసరం

- గ్రంథాలయ సంస్థ చైర్మన్
- శాఖా గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 22:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు ఈశ్వర రాజు వర్మ గురువారం పిఠాపురం పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న పుస్తకాలు, వసతులపై ఆరా తీశారు. అనంతరం గ్రంథాలయ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతిరోజూ గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వస్తున్నారు, వారు ఏయే విభాగాలను ఎక్కువగా వినియోగించుకుంటున్నారు అనే అంశాలను గ్రంథపాలకుడు ఆర్. వెంకట రాముని అడిగి తెలుసుకున్నారు. పుస్తకాల అమరిక, రికార్డుల నిర్వహణ పట్ల చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వర రాజు వర్మ మాట్లాడుతూ.. పిఠాపురం గ్రంథాలయానికి సొంత భవనం నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం స్థల సేకరణ చేసేలా మున్సిపల్ అధికారులతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని పాఠశాలలకు సమీపంలోనే గ్రంథాలయం ఉన్నందున, విద్యార్థులందరూ దీనిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రేపాక వెంకట రాము, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

## స్పందించే హృదయం కలిగిన నేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### - డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**పల్నాడు, జనవరి 22,(మనసులో మాట):** కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి నరసరావుపేట నియోజకవర్గం కోటప్పకొండకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కోటప్పకొండ ఘాట్ రోడ్ కారులో పైకి వెళుతున్నప్పుడు పమిడిపాడు గ్రామానికి చెందిన అనిల్ సాయి అనే స్టూడెంట్ తిరుమల కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు పవన్ కళ్యాణ్ కి తను బాగా చదువుతానని నాకు లాప్టాప్ కావాలని అర్జీ ఇవ్వటం జరిగింది. ప్రారంభోత్సవం అనంతరం తిరిగి ప్రయాణంలో హెలికాప్టర్ ఫ్లయింగ్ లోనే ఆ అర్జీ ని పరిశీలించిన డిప్యూటీ సీఎం, వారి సిబ్బంది హెలికాప్టర్ నుండి ఆ యొక్క డీటెయిల్స్ ఎమ్మెల్యే దృష్టికి తెలియజేయడం జరిగింది. హెలికాప్టర్ మంగళగిరి క్యాంప్ ఆఫీసులో దిగేలోపే ఆ యొక్క స్టూడెంట్ కి శాసనసభ్యుల వారు ఫోన్ చేసి శాసనసభ్యుల వారి కార్యాలయానికి రామని చెప్పారు. వచ్చిన వెంటనే ఆ యొక్క స్టూడెంట్ కి లాప్టాప్ ని అందజేయడం జరిగింది. అనిల్ సాయి ఆనందాన్ని వ్యక్తపరుస్తూ నేను ఇచ్చిన ఒక అర్జీ వెంటనే స్పందించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నా కోరికను నెరవేర్చారని సంతోషాన్ని వ్యక్తపరిచాడు .గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనని విజయవంతం చేసిన పోలీసువారికి, అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. జనసేన వీర మహిళలు జనసేన నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బుచ్చిబాబు పాదయాత్ర



**ఐ. పోలవరం, (మనసులోమాట)డిసెంబర్ 22..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్, ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు పాదయాత్ర చేసారు.2024 ఎన్నికల ప్రచార సమయంలో తాను మట్లపాలెం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి మొక్కుకున్నానని, ఈమొక్కును తీర్చుకునేందుకు పాదయాత్ర చేసినట్లు ఆయన తెలిపారు. మురమళ్ల గ్రామంలోని భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర మట్లపాలెం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకూ కొనసాగింది.ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ.. ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తనను సుమారు 39 వేల ఓట్ల మెజారిటీతో తనను గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వేగంగా సాగుతున్నాయని చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, అంతర్జాతీయ సమ్మిట్ల ద్వారా పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉద్యోగావకాశాల కల్పనలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు భరోసా వంటి హామీలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం ఆర్థికంగా ముందుకు సాగుతోందన్నారు. ఎమ్మెల్సీగా ఉభయ గోదావరి జిల్లాల చరిత్రలో రికార్డు మెజారిటీ సాధించిన రాజశేఖర్ అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారని, తాను కూడా వీరేశ్వర స్వామి ఆశీస్సులతో మట్లపాలెం మహాలక్ష్మమ్మ ఆలయానికి చేరువవుతున్న సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు...



## నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావుకు వర్ధంతి వినూత్న నివాళి

**అనపర్తి (మనసులో మాట) జనవరి 22:** తూర్పుగోదావరి జిల్లా రంగంపేట కు చెందిన ప్రముఖ కళాకారుడు, దేవిన శ్రీనివాస్ అక్కినేనిపై తనకున్న అభిమానాన్ని, ఒక అద్భుతమైన కళాఖండం ద్వారా చాటుకున్నారు. కేవలం ఒక సబ్బు బిళ్ళ పై అక్కినేని నాగేశ్వరరావు ముఖచిత్రాన్ని అత్యంత నైపుణ్యంతో, చెక్కి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఏ ఎన్ ఆర్ చిరునవ్వును, ఆయన ముఖ వర్చస్సును సబ్బుపై తీర్చిదిద్దారు.

## 28న రాజమహేంద్రవరంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ పర్యటన

- ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఫిర్యాదుల స్వీకరణ
- మధ్యాహ్నం 2 గంటల నుంచి కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ఈ నెల 28న తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పర్యటించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణతో పాటు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. చట్టంలోని సెక్షన్12 ప్రకారం గత ఐదు సంవత్సరాలుగా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి అమలవుతున్న చట్టపరమైన నిబంధనలు, సంక్షేమ పథకాల అమలు స్థితిగతులపై కమిషన్ సమీక్ష చేయనుంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నివారణ) చట్టం1989, పౌర హక్కుల పరిరక్షణ చట్టం1955 అమలు, ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, రిజర్వేషన్ అమలు, పీజీఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదుల పరిష్కారం, కమిషన్‌కు ఏటీఆర్‌ల సమర్పణ, జిల్లాడివిజనల్ స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించనున్నారు. అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కలెక్టర్ కార్యాలయం (బొమ్మూరు)లో పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ఓఆర్, పీజీఆర్ఎస్, బ్యాక్‌లాగ్ ఖాళీలు, వివిధ శాఖల్లో అమలవుతున్న ఎస్సీ సంక్షేమ పథకాల పురోగతి వంటి అంశాలపై చర్చ జరగనుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మేఘా స్వరూప్ తెలిపారు. ఈ సమావేశానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టి, సంబంధిత రికార్డులు, గణాంకాలతో జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఆదేశించారు.

# నాసిరకం సామాగ్రి వాడటం వల్లనే ప్రమాదం

- నిర్మాణ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణా లోపం వల్ల ఒక నిండు ప్రాణం బలి
- ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి
- ధవళేశ్వరంలో కూలిన నిర్మాణ పనులను పరిశీలించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామంలోని సాయిబాబా గుడి పక్కన నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో బుధవారం చోటు చేసుకున్న ప్రమాదంపై మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ తీవ్రంగా స్పందించారు. గురువారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన కేతమళ్ళ వెంకటేష్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన మాట్లాడుతూ మురుగునీరు గోదావరిలోకి పంప్ చేయడానికి గానూ నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ బిల్డింగ్ రెండవ స్లాబ్ వేస్తుండగా ఆ స్లాబ్ యొక్క సపోర్టింగ్ జాకీలు ఫెయిల్ అయి, అందులో పని చేస్తున్న కార్మికులకు ముగ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయన్నారు. కేతమళ్ళ వెంకటేష్ అనే వ్యక్తి మృతి చెందాడన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్లనే ఒక నిండు ప్రాణం పోయిందన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, తగిన జాగ్రత్తలు పాటించకుండా నాసిరకం సామాగ్రితో నిర్మాణ పనులు చేపట్టడం వల్లనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండు చేశారు. మున్సిపల్ కమిషనర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, పరిస్థితిని పూర్తిగా అధ్యయనం చేసి తిరిగి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని చెల్లుబోయిన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్వీ శేఖర్, విప్పర్తి ఫణి కుమార్, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, పందిళ్ల భాను ప్రసాద్, షటర్ బాషా, హమీద్ బాషా, దేవులపల్లి సరిత రాణి,ముత్యాల పోసికుమార్, గూటం రాజు, మెండా రాజేష్, పసుపులేటి దేవి, చప్పిడి జ్యోతి, బొడ్డేటి శివాజీ, పేర్ల దుర్గ ప్రసాద్, దాసరి ధర్మ, ఏలూరి కుమార్, విప్పర్తి కుమార్, అడబాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మి ఇజ్రాయల్‌కు కూటమి నేతల ఘాటు హెచ్చరిక



**అమలాపురం(మనసులో మాట) జనవరి 22..** అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై, నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల కూటమి (దళిత జనసేన) నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఇజ్రాయల్ తన వైఖరి మార్చుకోకపోతే రాజకీయంగా భూస్థాపితం చేస్తామని, వీధుల్లో తిరగనివ్వకుండా ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇటువంటి అసత్య ప్రచారాలు చేయటం హేయమైన చర్య అన్నారు. ఎస్.యానాం బీచ్‌లో ఎమ్మెల్యే ఆనందరావు నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు 5 లక్షల మందికి పైగా హాజరై సక్సెస్ చేయడాన్ని ఇజ్రాయల్ జీర్ణించుకోలేకపోతున్నారని గత ప్రభుత్వం పర్యాటక రెస్టారెంట్లను ధ్వంసం చేస్తే, ఈ ప్రభుత్వం పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తోందని, ఇది చూసి వైసిపి నాయకులు ఓర్వలేకనే నిందలు వేస్తున్నారని నేతలు విమర్శించారు.

చల్లపల్లి - ఎస్.యానాం రైతులకు రోడ్లు వేయించి, ఆక్వా ఉత్పత్తుల రవాణాకు సౌకర్యం కల్పించిన ఘనత ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకే దక్కుతుందన్నారు.

నీ గతచరిత్ర అంతా 'బ్లాక్ మెయిల్ బ్రతుకేనని తిరుపతి లెటర్లు అమ్ముకున్నందుకు టీటీడీ అధికారులు ఎమ్మెల్సీ ఇజ్రాయల్‌కు అక్షింతలు వేసిన విషయాన్ని నేతలు గుర్తుచేశారు.

అల్లవరం మండలంలో కోడిపుంజులు పట్టుకుని తిరగడం, గుండాట బోర్డుల వద్ద డబ్బులు పోగొట్టుకోవడం, స్టేజీలపై రికార్డింగ్ డ్యాన్సులు వేయడం వంటి పనులు చేసిన వ్యక్తికి సంస్కృతి గురించి మాట్లాడే హక్కు లేదని నిలదీశారు.

దేవాలయ భూముల్లో కోడి పందాలు, జూదాలు ఆడించిన చరిత్ర ఇజ్రాయల్‌ది కాదా అని ప్రశ్నించారు. పోలీస్ అధికారులను 'బ్రోకర్లు అని సంబోధించడం ఇజ్రాయల్ దిగజారుడుతనానికి నిదర్శనమని, అసలైన బ్రోకర్ పనులు చేస్తూ ఎదిగింది ఆయనేనని మండిపడ్డారు.

దమ్ముంటే ఎమ్మెల్యే ఆనందరావు అవినీతిని నిరూపించు అని సవాల్ విసిరారు. అభివృద్ధి కోసం కష్టపడుతున్న అధికారులను టార్గెట్ చేయడం మానుకోవాలని, లేదంటే రోడ్ల మీద ప్రజల తిరిగనివ్వరిని హెచ్చరించారు. దేవాదాయ శాఖ భూమిలో కోడి పందాలు, గుండాటలు వద్దు అంటే టిడిపి మండల అధ్యక్షులు పై ఎస్ సి, ఎస్ టి కేసు పెట్టావు. నీ ప్రభుత్వం లో నీ మంత్రి అవినీతి పై విచారణ చేయిద్దాం. దళిత వాలంటీర్ జనుపల్లి దుర్గా ప్రసాద్ హత్య జరిగినప్పుడు కనీసం పట్టించుకోని వ్యక్తి వి నీవు ఇప్పుడు దళిత అధికారులపై విషం చిమ్మడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో లంకే భీమరాజు పలచోళ్ళ పద్మనాభం అయితా బత్తుల రాజశేఖర్.రేవు తిరుపతిరావు పలచోళ్ళ బుజ్జి పినిశెట్టి నరసింహారావు చిలుకూరి రాంబాబు సత్తి చిన్న .. కోటిపల్లి రాజు..మాగాపు శ్రీను పలచోళ్ళ రంగారావు చీకట్ల శ్రీను పలచోళ్ళ గోపి .. చీకట్ల ఏడుకొండలు..ఉండ్రు సామ్యూల్ మన్నె వాసు. అయితా బత్తుల ఏడుకొండలు అయితా బత్తుల రాధా ముత్తాబుత్తుల శ్రీను. పలచోళ్ల కృష్ణ.. కాంద్రేకుల ఏడుకొండలు. రాపాకు నాగేశ్వరరావు. సత్తి అన్నవరం.. తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు విజయ్ కుమార్ పర్యటన - మల్లం ఆర్బీకేను సందర్శించిన జేడీఏ.
- ఎరువుల నిల్వల పరిశీలన - అతిగా యూరియా వాడితే తెగుళ్ల ముప్పు





**పిఠాపురం,(మనసులో మాట) జనవరి 22:** మండలంలోని మల్లం రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకుడు ఎన్. విజయ్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్బీకేలోని యూరియా నిల్వలను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం ఎరువుల డీలర్లతో సమావేశమై, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు యూరియా విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు సాగు సూచనలు చేస్తూ.. పంటలపై యూరియాను మోతాదుకు మించి వాడటం వల్ల పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరుగుతుందని, దీనివల్ల పెట్టుబడి వ్యయం పెరిగి దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని ఆయన సూచించారు. అనంతరం పిఠాపురం జగ్గయ్య చెరువులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వ్యవసాయ శాఖ, ఆత్మ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థినులకు భూసార పరీక్షల ఆవశ్యకతపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పొలం నుంచి మట్టి నమూనాలను సేకరించే విధానం, భూసార పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలను అధికారుల బృందం ప్రత్యక్షంగా వివరించింది. అధికారులు రాయవరం గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు రైతులకు సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు పై అవగాహన కల్పించారు. అధిక దిగుబడులు సురక్షితమైన పంట విధానాలపై రైతులంతా అవగాహన కలిగి ఉండి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు స్వాతి, సామర్లకోట భూసార పరీక్షా కేంద్రం అధికారి పవిత్ర, మండల వ్యవసాయ అధికారి గంగాధర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఏఈఓ మూర్తి, రాయవరం జనసేన నాయకుడు కారపురెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహం పరిశీలించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీ లక్ష్మి స్థానిక కోటగుమ్మం వద్దగల ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని గురువారం సందర్శించారు. అక్కడి వసతులను పరిశీలించారు. పర్యవేక్షణ గృహంలో ఉన్న బాలురతో ఆమె మాట్లాడి వారి ఆరోగ్యం, విద్య, బాగోగుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలురకు ఆమె సూచనలు చేస్తూ వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువు కోవాలని హితవు పలికారు. క్రమశిక్షణ, సహనశీలత ప్రతి వ్యక్తికి అత్యంత ముఖ్యమైన లక్షణాలని, వాటిని అలవరుచుకుంటే జీవితంలో మంచి స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. అలాగే ఉచితంగా న్యాయ సహాయం పొందడం తమ హక్కు అని బాలురకు వివరించారు. పర్యవేక్షణ గృహంలో ఎలాంటి సమస్యలు ఉన్నా లేదా న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని సూచించారు.



## శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ విరాళం

**ఐ. పోలవరం మండలం, మహి న్యూస్, డిసెంబర్ 22..** మురమళ్ళ లో నిత్యకల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కి గురువారం భక్తురాలు విరాళం అందించారు. నెల్లూరు కి చెందిన ఆర్. బిందు మాధురి. 10 వేలు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందజేశారు. ఈసందర్భంగా దాత కు అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. దాతను చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి. సత్యనారాయణ అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారికారి తెలిపారు.

## యోనారావు కుటుంబాన్ని పరామర్శించిన వంగా గీత



**పిఠాపురం,( మనసులో మాట) జనవరి 22:** యు.కొత్తపల్లి మండలంలోని కోనపాపపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సూరాడ యోనారావు (వాండ్రావు) ఇటీవల అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వంగా గీతావిశ్వనాథ్ పేర్కొన్నారు. గురువారం కోనపాపపేటలో మరణించిన యోనారావు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను ఎల్లవేళలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే, యోనారావు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి చదువుల నిమిత్తం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని గీత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కారే సుధా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు అనాలా సుదర్శన్, నాయకులు కారే ఉదయ్ కిరణ్, కంబాల యాకోబు, ఉమ్మడి రాము, తిత్తి పామయ్య, పెనుమళ్ళ ఆనంద్ ప్రసాద్, భీమారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మనసులో మాట పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన వైసీపీ నాయకులు



**అనపర్తి (మనసులో మాట) జనవరి 22:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పై పత్రికలో ప్రత్యేక కథనాలు ఇస్తూ, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కారం చేసే విధంగా, వార్తలు అందించి ప్రజల మన్ననలు పొందిన పత్రిక " మనసులో మాట " పత్రిక, 2026 నూతన సంవత్సరం క్యాలెండర్, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు మాజీ శాసనసభ్యుడు తిప్పల గురుమూర్తి రెడ్డి, రాజమండ్రి, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు రాజానగరం మాజీ శాసనసభ్యుడు జక్కంపూడి రాజా, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్, మరియు వైసీపీ కార్యకర్తల నడుమ అనపర్తి వైసీపీ కార్యాలయంలో క్యాలెండర్ ను ఆ విష్కరించారు.

## 77వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 22..** కాకినాడ పోలీస్ పెరేడ్ మైదానంలో జరుగుతున్న 77వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను గురువారం సాయంత్రం డీఆర్వో వెంకటరావు.. కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్స్ ఏర్పాటు, బారికేడింగ్, వేదిక అలంకరణ, శకటాల తయారీ వంటి పనులను ఈ సందర్భంగా పరిశీలించి, సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి,పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న, సోమవారం జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సాధారణ ప్రజలు, ముఖ్య అతిథులుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో ఆయన వెంట కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి, డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాజులూరు మండలంలో

# అభివృద్ధి శంకుస్థాపనల హోరు

- రూ.1.79 కోట్లతో 13 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపన
- 19 నెలల్లో రూ.200 కోట్లతో నియోజవర్గం అభివృద్ధి చేశా - మరో రూ.130 కోట్లతో అభివృద్ధికి ప్రతిపాదనలు



**కాజులూరు (మనసులో మాట) జనవరి 22..** సమాజ అభివృద్ధి లక్ష్యంగా కూటమీ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాజులూరు మండలంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. పల్లె వెలుగు 2.0, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన రూ.1.79 కోట్ల భారీ నిధులతో 13 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం శంకుస్థాపన చేశారు.ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో మరోసారి నిరూపించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గడచిన 19 నెలల కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలో రూ. 200 కోట్లతో అభివృద్ధి చేశామని, రానున్న పుష్కరాలకు మరో 130 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి. పల్లెల్లో పటిష్టమైన రహదారులు ఉంటేనే రైతు, కార్మికుడు, సామాన్యుడు నేరుగా లాభపడతాడని అన్నారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాజులూరు మండలంలోని తనుకువాడలో రెండు రోడ్డు పనులకు రూ. 43 లక్షలు, శలపాక గ్రామంలో రోడ్డుకు రూ.10.5 లక్షలు, గొల్లపాలెంలోని రెండు పనులకు రూ.22.50 లక్షలు, ఆర్యవటవంలో మూడు పనులకు రూ. 50.05 లక్షలు, పెనుమళ్ళ లో 2 పనులకు గానూ రూ. 22 లక్షలు, తనుమళ్ళ లో రోడ్డు కి రూ. 11 లక్షలు ఆంద్రంగిలో రెండు రోడ్డు పనులకు రూ. 20.50 లక్షలు మొత్తంగా ఒక కోటి 79 లక్షల 60 వేలుతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని అన్ని రోడ్డులను సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిని తీసుకొస్తోందని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పడతాయని, రానున్న రోజుల్లో కాజులూరు మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి సుభాష్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కాజులూరు మండల టిడిపి అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, పంచాయతీ రాజ్ జె ఈ భవాని శంకర్, ఎన్ఆర్ఈజీఎస్ జేఈ రాజేంద్ర,

ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ స్వరూప, డిసీలు లకాని కృష్ణ చైతన్య , పేపకాయల నారాయణరావు సహకార సంఘాల అధ్యక్షులు పితాని సతీష్ , అంగర కృష్ణ, కూటమి పార్టీ నాయకులు రెడ్డి శేషారావు, మేడిశెట్టి పెద్ద , వి .వీరబ్రహ్మం , చందాల బాబి , నాయకులు , జడ్పిటిసి వి.వెంకట సుబ్బారావు సర్పంచులు నరాల సుబ్బరాజు , పోతు గనిరాజు , వి .సూర్యవతి పోతురాజు ప్రసన్న మౌనిక , పెద్దిరెడ్డి సుజాత, శివ కుమార్ , సూర్య ప్రకాష్ రావు, రవి ప్రసాద్,సుధారాణి, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే నెల 12 న దేశ వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె

- నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు
- మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసే వరకు దశల వారీ పోరాటం
- ఫిబ్రవరి 12 న సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వండి
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** బ్రిటీష్ కాలంలోనే కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, కార్మిక హక్కులను నేటి కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు తాటిపాక మధు తూర్పారబట్టారు. గురువారం ఉదయం సార్వత్రిక సమ్మె నోటీసును మున్సిపల్ అధికారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ కష్టపడి ప్రజాస్వామ్యాన్ని సాధించినా కార్మికులకు మాత్రం వాటి ఫలాలు అందటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మరల బానిస వ్యవస్థను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తూ బడా కార్పొరేట్ వ్యక్తులకు దాసోహం అయ్యే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని, ఇది రద్దు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పిలుపులో భాగంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని తాటిపాక మధు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా సార్లు సమ్మెలు జరిగినా మోదీకి ఏ మాత్రం చలనం కలగడం లేదని విమర్శించారు. మోదీకి బడా కార్పొరేట్ వ్యక్తుల ప్రయోజనాలు తప్ప కోట్లాది మంది కార్మికుల జీవితాలు ప్రమాదంలో పడుతున్నాయనే ఆలోచన లేకపోవడం శోచనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కల ముందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి, నేడు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు 60 సంవత్సరాలు నిండిన వెంటనే ఉద్యోగాలు పోతున్నాయని, వారి వారసులకు వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన కోరారు. ఉద్యోగం చేస్తూ అకాల మరణంతో మరణించిన కార్మిక కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని మధు డిమాండు చేశారు. వచ్చే నెల ఫిబ్రవరి 12న మున్సిపల్ కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, దీనికి సహకారంగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని మధు కోరారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనాల దుర్గమ్మ, అధికార బాడీ సభ్యులు బంగారు గిరి, గూడుపు గిరి, అల్లం బాలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బొక్కా రామచంద్రరావు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే గిడ్డి

**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 22..** అనారోగ్యంతో మృతి చెందిన సిరిపల్లి మాజీ సర్పంచ్ అయినవిల్లి మండల ఫిర్కాఅధ్యక్షుడు బొక్కా రామచంద్ర రావు అకాల మరణానికి చింతిస్తూ బుధవారం ఆయన పార్థవదేహానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పూలదండలు వేసి నివాళిలు అర్పించారు. గురువారం ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యేగి డ్డి సత్యనారాయణ రూ .10,000 ఆర్థిక సాయాన్ని స్థానిక కూటమి నాయకులు చేత వారి కుటుంబానికి అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వస్కా శ్యామ్ కుంచే చంద్రకాంతుడు వి గోవిందు విలిసి ఎంపిటిసి కుప్పాల రాంబాబు మాగం సర్పంచ్ కాశీ వీర వెంకట సత్యనారాయణ కొంకి వెంకట్రావు కుంచే నాని చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీకి ఎంపికైన ప్రవీణ్

- ఉత్తమ ప్రతిభ చూపిన సీఎంహెచ్ స్కూల్ విద్యార్థి - డీఈఓ దత్తత తీసుకున్న విద్యార్థి ప్రవీణ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** స్థానిక వంకాయల వారి వీధి లో గల సిటీ మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ విద్యార్థి కే శామ్యూల్ ప్రవీణ్ కాకినాడ లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్ తెలిపారు. తమ స్కూల్ నుండి 8వ తరగతి చదువుతున్న కే శామ్యూల్ ప్రవీణ్, 7వ తరగతి విద్యార్థి కుష్ భక్త్ వల్లి, 6వ తరగతి విద్యార్థి కావ్యశ్రీ లు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది జోనల్ కు ఎంపికయ్యారని, ప్రవీణ్ జోనల్ స్థాయి లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు. జోన్-2 ఆర్జేడీ జీ నాగమణి చేతుల మీదుగా తమ విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రవీణ్ ను డీఈఓ వాసుదేవరావు దత్తత తీసుకున్నారని, ప్రవీణ్ పాఠశాల స్థాయిలో సీఎంహెచ్ టైమ్స్ అనే ఇంగ్లీష్ మేగజైన్ ను రూపొందించాడని తెలిపారు. జోనల్ స్థాయి లో ఉత్తమ ప్రతిభ చూపిన ప్రవీణ్ ను, ప్రోత్సహించిన ఇంగ్లీష్ టీచర్ లు తేజ, ఇందిర, అనిత లను డీఈఓ కంది వాసుదేవరావు, అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ అభినందించారు.



## విద్యార్థుల ఉన్నతికి దాతలు

# ముందుకు రావాలి

- రెప్కో సీఎస్ఆర్ నిధులతో బర్మా కాలనీ ఆర్‌సీఎస్ పాఠశాలకు సౌకర్యాలు కల్పన
- నగరంలో వేగంగా అభివృద్ధి పనులు
- స్కూల్ స్టేజ్ నుంచి గుంతల నిర్మూలన వరకూ అభివృద్ధి
- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక 9వ డివిజన్ బర్మా కాలనీలోని ఆర్‌సీఎస్ మిల్స్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులు రూ.12 లక్షలతో సమకూర్చిన కంప్యూటర్లు, ప్రింటర్లు, టీవీలు, కుర్చీలతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ కళా వేదికను ఆయన విద్యార్థులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి బయలుదేరి జేఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కల ఉన్న ఎన్టీఆర్ పార్కుకు చేరుకుని అక్కడి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నగర పాలక సంస్థ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే జేఎన్ రోడ్డులో గుంతలు పూడుస్తున్న పనులను ఆయన టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకేసీ కళాశాల జంక్షన్ లో ట్రాఫిక్ కు ఇబ్బందిగా ఉన్న కప్పు సాసర్ ను ఏం చేయాలన్న దానిపై పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బర్మా కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ అవసరాల కోసం రెప్కో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎస్ఆర్ నిధుల కింద రూ.12 లక్షలతో అద్భుతమైన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ స్కూల్లో ఒక వేదిక నిర్మించి దానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరు నామకరణం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే స్కూల్ కు పెయింటింగ్, కంప్యూటర్లు, ప్రింటర్లు, నాలుగు టీవీలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, టేబుల్స్, కుర్చీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇవన్నీ అందించి పిల్లల అభ్యాసానికి ఉపయోగపడేలా చేశామన్నారు. ఇక నగరంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం రెండు-మూడు నెలల నుంచి చేపట్టిందన్నారు. ఏవీ అప్పారావు రోడ్డు పూర్తిగా మారిపోయిందని, అనేక ప్రాంతాల్లో గుంతలు పూర్తి చేసే పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు జేఎన్ రోడ్డులోనూ గుంతలు పూడ్చే కార్యక్రమం తీవ్రంగా జరుగుతోందని, ఏకేసీ కళాశాల వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటు చేయనున్నామని, అలాగే అదే ప్రాంతంలో ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న కప్పు సాసర్‌ను ఏం చేయాలన్న ఆలోచనలు చేస్తున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకించలేదని, కానీ సుందరీకరణ పేరుతో గత పాలకులు చేసిన పిచ్చి పనులను తాము ప్రజలకు సౌకర్యవంతంగా సరి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్టిస్తే రాబోయే తరాలకు ఆయన గొప్పతనం తెలుస్తుందన్నారు. గొప్ప చరిత్ర కలిగిన నగరంలో మహనీయుల విగ్రహాలు పెట్టడం మన అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేస్తుందని, నగరంలో జరుగుతున్న పనులన్నీ తమ ఆలోచనలు కాదని... ప్రజల ఆలోచనలు, అవసరాలు తగ్గట్టుగానే చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, నాయకులు కోసూరి చండీప్రియ, కంటిపూడి రాజేంద్రప్రసాద్, కొల్లి బుజ్జి, ముసిని బాబూరావు, ఉప్పులూరి జానకీ రామయ్య, విశ్వనాథ రాజు, దాస్యం ప్రసాద్, కందికొండ అనంత్, నగర పాలక సంస్థ అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను

- హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**అనపర్తి (మనసులో మాట) జనవరి 22:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో, స్వామి వివేకానంద జయంత్యుత్సవం2026 వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ అఖిలభారత సామాజిక సమరసత కళావిభాగం సంయోజకుడు అప్పల ప్రసాద్, రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద కాంశీయ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆర్ వి ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో హరియణా పూర్వ గవర్నర్, బండారు దత్తాత్రేయ, ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు కనకరాజు గురుస్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ చైర్మన్ వై. డి. రామారావు లకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం, అంభాత్రయ క్షేత్ర వ్యవస్థాపకుడు ఆదిత్య పరాశ శ్రీ స్వామీజీకి, స్వామి వివేకానంద ఎక్సలెన్సు అవార్డులను రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ అందజేశారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు ఒక్కొక్కరికి రూ.25వేలు నగదు, స్వామి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకాలు అన్నారు.

# సీతానగరంలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్

## - ఇండియన్ ఆయిల్, హిందుస్తాన్ పెట్రోలియం సంయుక్త లెవల్ - 3 ఆధ్వర్యంలో..
## - పైపు లైన్ భద్రత, అత్యవసర స్పందనపై.. విభాగాల సమన్వయంతో సాధన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్పీసీఎల్) సంయుక్త ఆధ్వర్యంలో, ఐఓసీఎల్ పారదీప్‌హైదరాబాద్ పైప్‌లైన్(పీహెచ్పీఎల్), హెచ్పీసీఎల్ విశాఖపట్నం, విజయవాడ, సికింద్రాబాద్ పైప్‌లైన్ల పరిధిలో, రాజమహేంద్రవరం యూనిట్ ఆధ్వర్యంలో లెవల్-3 ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఈడీఎంపీ) మాక్ డ్రిల్‌ను గురువారం విజయవంతంగా నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా మండల కేంద్రం సీతానగరం గ్రామ పరిధిలోని పీహెచ్పీఎల్ చైనేజ్ నెంబర్ 834.9 కి.మీ., హెచ్పీసీఎల్ చైనేజ్ నెంబర్. 200 కి.మీ. వద్ద ఈ మాక్ డ్రిల్‌ను గురువారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించారు. పైప్‌లైన్ భద్రత, అత్యవసర పరిస్థితులకు సిద్ధత, విభాగాల మధ్య సమన్వయం, ప్రజల భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ మాక్ డ్రిల్ ప్రధాన లక్ష్యమని ఆగ్నేయ ప్రాంత పైప్‌లైన్స్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ మిథున్ కుమార్ శీలం తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో జిల్లా యంత్రాంగం తో పాటు అత్యవసర స్పందన విభాగాల అధికారులు విస్తృతంగా పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా డీసీఐఎఫ్ కే కృష్ణమూర్తి, డీఎస్పీ (ఏఆర్) టీవీఆర్కే కుమార్, సీతానగరం మండల రెవెన్యూ అధికారి ఏ శ్రీనివాస్, కొరుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అగ్నిమాపక, వైద్య శాఖలు, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు పాల్గొన్నారు. ఆయిల్ పరిశ్రమల మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని ప్రదర్శిస్తూ హెచ్పీసీఎల్ ఇన్‌చార్జ్ పంకజ్ కుమార్ సిన్హా కూడా పాల్గొన్నారు. మాక్ డ్రిల్‌లో పైప్‌లైన్‌కు సంబంధించిన అత్యవసర పరిస్థితిని అనుకరిస్తూ సంఘటన గుర్తింపు, అత్యవసర సమాచార వ్యవస్థ అమలు, ప్రదేశం వేరుచేయడం, ప్రజల సురక్షిత తరలింపు, గాయపడిన వారికి వైద్య సహాయం, అగ్నిమాపక చర్యలు, విభాగాల మధ్య సమన్వయం వంటి కీలక అంశాలను ప్రదర్శించారు. దీని ద్వారా విపత్తు నిర్వహణలో సిద్ధత స్థాయి, స్పందన వేగం, అత్యవసర నిర్వహణ వ్యవస్థ సామర్థ్యాన్ని అంచనా వేశారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా లోపాలను గుర్తించి భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన అత్యవసర చర్యలు చేపట్టేందుకు ఇది ఉపయోగపడుతుందని మిథున్ కుమార్ శీలం తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన జిల్లా పరిపాలన, వివిధ శాఖలు, స్థానిక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇది పూర్తిగా సాధన (మాక్ డ్రిల్) కార్యక్రమమేనని, ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కాలేదని స్పష్టం చేశారు.

# రీసర్వే 2026 అమలుకు సవరించిన ఎస్ఓపీలపై ఓరియెంటేషన్ ట్రైనింగ్

## సీసీఎల్ఏ ఆదేశాల మేరకు రీ సర్వే ప్రక్రియకు కాల పరిమితితో కూడిన మార్గదర్శకాలు జారీ - డీఆర్వో సీతారామ మూర్తి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీసీఎల్ఏ ఆదేశాల మేరకు దాఖలా కలిగి ఉన్న ఎక్స్ టెంట్ వేరియేషన్, జాయింట్ ఎల్పీఎంల విభజనకు సంబంధించి సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని డీఆర్వో టీ సీతారామ మూర్తి తెలిపారు. దానికి అనుగుణంగా రీ సర్వే2026లో భాగంగా నాలుగో విడతకు ఎంపికైన గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసేందుకు సవరించిన వర్క్-ఫ్లో మరియు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)లు జారీ చేసినట్లు తెలిపారు. గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన ఒక రోజు ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్వో టీ సీతారామ మూర్తి హాజరై మాట్లాడారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, సర్వే సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం ద్వారా రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా అమలు చేయడం లక్ష్యమని అన్నారు. రీసర్వే మొత్తం 223 రోజులలో 140 పని దినాల్లో పూర్తిచేసి, తుది ఆర్ఓఆర్ లను సమయ పాలనతో ప్రచురించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రీ సర్వే విజయానికి కీలకమైన అంశం గ్రౌండ్ ట్రూథింగ్ సమయంలో సేకరించిన పాత్య, ప్రాదేశిక డేటాను వెబ్‌ల్యాండ్ 1.0తో సమర్థవంతంగా అనుసంధానం చేయడమేనని జిల్లా రెవెన్యూ అధికారి స్పష్టం చేశారు. అనవసర ఖాతాలు, తప్పు ఎంట్రీలను అదే దశలో గుర్తించి తొలగించడం ద్వారా భూ హక్కుల స్పష్టత సాధ్యమవుతుందన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు క్షేత్ర స్థాయిలో అన్ని స్థాయిలో ఉన్న డివిజన్ నుంచి గ్రామ స్థాయిలో ఉన్న అధికారులకి సిబ్బందికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ రీ సర్వేలో భాగంగా భూమి [illegible] అభ్యంతరాలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. పట్టా భూములన్నింటినీ తహశీల్దార్ స్థాయిలో ఖరారు చేసి, ప్రభుత్వ భూములను జాయింట్ కలెక్టర్ స్థాయికి పంపే విధానాన్ని అధికారులకు వివరించారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో భూమి స్వభావం, వర్గీకరణ, సర్వే నెంబర్, సబ్ డివిజన్ దిద్దుబాట్లకు ప్రత్యేక లాగిన్‌ల ద్వారా అదనపు ధృవీకరణ సౌకర్యాలు కల్పించబడ్డాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రికార్డుల సవరణలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. జిల్లా సర్వే అధికారి బీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ సవరించిన ఎస్ఓపీల ప్రకారం గ్రౌండ్ ట్రూథింగ్, మ్యాపింగ్, డేటా పోర్టింగ్ దశలను ఖచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. ప్రత్యేక ఎల్పీఎంలు సాధ్యం కాని ఉమ్మడి ఎల్పీఎం కేసుల్లో ప్రోరేటా ప్రాతిపదికన విస్తీర్ణ నమోదు విధానాన్ని వివరించారు. మాస్టర్ ట్రైనర్లుగా దేవరపల్లి తహసీల్దార్ ఏం శ్రీనివాసరావు, ఐఓఎస్ టీ వెంకటేశ్వర రావు ఈ శిక్షణా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రీసర్వే2026కు సంబంధించి సవరించిన ఎస్ఓపీలు, వర్క్-ఫ్లో, టైమ్‌లైన్‌లు, వెబ్‌ల్యాండ్ 2.0 , పీఓఎల్ఆర్ అప్లికేషన్‌లలో జరిగిన మార్పులపై ఫీల్డ్ స్థాయి అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అలాగే రీ సర్వేను సమయపాలనతో పూర్తి చేసి, అర్హులైన ప్రతి భూస్వామికి టైటిల్ డీడ్‌లు, పట్టాదార్ పాస్ బుక్‌లు జారీ చేయడంపై మాస్టర్ ట్రైనర్లు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్‌లపై కఠిన చర్యలు

## - పంచాయతీల్లో వారం రోజుల్లో గుర్తింపు, నోటీసులు జారీ - రుడా చైర్ పర్సన్ బొడ్డు వెంకట రమణ






**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** అనధికార లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రుడా చైర్‌పర్సన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తెలిపారు. బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో రుడా వైస్‌చైర్‌పర్సన్ వై మేఘ స్వరూప్ సూచనల మేరకు గురువారం రుడా కాన్ఫరెన్స్ హాల్‌లో రుడా పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (బీపీఎస్) అమలుపై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనధికార లే అవుట్‌లు, కట్టడాలపై అమలులో ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనధికార లే అవుట్‌ల వల్ల ప్రజలకు, సమాజానికి కలిగే నష్టాలు, డెవలప్‌మెంట్ ఛార్జీల రూపంలో పంచాయతీలు కోల్పోతున్న ఆదాయం, తద్వారా మౌలిక వసతుల కల్పనకు ఏర్పడుతున్న అడ్డంకులపై చైర్‌పర్సన్ వివరించారు. రాబోయే వారం రోజుల్లో ప్రతి పంచాయతీ పరిధిలోని అన్ని అనధికార లే అవుట్‌లను గుర్తించి, ఏపీ ఎంఆర్‌యుడీఏ చట్టం89 ప్రకారం ప్రొవిజనల్ ఆర్డర్, కన్ఫర్మేషన్ ఆర్డర్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సరిహద్దు రాళ్లు తొలగించడం, అనధికార రోడ్లను తొలగించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డులు, ముఖ్య ప్రదేశాల్లో అనధికార లేఅవుట్ వివరాలు ప్రదర్శించడం వంటి చర్యలు తప్పని సరిగా చేపట్టాలని సూచించారు. అమలు తీరును ప్రత్యేక బృందాలతో తనిఖీ చేసి, నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. లేఅవుట్ డెవలపర్లు, ప్రజలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో చేపట్టిన చర్యలపై వివరాలు వెల్లడించారు. రుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఇప్పటికే గుర్తించిన అనధికార లే అవుట్‌ల వివరాలు తెలియజేస్తూ తదుపరి కార్యాచరణ ప్రణాళికను వివరించారు. సర్వే నెంబర్ల ఎఫ్ఎంబీలు, అడంగల్ కాపీలు, రఫ్ స్కెచ్‌లు, రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లు సమర్పించి రుడా కార్యాలయం ద్వారా రెగ్యులరైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. అనధికార లేఅవుట్‌లలోని రోడ్లను స్వాధీనం చేసుకోరాదని, అక్కడ భవన నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని స్పష్టం చేశారు. రుడా ప్లానింగ్ ఆఫీసర్ నార్కెడిమిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బిల్డింగ్ ప్లాన్ రిజిస్టర్, అనధికార కట్టడాల రిజిస్టర్, అనధికార లేఅవుట్ రిజిస్టర్‌ల నిర్వహణపై వివరించారు. పంచాయతీల్లో నిర్మాణ అనుమతులు 'పీఆర్ఐఎస్' యాప్ ద్వారా మాత్రమే జారీ చేయాలని సూచించారు. ఆర్డీడీటీపీ జీ సుబ్బారావు మాట్లాడుతూ ఏపీ ఎంఆర్‌యుడిఏ చట్టంపై పంచాయతీ కార్యదర్శులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రుడా మార్గదర్శకాలను పాటిస్తూ ఆర్థిక ప్రతిపత్తి పెంపుతో పాటు అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రుడా సెక్రెటరీ ఎంవీఆర్ సాయి బాబా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ ప్రశాంత్‌తో పాటు ఇతర ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



వసతి గృహాలలో వసతులు మెరుగుపరచడం కోసం

# ప్రత్యేక చర్యలు

## ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాలన్నీ నిరంతరం సక్రమంగా పనిచేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అదే విధంగా సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతులు కల్పన, ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ ఆదేశించినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతిలోని ఏపీ సచివాలయం నుంచి సీసీ టీవీలు, పౌర సేవలు, సంక్షేమ వసతి గృహాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని తెలిపారు. ఈ సమావేశంలో నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా సీసీ టీవీలను రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ తో అనుసంధానించి నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయాలని, విద్యుత్తు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అలాగే సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ టీవీలను కూడా పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలని ప్రధాన కార్యదర్శి సూచించినట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని, ఇందులో భాగంగా పోలీసు, మున్సిపల్ శాఖ లతో సమన్వయం చేసుకుంటున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలియజేశారు. నేరాలు తగ్గుదల, ప్రజల భద్రత నేపథ్యంగా జిల్లాలో సీసీ టీవీలు సక్రమంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో జిల్లా అధికారులకు, అలాగే ఎంపీడీఓలకు ఆయా సంక్షేమ వసతి గృహాలను మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అందుతున్న వసతులపై సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు, వార్డెన్లు చొరవ చూపాలని స్పష్టం చేసినట్లు తెలిపారు.

అనపర్తి బీసీ సంక్షేమ వసతి గృహానికి శుద్ధమైన త్రాగునీరు అందించే అంశంపై రాష్ట్ర అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సంతృప్తి స్థాయి పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటామని వై మేఘా స్వరూప్ వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్ నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, సీపీఓ ఎల్ అప్పలకొండ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎండీ ఘయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలపై 'రోడ్డు భద్రతా సెస్' అమలు

## - ఈ నెల 13 నుంచి కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌కు వర్తింపు
## - జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 22:** ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను చట్టం, 1963ను సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 13.01.2026న "ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను (సవరణ) ఆర్డినెన్స్2026" ను జారీ చేసినట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్డినెన్స్ వెంటనే జనవరి 13 నుంచి అమలులోకి వచ్చిందని, తూర్పు గోదావరి జిల్లా వాహన వినియోగదారులకు ఈ సందర్భంగా తెలియ చేయడం జరుగుతోందని వెల్లడించారు. రహదారి భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ప్రజా విధాన ప్రాధాన్యతగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రహదారి ప్రమాదాలు, మరణాలు, గాయాలకు ఇంజనీరింగ్ లోపాలు, నాసిరకం రహదారి నిర్మాణాలు, భద్రతా మౌలిక వసతుల కొరత, సరిపోని రహదారి సంకేతాలు వంటి అంశాలు కారణమని తెలిపారు. వీటిని పరిష్కరించేందుకు నిరంతర రహదారి నిర్వహణ, ప్రమాదకర ప్రాంతాల అభివృద్ధి, భద్రతా మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక ఆర్థిక వనరులు అవసరమని వివరించారు. భారత ప్రభుత్వం మోటారు వాహనాలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో వాహన ధరలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో నామ మాత్రపు అదనపు పన్ను విధించినా వాహనదారులపై పెద్ద భారం ఉండదని ప్రభుత్వం భావించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను చట్టం, 1963లో సెక్షన్ 3-సీని చేర్చి 'రోడ్డు భద్రతా సెస్'ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ రోడ్డు భద్రతా సెస్ అనేది జీవితకాల పన్ను చెల్లించాల్సిన మోటారు వాహనాలపై రిజిస్ట్రేషన్ సమయంలో వసూలు చేయబడుతుందని ఆర్ సురేష్ తెలియజేశారు. ఈ మొత్తాన్ని రహదారి భద్రతా చర్యల అమలుకు వినియోగిస్తామని తెలిపారు. పదవ షెడ్యూల్‌లో పేర్కొన్న రేట్ల ప్రకారం ఈ సెస్ విధించ బడుతుందన్నారు. రోడ్డు భద్రతా సెస్ వర్తింపు వివరాలు తెలియ చేస్తూ మోటార్ సైకిళ్లు, మోటార్ కార్లు, మోటార్ క్యాబ్‌లు 3000 కిలోల కంటే తక్కువ బరువున్న 4 చక్రాల గూడ్స్ వాహనాలు నిర్మాణ సామగ్రి వాహనాలు జీవిత పన్ను వర్తించే ఇతర వాహనాలపై, వాహనాలపై చెల్లించాల్సిన జీవిత పన్నులో 10 శాతం రోడ్డు భద్రతా సెస్ గా వసూలు చేయబడుతుందని తెలిపారు. ఈ సెస్ జనవరి 13 నుంచి అమల్లోకి వచ్చినట్లు, ఆ తేదీ లేదా తదుపరి తేదీల నుంచి వాహన డీలర్ల వద్ద కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకు, అలాగే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన వాహనాలకు వర్తిస్తుందని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ స్పష్టం చేశారు.

# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

శుక్రవారం 23 జనవరి 2026



## మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన, పరిటాల రవీంద్రా వర్ధంతి వేడుకలు విజయవంతం చేయండి

**- టిడిపి నాయకులు**



**ధర్మవరం జనవరి 22 (మనసులో మాట)..** మానవ వనరుల, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు, స్వర్గీయ పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరీలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎర్రగుంటలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ వేడుకలు శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకలకు పట్టణ మండలము నుంచి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలతో పాటు పలు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి వెంకటాపురం మనకు వెళ్లి పరిటాల ఘాటుకు మన నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. పరిటాల రవీంద్ర ఉమ్మడి జిల్లాలో టిడిపి బలోపేతానికి ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్ అధ్యక్షులు పరిశీలి సుధాకర్, పోతుకుంట లక్ష్మన్న, నాయకులు సంధ రాఘవ, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, చింతపులుసు పెద్దన్న, చట్టా లక్ష్మీనారాయణ, జి. శీన, కేశగాల శ్రీనివాసులు, మేకల రామాంజనేయులు, టైలర్ గోపాల్, వరదరాజులు, మార్కెట్ రహీం, డిష్ యు లచ్చి, తిరుపాలు, చిన్నూరు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



KVQA

Certificate of Registration

(Quality Management System)

KVQA CERTIFICATION SERVICES PVT. LTD.

This is to certify that the Quality Management System of

RISHI VIDYALAYA

N.S. GATE ROAD, OPP: TIDCO HOUSES, DHARMAVARAM, SRI SATHYA SAI (D), ANDHRA PRADESH– 515 671, INDIA.

has been found to comply with the requirements of

ISO 9001:2015

This Certificate is valid for the following Product and service range

PROVIDING EDUCATIONAL SERVICES FROM LOWER KINDERGARTEN TO GRADE-7.

Certificate No.: KDACQ202601074

Issued by Authorised Signatory KVQA

IAF

elaci

CB-QMS-045

## రిషి విద్యాలయాకి అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు ప్రతిష్ఠాత్మక ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్

**- పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి**

**ధర్మవరం జనవరి 22 (మనసులో మాట)** పట్టణంలోని రిషి విద్యాలయం పాఠశాలకు నాణ్యతా ప్రమాణాల పరంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 9001:2015 (క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టం) ధృవీకరణ పత్రం లభించింది. కె.వి క్యూఏ సర్టిఫికేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన సమగ్ర తనిఖీల అనంతరం, కిండర్ గార్డెన్ నుంచి 7వ తరగతి వరకు అందిస్తున్న విద్యా సేవలు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించి ఈ ధృవీకరణను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ, "విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విలువల ఆధారిత బోధన అందించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. సి ఏ ఓ రవీంద్ర ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ మా బృందం కృషికి నిదర్శనం" అని తెలిపారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులందరికీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఏ ఓ.రంగా రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమాణాలతో విద్యా సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి , రిషి బృందం హర్షం వ్యక్తం చేశారు.

## సమాచార హక్కు వెబ్సైట్లు ప్రారంభించిన కలెక్టర్ శ్యాంప్రసాద్



**ధర్మవరం జనవరి 22 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన సమాచార హక్కు అవగాహన కమిటీ వ్యవస్థాపకులు హబీబ్ రహిమాన్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా వెబ్సైట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వెబ్సైటు ప్రారంభం కావడం అసోసియేషన్ సేవలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. ఈ వెబ్సైటు ప్రధానంగా ప్రజలకు, ఆర్.టి.ఐ కార్యకర్తలకు, ప్రజా సమాచార అధికారులకు మరింత ఉపయోగపడుతుందని తెలిపారు. సమాచార హక్కు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 25న రథసప్తమి మహోత్సవ వేడుకలను విజయవంతం చేయండి..

**- ఆలయ అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు**

**ధర్మవరం జనవరి 22 (మనసులో మాట)..** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈనెల 25వ తేదీన రథసప్తమి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అడ హక్కు కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకే రోజున ఏడు వాహనములలో స్వామి వారు పట్టణ పురివీధులలో ఊరేగుతారని తెలిపారు. ఇందులో భాగంగా సూర్యప్రభ, శేష, గరుడ, హనుమత్, కల్ప వృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనములలో స్వామి వారు ఊరేగుతారని తెలిపారు. అంతేకాకుండా ప్రతి వాహనానికి ఉభయ దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్య అతిథులుగా ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కావున భక్తతురు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని తెలిపారు.

# అవినీతికి కేరాఫ్ ధర్మవరం మెప్మా కార్యాలయం

### స్వయం సహాయక సంఘాల నుంచి ఆర్పీలు, సి ఓ లు భారీ స్థాయిలో పర్సంటేజీలు వసూలు

### ప్రతి లోన్ కు కమిషన్లు - గ్రూపుగా దోపిడీ



**ధర్మవరం జనవరి 22. (మనసులో మాట)..** రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వాలంబన కోసం ఏర్పాటుచేసిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ధర్మవరం మెప్మా కార్యాలయం మారిందని చెప్పవచ్చు. అధికార పార్టీ నాయకులను అడ్డుపెట్టుకొని నకిలీ గ్రూపులను సృష్టించి గ్రూపుగా ఆర్పీలు సి ఓ లు లేని పొదుపు సంఘాలను ఉన్నట్లుగా చిత్రీకరించి తీవ్రస్థాయిలో అవినీతి అక్రమాలకు తెరలేపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నకలీల వ్యవహారంలో మెప్మాధికారుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ గ్రూపులు ఏర్పాటు చేసి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం రిసోర్స్ పర్సన్ వల్ల మాత్రమే కాదు ఆర్పీలతో పాటు మెప్మాలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది పాత్ర లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వరు. రుణాలు తీసుకోవాలంటే ఆర్పీలతోపాటు మెప్మ లో పనిచేస్తున్న అధికారులు సంతకాలు తప్పనిసరి, మామూలుగా బ్యాంకు లింకేజీలు అర్హత కలిగిన సంఘ సభ్యుల కు మాత్రమే రుణాలను రిసోర్స్ పర్సన్లు ఆన్లైన్ యాప్ లో లాగిన్ చేసిన తర్వాత లోన్ రిక్వెస్ట్ చేస్తారు. అయితే లోన్ ప్రతి సంఘం 10 లక్షల నుంచి సంఘం అర్హతను బట్టి బ్యాంకు రుణాలు అందిస్తుంది. బ్యాంక్ అధికారుల రుణాలను అప్రూవల్ ఇచ్చిన తర్వాత ప్రాజెక్ట్ డైరెక్టర్ లాగిన్ కు వస్తాయి సంఘాల సంఘం తీర్మాన పత్రం, బ్యాంకు లోన్ అప్లికేషన్ ఫారం, నిశితంగా పరిశీలించిన తర్వాత బ్యాంకు రుణం మంజూరు చేస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆర్థికంగా వృద్ధి లోకి తీసుకురావాలన్న మంచి ఉద్దేశంతో పని చేస్తుంటే ఆర్పీలు సివోలు బ్యాంక్ అధికారులు సంఘాల నుంచి ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారన్నది ఆరోపణలు వినిపిస్తున్న యి.

**లక్షకు వెయ్యి కమీషన్..** మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక స్వాలంబనతో పాటు ఆర్థికంగా వృద్ధి చెందడానికి పది మందితో కూడిన సంఘం ఏర్పడుతుంది. బ్యాంకు నుండి రుణం తీసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం అందుకు ప్రత్యక్షంగా దోహదపడుతోంది. సంఘ సభ్యులు పనిచేస్తున్న పనితీరును బట్టి వారి ఆర్థిక విధానాలను బట్టి బ్యాంకు రుణాలను అందిస్తుంది. అయితే ముందుగా సంఘం యొక్క సభ్యులను ఆర్పి లాగిన్ లో చేసిన తర్వాత, కమ్యూనిటీ ఆర్గనైజర్ దానిని ఓకే చేస్తారు. అటు తరువాత పిడి లాగిన్ కు వెళుతుంది. అక్కడి నుండి బ్యాంకు లాగిన్ కు రావడంతోనే ఆ సంఘం యొక్క సభ్యులు యొక్క పనితీరును బట్టి బ్యాంకు వారికి ఎంత రుణం ఇవ్వాలో అంత మంజూరు చేస్తుంది. అయితే బ్యాంకు రుణం మంజూరు చేసిన తర్వాత ఆర్పీలు ఒక గ్రూపుకు 4 నుంచి 5వేలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సంతకం చేయాలంటే 5000 రూపాయలు కచ్చితంగా ఆ సంఘం నుంచి మెప్మా ఆర్పి లకు కమ్యూనిటీ ఆర్గనైజర్ లకు ఇచ్చుకోవాల్సిందే. ఇదేమిటని ప్రశ్నిస్తే ఆ మహిళ స్వయం సహాయక సంఘాలకు రోజుల తరబడి మెప్మా అధికారుల చుట్టూ తిరగాల్సిందే, రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆర్థిక స్వాలంబన కోసం చేస్తున్న ప్రయత్నం ఆర్పీలు సిఓల వల్ల ప్రజల్లో ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. మహిళా ఆర్థిక స్వలంబన అటు ఉంచితే తమ ఆర్థిక ప్రగతిని మాత్రం ఆర్పీలు సి ఓ లు పరుగులెట్టిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న ఆర్పీలు కమ్యూనిటీ ఆర్గనైజర్లు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళు_న్న ఆర్పీలు కమ్యూనిటీ ఆర్గనైజర్ల దోపిడీ వల్ల ప్రభుత్వం లక్ష్యం నీరుగారిపోతోందని చెప్పవచ్చు. ప్రభుత్వ లక్ష్యాన్ని అదునుగా చేసుకున్న మెప్మా అధికారులు తమ వక్రబుద్ధి వల్ల స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు అందవలసిన రుణాలు ఆలస్యం చేయిస్తూ కమిషన్లు గడిస్తున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఇకపోతే అధికార పార్టీ నిలో పనిచేస్తున్న కొంతమంది నాయకులు , నాయకులు అండతో అధికారులను భయపెట్టి తమ భార్యలను ఆర్పీలుగా చేర్చి, స్వయం సహాయక సంఘాల నుంచి అందిన కాడికి దోచుకున్నట్లు తెలుస్తోంది. ఇదేమిటని ప్రశ్నిస్తే పర్సెంటేజీలు ఇవ్వకపోతే ఏ కార్యాలయంలో కూడా పని జరగదని పని జరగాలంటే నాయకులు మాకు చెప్పిన పని పర్సెంటేజీలు తీసుకొని పనిచేయాల్సిందని బహిరంగంగా చెబుతున్నారనీ చెప్పినట్లు తెలుస్తోంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు అనడంలో సందేహం లేదు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం కూడా పూర్తిగా విఫలమవుతున్నట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సంఘాల నుంచి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు తరలింపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు కానీ జిల్లా కలెక్టర్ గారి విఫలమవుతున్నారని మహిళా సంఘాల మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ధర్మవరం మెప్మా కార్యాలయంలో అవినీతిక్రమాలకు పాల్పడుతున్న సివోలు పట్ల తగు చర్యలు తీసుకోవాలని మహిళలు పోతున్నారు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు కదిలిన నీటిపారుదల అధికారులు



**ధర్మవరం జనవరి 22 (మనసులో మాట)..** సాగు నీటి దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి విడుదలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, కూడేరు మండలాల్లోని మొత్తం 42 చెరువులకు నీరు అందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా చివరి చెరువుకు ముందుగా నీరు చేరేలా, మొదటి చెరువులకు అనంతరం విడుదల చేయాలన్న స్పష్టమైన సూచనలు చేశారు. పీఏబీఆర్ వద్ద నుంచి సుమారు 114 కిలోమీటర్ల మేర నీరు ప్రవహిస్తే తప్ప చివరి చెరువుకు చేరదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి విడుదలను జాగ్రత్తగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. కాలువకు ఎక్కడా గండ్లు వేయకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అలాగే నీటి చౌర్యం జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ వెంట పోలీసుల ద్వారా గస్తీ నిర్వహించడంతో పాటు, కాలువ నిర్వహణను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులను ముందుగానే నింపడం ప్రథమ ధ్యేయంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ అంశాలపై అనంతపురం జిల్లా కలెక్టర్, అనంతపురం జిల్లా ఎస్పీ, ఎస్ఈ హెచ్చెల్సీ, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి విస్తృతంగా చర్చించారు. నీటి వనరుల అందుబాటు, పంపిణీ విధానం, కాలువ నిర్వహణ, భద్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నీటిపారుదల అధికారులు పీఏబీఆర్ కుడికాలువ వెంట పరిశీలనలు చేపట్టి పీఏబీఆర్ డ్యాం వరకు క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించారు. ఈ పరిశీలనలో ఎస్ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాధాకృష్ణ, ఏ.ఈ శివ శంకర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, నీటిపారుదల శాఖ అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, డీ.చెర్లోపల్లి నారాయణస్వామి, వెంకటేష్ చౌదరి, వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

# టి వడ్డూరు గ్రామంలో సమస్యలు - వీధిలైట్లు




**పలమనేరు జనవరి 22( మనసులో మాట):** టి వడ్డూరు గ్రామంలో దాదాపు 300 నివాసాలు కు పైగా జీవిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు, ఎక్కడ చూసినా చెత్త ఉండటం, నివాసాల ముందర ఒక గుంతను ఏర్పాటు చేసుకొని ఆ గుంతలోకి ఆ కుటుంబ సభ్యులు నీటిని వదులుకోవడం జరుగుతుంది. కానీ కాలవలో నిర్మాణం లేకపోవడం వలన అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్రామంలో అక్కడక్కడ వెలగకపోవడంతో పాముల బెడద ఉందని గ్రామంలో నివసిస్తున్న ప్రజలు తెలియజేశారు. అదేవిధంగా ఒక వీధిలో త్రాగునీటి సమస్య ఉందని వారు తెలిపారు. తాము మరో వీధికి వెళ్లి అక్కడ నుండి నీటిని బిందెలతో తీసుకు వస్తున్నామని మహిళలు వాపోయారు. ఏది ఏమైనాప్పటికీ ఆ గ్రామంలో పూర్తిగా చెత్తాచెదారం ఎక్కడ చూసినా దర్శనమిస్తుంది. సాయంకాలం అవుతే దోమల బెడద విపరీతంగా ఉందని ప్రజలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇంకుడు గుంతల లో ఉన్న నీరు ఎక్కడ కు వెళ్లకుండా ఉండడం వలన దోమలు ఎక్కువగా ప్రబలి గ్రామంలోని ప్రజలకు కొట్టడం వలన ఈ వాతావరణం దృష్ట్యా దగ్గు,జలుబు, జ్వరాలు, వస్తున్నాయని తెలిపారు. సంబంధిత పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు టి వడ్డూరు ఆ గ్రామం లో వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ సంబంధిత అధికారులు కూడా ఆ గ్రామానికి వెళ్లి ప్రజల సమస్యలు ఏవి ఉన్నాయో అడిగి తెలుసుకుని వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉంటుందని ప్రజలు అధికారులకు తమ గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలందరూ తెలియజేసినప్పుడే ఇలాంటి సమస్యలు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. లేనిపక్షంలో అధికారులు గ్రామంలోకి అలా వెళ్లి ఇలా వెళ్ళిపోతే ఎక్కడి సమస్యలు అక్కడే పుట్టగొడుగుల్లా ఉంటాయని ప్రజలు వాపోతున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీటన్నిటికీ సంబంధిత ఎంపీడీవో కు ఫోన్ ద్వారా గాని, వినతి పత్రం ద్వారా గాని తెలియజేయాలి. అదేవిధంగా మండల సర్వసభ్య సమావేశం జరిగినప్పుడు గ్రామంలో ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి ప్రజలు తెలియజేయాలి. అప్పుడే వారి సమస్యలకు పరిష్కార మార్గం సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో భాస్కర్ ను వివరణ కోరగా టీ వడ్డూరు గ్రామంలో గొడవల కారణంగా నీటి సమస్య ఉందన్నారు. వీధిలైట్లు కొన్ని ఏర్పాటు చేశాము కొన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కాలువల నిర్మాణానికి నిధులు లేవన్నారు.



## పలమనేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్ కు సన్మానం

**పలమనేరు జనవరి 22( మనసులో మాట) :** బలిజ అభ్యుదయ సేవా సంఘం 15వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు పి జె సి కళ్యాణ మండపం నందు జరిగే సమావేశానికి బలిజ అభ్యుదయ సేవా సంఘం ప్రెసిడెంట్ రూపేష్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ డైరెక్టర్ కోటి వీరిఆధ్వర్యంలో పలమనేరు సబ్ డివిజన్ డి.ఎస్.పి డేగల ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందించి శాలువా కప్పి కార్యక్రమానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పుష్పాల వెంకటేశ్వర్లు, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**పలమనేరు జనవరి 22( మనసులో మాట)..** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం మహాసముద్రం టోల్ ప్లాజా నుండి నింగిలి టోల్ ప్లాజా వరకు ఎన్ హెచ్ –69 2026 రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వినియోగదారులు ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైదేహి హాస్పిటల్ వారి సహకారంతో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరం నందు జనరల్ చెకప్, చెవి ముక్కు గొంతు, కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వారికి అనుభవజ్ఞులైన వైద్యులుకంటి పరీక్షలు నిర్వహించారు. లోకేష్, శ్రీ రెడ్డి, టోల్ ప్లాజా మేనేజర్ చైతన్య, ఐ అండ్ ఎం మేనేజర్ కిరణ్ కుమార్, సేఫ్టీ మేనేజర్ రవికుమార్, కారిడార్ మేనేజర్ గిరిబాబు, రూట్ ఆఫీసర్ పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కు పి పి ఎస్ సభ్యులు ఆహ్వానం



**పలమనేరు జనవరి 22 ( మనసులో మాట):** ఈనెల 25వ తేదీ ఆదివారం ఎన్జీవో హోం నందు జరిగే పలమనేరు పరిరక్షణ సమితి యానివర్సరీ డే సందర్భంగా రాష్ట్ర కాపు నాయకుడు, అన్నదాన ధర్మకర్త డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాదకు పి పి ఎస్ ప్రెసిడెంట్ నరసింహులు, సెక్రటరీ నారాయణ, పీపీఎస్ సభ్యులు అందరూ కలిసి డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ కార్యాలయానికి వెళ్లి తాము నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని వారు గురువారం సాయంకాలం ఆహ్వాన పత్రికను ఆయనకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేయు వారందరికీ భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చైతన్య మోహన్, పొన్ముడి, శ్రీపురం సీతారామయ్య పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతాం..

**- నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్**



**ధర్మవరం జనవరి 22 (మనసులో మాట)** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తాము పోరాడుతామని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డిపో అధ్యక్షులు గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోనల్ కమిటీ పిలుపుమేరకు జోన్వ్యాప్తంగా ఉన్న సమస్యలపై కడప డిపి టి వో మొండి వైఖరికి నిరసనగా గత 66 రోజులుగా కడప నందు నిరాహార దీక్షలు జరుగుతున్నాయని, వారికి మద్దతుగా ధర్మవరం డిపో ఆవరణమునందు దీక్షలను కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈ దీక్షలో డ్రైవర్లు బి. గోపాల్, బత్తి నన్నా, ఎం, గోపాల్, ఏం. కదిరప్ప, కండక్టర్లు ఎం రమణప్ప బి ఆథోన్ (కోచ్ బిల్డర్), బి.గోపాల్, ఎం మంజునాథ్, టి. శేషు దీక్షలో పాల్గొనడం జరిగిందని వీరందరికీ మా మద్దతును ప్రకటించడం జరిగిందన్నారు. ప్రమోషన్ ప్రక్రియ వేగవంతం కావాలని, ఉద్యోగ భద్రత 1/19 ను వెంటనే అమలు చేయాలని, ఆర్టీసీ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఇయర్స్, స్పెషల్ గ్రేడ్లను నిరుపదలు చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలిపారు. జోనల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్లను వారు తెలిపారు. ఈ నిరాహార దీక్షలకు జోనల్ వైస్ ప్రెసిడెంట్ నాగ శేఖర్, ఏఎస్. రావు, రీజినల్ చైర్మన్ ముత్యాలప్ప పాల్గొనడం జరిగిందన్నారు.

# స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్

## సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో గవర్నర్



**హైదరాబాద్,జనవరి 22:** ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటలు కేవలం మెడల్స్ కోసమే కాదని.. దేశ ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చూపేందుకు స్పోర్ట్స్ ఒక శక్తిమంతమైన మార్గమని గవర్నర్ వివరించారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంగా మారిందని, యోగాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధాని మోదీ పాలసీలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో ఆయన నాయకత్వ సామర్థ్యం అద్భుతమైనదని కొనియాడారు జిష్ణుదేవ్ వర్మ. ఈశాన్య రాష్ట్రాల నుంచి అన్ని మెడల్స్ వస్తాయని ఊహించలేదని, త్రిపుర నుంచి ఒలింపిక్స్‌కు పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ మంత్రి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు ఇంత స్థాయిలో పాల్గొనడం సంతోషకరమని గవర్నర్ అభివర్ణించారు. క్రీడలు ప్రజలకు ఎన్నో నేర్పుతాయన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం వేసే ముందడుగు అని.. 'స్వస్థ్ భారత్, శ్రేష్ఠ భారత్'కు ఇది తొలి అడుగు అని గవర్నర్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుబడి, కొనుగోళ్లలో తెలంగాణ రికార్డు

- 25 ఏళ్లలో ఇదే అత్యధిక స్థాయి ▪ దేశ చరిత్రలో ఆల్‌టైమ్ హై
- 14.20 లక్షల రైతులకు రూ.18,532.98 కోట్ల చెల్లింపు
- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్, జనవరి 22:** తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా, ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలులో దేశ చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డు నమోదు చేసుకుందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక స్థాయి అని ఆయన స్పష్టం చేశారు. 2025ఉ26 రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాల శాఖ రూపొందించిన ప్రణాళికలపై గురువారం బేగంపేట ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అమలు చేసిన రైతు అనుకూల విధానాల ఫలితంగానే ధాన్యం దిగుబడి, కొనుగోళ్లలో చారిత్రక రికార్డు సాధ్యమైందని పేర్కొన్నారు.పౌర సరఫరాల, నీటిపారుదల, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేయడం, తెలంగాణ రైతాంగం సంపూర్ణ భాగస్వామ్యమే ఈ విజయానికి కారణమని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కిందని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రం ఇంత భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. 2020-21లో నమోదైన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమిస్తూ, తాజా ఖరీఫ్ సీజన్‌లో 71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలో కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్న రకాలకు తొలిసారిగా అందించిన బోనస్‌ను కలిపి మొత్తం రూ.18,532.98 కోట్లను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించినట్లు మంత్రి వెల్లడించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ సిబ్బంది పనితీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), ప్రజాపంపిణీ వ్యవస్థకు సరఫరా చేయడంతో పాటు, తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని విదేశీ ఎగుమతులకు ప్రత్యేక విధి విధానాలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు రైతులకు ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ధాన్యం కొనుగోళ్ల ద్వారా ప్రతి ఏడాది సుమారు రూ.38 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడం కూడా ఒక అరుదైన రికార్డేనని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, అంటే రాష్ట్ర జనాభాలో దాదాపు 85 శాతం మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం ఉచితంగా అందిస్తున్నామని, ఇందుకు సంవత్సరానికి రూ.13,650 కోట్లు ఖర్చు అవుతోందని వెల్లడించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో నాణ్యత లోపాలు, బ్లాక్ మార్కెట్ అక్రమాలను అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. పెరుగుతున్న ఉత్పత్తికి అనుగుణంగా ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని మిల్లింగ్ పరిశ్రమకు ప్రోత్సాహక విధానాలు త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్



## యూపీసీ వోల్ట్‌తో తెలంగాణ ప్రభుత్వ ఒప్పందం

రూ.5 వేల కోట్ల పెట్టుబడులు ▪ సుమారు 4వేల మందికి ఉపాధి

**హైదరాబాద్, జనవరి 22:** దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని ఆకర్షించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ సందర్భంగా యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్లతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్ప డింది. రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ను యూపీసీ వోల్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ను కూడా సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3,000 మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డేటా సెంటర్ కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. నెట్-జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్‌లో కీలక భాగమని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా పాల్గొన్నారు.

# వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీతో సీఎం రేవంత్ భేటీ

## 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాలపై విస్తృత చర్చ

## హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సుకు విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 22:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరల్డ్ ఎకనమిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలు, 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్', 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్పై సీఎం వివరించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జనవరిలో దావోస్‌లో జరిగే సదస్సులో తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలోఅప్ సమావేశం ఎంతో ఉపయోగకరమని ఆయన వివరించారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీ4ఐఆర్ (సెంటర్‌ఫర్‌ది ఫోర్త్ ఇండస్ట్రియల్‌రివ్యాల్యూషన్) నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్తో కూడా సీఎం భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమలకు ఉన్న అవకాశాలు, అనుకూల విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను ప్రపంచానికి పరిచయం చేయాలన్న ఆలోచనను సీఎం పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలోఅప్ ఫోరం నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ఇలాంటి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ, సమీప భవిష్యత్తులో దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఎండీ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' నిర్వహిస్తున్నారని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి చూపుతోందని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లోని విభిన్న అంశాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ విజన్‌లో భాగస్వామ్యం పంచుకుంటామని, రాష్ట్ర ఆర్థిక వృద్ధి ప్రయాణంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం కలిసి వస్తుందన్న సంకేతాలు ఇచ్చారు. హైదరాబాదులో ప్రతిభావంతమైన మానవ వనరులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సీఎం ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్, క్రీడలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఆసియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై కూడా చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరం భారతదేశంలో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ ఇదేనని, ఇది ఆదర్శ మోడల్‌గా గుర్తింపు సాధించిందని సీఎం గుర్తు చేశారు. పరిశ్రమల అభివృద్ధిలో ఉత్తమ పద్ధతులపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం చేస్తున్న పరిశోధనల సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వంతో పంచుకుంటామని జెరెమీ జర్గెన్స్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు జోన్ల అభివృద్ధి నమూనా, ఆర్థిక వృద్ధి వ్యూహం, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా, దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.

# కేటీఆర్‌కు సిట్ నోటీసులు

## నేడు జూబ్లీహిల్స్‌పీఎస్‌లో విచారణ

**హైదరాబాద్,జనవరి 22:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# గ్రూప్-1పై తీర్పు వాయిదా

**హైదరాబాద్,జనవరి 22:** గ్రూప్-1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

# సినిమాలకు గద్దర్ అవార్డులు

## ఫిబ్రవరి 3లోగా దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 22:** 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిలిమ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిలిమ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిమ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్టు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు 'ఉత్తమ సామాజిక సందేశ చిత్రం' అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయణరెడ్డి అవార్డులను అందజేయనున్నామన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# అటెన్షన్ డైవర్షన్ స్కీమ్

## కేటీఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం

**హైదరాబాద్, జనవరి 22:** కెటిఆర్‌కు సిట్ నోటీసులపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఇదంతా కేవలం డైవర్షన్ స్కీమ్ అంటూ విమర్శలు గుప్పించారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పలేక .. నిన్న నాకు, ఇవాళ కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు వెంట పడుతూనే ఉంటామన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా సీఎం ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. బామ్మర్ది బాగోతం బయటపెట్టడంతో ఈ నోటీసులు ఇస్తున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం నుంచి సడీచప్పుడు లేకుండా ఇప్పుడే నోటీసులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు కాంగ్రెస్ సర్కారు నాటకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు ఇవి. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రజల కర్మానికి వదిలేసి దావోస్, అమెరికా పర్యటన పెట్టుకున్నారు. సర్కారు డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని న్యాయస్థానాలు తేల్చి చెప్పినా.. కాంగ్రెస్ ప్రభుత్వం మొగలి రేకులు సీరియల్ నడిపిస్తోంది. రేవంత్‌రెడ్డి విదేశాల్లో విహరిస్తూ అక్కడి నుంచి వచ్చే వరకు ఈ సీరియల్ నడిచేలా ఎ÷-లాన్ చేసినట్లు అనిపిస్తోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖల వెన్ను విరిచారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం అని నిరంజన్‌రెడ్డి అన్నారు. రెండేళ్ల క్రితం నమోదైన కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ నేత సోమా భరత్ విమర్శించారు. 'నోటీసు ఇచ్చి .. విచారణకు వచ్చేందుకు కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వలేదు. రెండ్రోజుల క్రితం మరో సీనియర్‌నేత హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారు. కేవలం ప్రశ్నిస్తున్న పార్టీ లక్ష్యంగానే నోటీసులు ఇస్తున్నారు. సిట్ ఎందుకు వేశారో కూడా తెలియదు. ఒక పద్ధతి లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ అక్రమాలను బయటపెడుతుంటే నోటీసులు ఇస్తున్నారు. విచారణకు కేటీఆర్‌తో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరాం. సాక్షిగా విచారణ చేసినప్పుడు న్యాయవాదిని అనుమతించబోమని ఏసీపీ చెప్పారని భరత్ తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

## పట్టుబడ్డ 270మందికి జైలు శిక్ష



**హైదరాబాద్,జనవరి 22:** 2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్‌లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

# గోద్రేజ్ ఛైర్మన్‌తో మంత్రుల భేటీ

## ఫ్యూచర్ సిటీలో హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చ

## హైదరాబాద్ సందర్శించాలని కోరి శ్రీధర్ బాబు



**దావోస్,జనవరి 22:** ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రేజ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు(ఏఐ) వినియోగం, హైదరాబాద్‌లో ఉన్న గోద్రేజ్ క్రీమ్‌లైన్ డెయిరీ ప్లాంట్‌ను రూ.150 కోట్ల పెట్టుబడితో విస్తరించే అవకాశాలపై చర్చించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నివాస ప్రాంతంలో భారీ గృహ నిర్మాణాల ప్రాజెక్టులు చేపట్టే అంశంపై మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో మౌలిక వసతులు ముఖ్యంగా స్కూళ్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వానికీ, సంస్థకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. నాదిర్ గోద్రేజ్‌ను హైదరాబాద్‌కు రావాలని శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.

# కాలిబాట నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాక

- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు, జనవరి 22:** మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 2 వందల 51 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.

# 27న బ్యాంక్ ఉద్యోగ సంఘాల సమ్మె

## ఐదురోజుల పని విధానానికి డిమాండ్




**హైదరాబాద్, జనవరి 22:** దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలుహెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ), జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(జిఐసి) వంటి సంస్థలలో కొనసాగుతున్న విధంగా తమకు 5 రోజులను అమలు చేయాలని గత 15 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి రోజు 42 నిమిషాలు అధికంగా పనిచేస్తామని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ సెక్టార్(ఃజీనీతినిణ ఃాఃఇబినీస)లో పనిచేస్తున్న వారు సామాజిక జీవితానికి దూరం అవుతున్నందున ఈ విధానాన్ని అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పని దినాలను తప్పనిసరిగా అమలు చేయాలని గత ఏడాది మార్చి 24, 25 తేదీలలో రెండు రోజుల సమ్మెకు పిలుపునివ్వడంతో అమలు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆంజనేయ ప్రసాద్ గుర్తు చేశారు. 9 నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఖాతాదారులు సైతం తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించుకునేందుకు జరుగుతున్న సమ్మెకు మద్దతు పలకాలని ఆంజనేయ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. 2024 మార్చిలో వేతన సవరణ సెటిల్‌మెంట్ సమయంలో మిగతా రెండు శనివారాలు కూడా సెలవు ఇచ్చేందుకు ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ (ఐబీఏ), యూఎఫ్‌బీయూ మధ్య అంగీకారం కుదిరింది. తాజాగా ప్రకటించిన ఈ సమ్మె కార్యరూపం దాలిస్తే.. ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలపై వరుసగా మూడు రోజుల పాటు ప్రభావం పడనుంది. జనవరి 25, 26 తేదీల్లో బ్యాంకులకు సెలవులు. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులు ఆదివారాలతో పాటు రెండవ, నాలుగో శనివారాలు సెలవు పొందుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

## బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది

## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క హామీ



**కొమురం భీం, జనవరి 22:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంధ్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పని లో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

# ఏఐ ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన

## ఏఐ అకాడమీకి పియర్సన్ సహకారం

## యువతకు శిక్షణ అందించాలన్న సిఎం

**దావోస్, జనవరి 22:** దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ కు అంతర్జాతీయ స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదు-ర్చుకుంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఏ ఐ అకాడమీకి పియర్సన్ సహకారం అందించనుంది. ఏ ఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఏ ఐ శిక్షణ అందించి భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎంఓయూ కుదుర్చుకున్న బృందాన్ని ఆయన అభినందించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏ ఐ సిటీ నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని ప్రముఖ టెక్ కంపెనీలు ఉన్నాయని, ప్రతిభ, మౌలిక సదు-పాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఐటీ, పరిశ్రమలు) సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పియర్సన్‌తో కలిసి ఉన్నత నైపుణ్యాల కలిగిన మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టు త్వరితగతిన అమలుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జార్జ్‌టౌన్ యూనివర్సిటీకి చెందిన ఏ ఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య రంగంలో ఏ ఐ ఆధారిత పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అనువర్తిత పరిశోధనలకు ఇది దోహదపడనుంది. అలాగే దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ తో కుదిరిన ఎంఓయూ ద్వారా స్టార్టప్‌ల అభివృద్ధికి అవకాశాలు అన్వేషించనున్నారు. రెండు దేశాల మార్కెట్లు, ఎకోసిస్టమ్‌లపై అవగాహన కల్పించడంతో పాటు, అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించ నున్నారు.

# క్షయ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

- నాసర్ పురాలో 'టీబీ ముక్త్ భారత్'
- 45 మందికి నిర్ధారణ పరీక్షలు
- పూర్తిగా నయమయ్యే వ్యాధే: జిల్లా వైద్య అధికారి డాక్టర్ ధనరాజ్



**సిద్దిపేట, జనవరి 22 (మనసులో మాట)**

క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'టీబీ ముక్త్ భారత్' కార్యక్రమాన్ని నాసర్ పురా పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ధనరాజ్, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుమేహంతో బాధపడుతూ క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న 45 మందికి ఎక్స్‌రే, తెమడ పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన నివారణ చర్యలు, జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చడమే ప్రభుత్వంతో పాటు వైద్య శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగిలో క్షయ లక్షణాలు ఉన్నాయా లేదా గుర్తించాలని, లక్షణాలు ఉన్నవారికి వెంటనే తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే 'డాట్స్' పద్ధతి ద్వారా చికిత్స ప్రారంభించాలని వైద్య సిబ్బందికి సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు కూడా నివారణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని స్పష్టం చేశారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెమడ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని ప్రజలను కోరారు. క్షయ ఛాంపియన్ల (వ్యాధి నుంచి కోలుకున్నవారు) అనుభవాలను ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో వినియోగించి ప్రజల్లో భయం తొలగించాలని, క్షయ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ, అభిమానంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్షయ వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధేనని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ నిర్మలారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ రాజు, డాక్టర్ మనోహర్, ఆరోగ్య సిబ్బంది మల్లయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం సర్పంచుల ఫోరమ్ ఏకగ్రీవం

- అధ్యక్షుడిగా పేరం శ్రీనివాస్ ఎన్నిక
- కొలువుదీరిన నూతన కార్యవర్గం
- నిధుల సాధన కోసమే పోరాటం



**జన్నారం, జనవరి 22 (మనసులో మాట)**

జన్నారం మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జన్నారం మండల సర్పంచుల ఫోరమ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సర్పంచుల అత్యవసర సమావేశంలో అందరూ ఏకతాటిపైకి వచ్చి, ఫోరమ్ అధ్యక్షుడిగా పేరం శ్రీనివాస్ పేరును ఖరారు చేశారు. విభేదాలకు తావులేకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ సర్పంచులందరూ ఏకాభిప్రాయానికి రావడం విశేషం. మండలంలోని పంచాయతీల గళాన్ని వినిపించేందుకు, సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన టీమ్‌ను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా పేరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వాసాల నరేష్, ఉపాధ్యక్షులుగా నూతి రామయ్య, జిల్లపెల్లి గోపాల్, సుతారి సుమలత, సంయుక్త కార్యదర్శిగా రామటేంకి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీల మనుగడకు నిధులే ప్రాణాధారమని, పంచాయతీల పెండింగ్ బిల్లులు, అభివృద్ధి నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా మండలంలోని అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ టీమ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నిక ప్రక్రియ ముగిసిన అనంతరం జన్నారంలో కోలాహలం నెలకొంది. పేరం శ్రీనివాస్, నూతన కార్యవర్గ సభ్యులను స్థానిక నేతలు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని, కొత్త కమిటీకి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. శ్రీనివాస్ నాయకత్వంలో మండలం మరింత పురోగతి సాధిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కన్నుల పండువగా సీతారామ కళ్యాణం



- అయోధ్య బాలరాముడి ప్రతిష్ట సందర్భంగా వేడుక
- సిద్దిపేటలో ఘనంగా నిర్వహణ
- హాజరైన మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు

**సిద్దిపేట, జనవరి 22 (మనసులో మాట)**

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట జరిగి మూడవ సంవత్సరం నడుస్తున్న సందర్భంగా గురువారం సిద్దిపేటలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక శివం కాంప్లెక్స్, సుభాష్ రోడ్ ప్రాంతంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు 39వ వార్డు కౌన్సిలర్ బోనగిరి దీప్తి నాగరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాముడి ఆదర్శాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణీయమని పేర్కొన్నారు. పట్టణం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గరిపల్లి లక్ష్మీనాదం, గోపిశెట్టి శరభయ్య, అంబడిపల్లి మల్లికార్జున్, ఇల్లందు రవీందర్ తదితరులు పాల్గొని సేవలందించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా ముగిసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది బీజేపీ జెండా

- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బీబీ పాటిల్
- బిచ్కుంద చైర్మన్ పీఠం దక్కించుకోవాలి
- ఎన్నికల సన్నాహక సమావేశంలో నేతల పిలుపు



**జుక్కల్, జనవరి 22 (మనసులో మాట):**

బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు శెట్పల్లి విష్ణు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ తరపున బిచ్కుంద మున్సిపాలిటీ ఇంచార్జిగా మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, కామారెడ్డి జిల్లా ఇంచార్జి విక్రం రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బిచ్కుంద మున్సిపాలిటీ కార్యాలయంపై కాషాయ జెండా ఎగురవేయాలని, కచ్చితంగా చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి కార్యకర్తలందరూ కలిసిమెలిసి పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార, కిష్టారెడ్డి, జాదవ్ పండరి, మంచి సిద్ధం సెట్, ముత్యం పిరాజి, గాండ్ల భాస్కర్, సురేష్, ఆర్తి, గీతంజలి తదితరులు పాల్గొన్నారు.

# దంత వైద్య సేవలకు జాతీయ గుర్తింపు

**డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు 'తెలుగు వెలుగు' పురస్కారం**

**సామాజిక సేవలకు దక్కిన గౌరవం - 25న వరంగల్‌లో ప్రదానోత్సవం**



**సిద్దిపేట, జనవరి 22 (మనసులో మాట)**

సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రముఖ దంత వైద్యుడు, శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. శ్రీనివాస్ నాయక్ (బిడిఎస్, ఎండీఎస్) ప్రతిష్ఠాత్మక 'తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం 2026'కు ఎంపికయ్యారు. దంత వైద్య రంగంలో ఆయన అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థుల్లో కల్పిస్తున్న ఆరోగ్య చైతన్యాన్ని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ పురస్కారాన్ని ప్రకటించింది. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 25న (ఆదివారం) ఉదయం 10 గంటలకు హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ (బాలసముద్రం)లో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నతమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ జాతీయ పురస్కారం రావడం సిద్దిపేట జిల్లాకు గర్వకారణమని వైద్య వర్గాలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పదవి కోసం కాదు.. అభివృద్ధి కోసమే

**బిచ్కుంద 10వ వార్డు బరిలో జీరిగివార్ స్వాతి సంజు**

**మాజీ ఎంపీ బీబీ పాటిల్ మద్దతు: బీజేపీ జెండా ఎగరడం ఖాయం**



**జుక్కల్, జనవరి 22 (మనసులో మాట):**

భారతీయ జనతా పార్టీ తరపున బిచ్కుంద మున్సిపాలిటీ 10వ వార్డు నుంచి జీరిగివార్ స్వాతి సంజు ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాను పదవి కోసం కాకుండా, మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగానే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజల బాగోగుల గురించి ఆలోచించే యువ నాయకులను ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిచ్కుందలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎంపీ బీబీ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ ఫలితాలు విడుదల



**జుక్కల్, జనవరి 22 (మనసులో మాట):**

బిచ్కుందలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) విద్యార్థులకు సంబంధించిన ఒకటి, మూడు, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలు, అలాగే రెండు, నాలుగవ సెమిస్టర్ బ్యాక్లాగ్ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి (సీఓఈ) ప్రొఫెసర్ కే. సంపత్ కుమార్, అడిషనల్ కంట్రోలర్ (ఏసీఓఈ), అసిస్టెంట్ ప్రొఫెసర్ శాంతబాయి, డాక్టర్ సంపత్ చేతుల మీదుగా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సీఓఈ డాక్టర్ జి. వెంకటేశం, ఏసీఓఈ వై. సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ అభినందనలు తెలిపారు.

# చేర్యాల్ సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డికి ఘన సన్మానం



**సంగారెడ్డి, జనవరి 22 (మనసులో మాట):**

కంది మండలంలోని చేర్యాల్ గ్రామ డీఆర్ డీఏ - ఐకేపీ మహిళా కార్యాలయంలో గ్రామైక్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చేవెళ్ల రేఖ వెంకట్ రెడ్డికి ఘనంగా సన్మానం నిర్వహించారు. చేర్యాల్ గ్రామానికి మహిళల కోసం నూతన భవనం మంజూరు కావడం పట్ల గ్రామైక్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ పాలకవర్గం తరపున సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డి నూతన భవన కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన తీర్మాన పత్రాన్ని ఐకేపీ - డీఆర్ డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం) శివలక్ష్మికి అధికారికంగా అందజేశారు. మహిళా సాధికారత దిశగా ఈ నూతన భవనం కీలకంగా నిలవనుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీసీ శశికళ, సీఏ లావణ్య, గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి వీరమణి, కార్యదర్శి మమతతో పాటు గ్రామంలోని ఐక్య మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు 25 ఆఖరు

**5వ తరగతి, 6-9 తరగతుల్లో ఖాళీ సీట్లకు దరఖాస్తులు**

**ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష: డీసీవో రామ కళ్యాణి**

**మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచన**

**లక్షెట్టిపేట, జనవరి 22 (మనసులో మాట)**



వచ్చే విద్యా సంవత్సరం (2026–27)కి గాను తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, అలాగే 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, డిసీవో కోటూరి రామ కళ్యాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

**దరఖాస్తు విధానం - అర్హతలు**

టీజీ సెట్–2026 ద్వారా ఈ ప్రవేశాలు కల్పిస్తారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 25వ తేదీయే చివరి గడువు అని తెలిపారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, జనరల్ వెల్ఫేర్ గురుకులాల్లో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్‌లో మాత్రం రాష్ట్రస్థాయి మెరిట్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఆసక్తి గలవారు దగ్గర్లోని మీసేవ లేదా ఇంటర్నెట్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు రుసుము రూ. 100 చెల్లించాలి. ఒక ఫోన్ నెంబర్ మీద ఒక విద్యార్థి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సమయంలో విద్యార్థి ఫొటో, సంతకం, కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు 2025–26 స్టడీ సర్టిఫికెట్ జతపరచాలి. 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీలకు దరఖాస్తు చేసేవారికి కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయి.

# టీవీవీపీ ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'

**కొత్తగా ఫార్మసీ సూపర్ వైజర్ పోస్టులు**

**ప్రభుత్వ ఫార్మసిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి**



**హైదరాబాద్/కరీంనగర్, జనవరి 22 (మనసులో మాట):**

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను (టీవీవీపీ) త్వరలో 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్'గా మార్చబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్ట్ అసోసియేషన్ వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సెంట్రల్ డ్రగ్ స్టోర్స్‌లో కొత్తగా అదనపు ఫార్మసీ సూపర్ వైజర్ పోస్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ప్రకటన పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పరాబ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామారావు, గౌరవాధ్యక్షులు సోమ మల్లన్న, పాండు, ఇతర నాయకులు అమృత రావు, శివ కుమార్, సునీత, శ్రీజ్యోతి, హయగ్రీవ చారి, ట్రెజరర్ శిరీష, జిల్లాల నుంచి వచ్చిన ఫార్మసిస్ట్‌లు పాల్గొన్నారు.

# కష్టపడే వారికే కాంగ్రెస్ టికెట్లు

**మున్సిపల్ ఎన్నికల్లో వారికే ప్రాధాన్యం**

**పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి**

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**




**జుక్కల్, జనవరి 22 (మనసులో మాట):**

కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడే కార్యకర్తలకే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ స్పష్టం చేశారు. బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలంగా నిలబడడానికి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి శ్రమకు తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయని, అక్కడ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడ్డారని ప్రశంసించారు. అయితే నిబంధనల ప్రకారం 12 మందికి మాత్రమే టికెట్లు ఇవ్వగలమని, టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని సూచించారు. వారికి భవిష్యత్తులో పార్టీ మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ నిర్ణయాన్ని గౌరవించి, అందరూ ఐక్యతతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత ఆశల కంటే పార్టీ విజయం ముఖ్యమని, బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ వేదికగా ఐద్వా జాతీయ మహాసభలు

- పానకల్‌లో కరపత్రాల విడుదల
- 25 నుంచి 28 వరకు సభలు: కన్వీనర్ పోతు విజయశంకర్
- మహిళల సమస్యలపై పోరాటమే లక్ష్యం



**జన్నారం, జనవరి 22 (మనసులో మాట)**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జన్నారం మండలం పొనకల్ గ్రామంలో గురువారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్ వేదికగా తొలిసారిగా జరగనున్న ఈ మహాసభలకు మద్దతుగా ఐద్వా మండల కన్వీనర్ పోతు విజయశంకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశంకర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా మహిళలకు పూర్తిస్థాయి రక్షణ, సమానత్వం కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మద్యం ఏరులై పారుతుండటంతో పురుషులు అకాల మరణం పాలవుతున్నారని, దీంతో ఒంటరి మహిళల సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. మార్కెట్ శక్తులు స్త్రీని కేవలం విక్రయ వస్తువుగా చూస్తున్నాయని, అధిక ధరలు, ఉపాధి లేమి, భ్రూణ హత్యలు వంటి సమస్యలు మహిళలను పట్టిపీడిస్తున్నాయని విమర్శించారు. హింస, అణిచివేతలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలను, బాలికలను చైతన్యవంతులను చేయడమే ఈ మహాసభల లక్ష్యమని తెలిపారు. అభ్యుదయవాదులు, మేధావులు ఈ పోరాటాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు వి. ప్రమీల, పి. సరోజ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె. అశోక్, పి. కనకయ్య, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓటరు ప్రతిజ్ఞ

**ఉదయం 11 గంటలకు అన్ని కార్యాలయాల్లో కార్యక్రమం**

**ఫొటోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి: కలెక్టర్ కుమార్ దీపక్**

**25న ఐడీవోసీలో ప్రధాన వేడుకలు**

**మంచిర్యాల, జనవరి 22 (మనసులో మాట)**



జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు జిల్లా వ్యాప్తంగా ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో అందరూ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ప్రతిజ్ఞ చేస్తున్న ఫొటోలు, వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాల్లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 25న జరగనున్న 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 'నా భారత్ – నా ఓటు' అనే నినాదంతో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యపరుస్తామని తెలిపారు. జనవరి 25న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో (ఐడీవోసీ) ప్రధాన వేడుకలు జరుగుతాయని తెలిపారు. నూతనంగా నమోదైన వారికి గుర్తింపు కార్డులు అందజేస్తామని, ఈవీఎం, వీవీప్యాట్‌లపై అవగాహన కల్పిస్తామన్నారు. అధికారులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# చర్యాల్‌లో పంచాయతీ నిధుల దుర్వినియోగం

**తీర్మానం లేకుండానే ఇష్టారాజ్యంగా పనులు..కార్యదర్శి తీరుపై గ్రామస్తుల ఆగ్రహం**

**సంగారెడ్డి, జనవరి 22 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని చర్యాల్ గ్రామంలో పంచాయతీ నిధుల దుర్వినియోగం జరుగుతోందని గ్రామస్తులు ఆరోపించారు. అభివృద్ధి పనుల పేరుతో నిధులు పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను అస్తవ్యస్తంగా నిర్వహిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. కాలనీ పైభాగం నుంచి కాకుండా, కేవలం కింది భాగంలోనే పైపులు వేస్తున్నారని తెలిపారు. దీనివల్ల పైభాగంలో ఉన్న ఇళ్లకు రక్షణ ఉండదని పేర్కొన్నారు. తాము గ్రామాభివృద్ధిని అడ్డుకోవడం లేదని, పనులు సక్రమంగా చేయాలని మాత్రమే కోరుతున్నామన్నారు. గ్రామ పంచాయతీలో ఎలాంటి తీర్మానం లేకుండానే పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ పనులను పైభాగం నుంచి చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# సింగరేణి టెండర్లపై 'సిట్' విచారణ జరపాలి

- నైని కోల్ బ్లాక్ టెండర్లలో అవకతవకలు
- సీఎం బావమరిదికి కట్టబెట్టే యత్నం: బీఆర్ఎస్ నేతలు
- కిషన్ రెడ్డి సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్



**సిద్దిపేట, జనవరి 22 (మనసులో మాట)**

రాష్ట్రానికి ఆయువుపట్టైన సింగరేణి సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బంధువులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోలా రమేష్ గౌడ్‌తో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. 137 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణిని అవుట్‌సోర్సింగ్ సంస్థలా మారుస్తున్నారని విమర్శించారు. నైని కోల్ బ్లాక్ టెండర్లను సీఎం బావమరిది సృజన్ రెడ్డికి ఇప్పించేందుకే ఈ తతంగం నడుస్తోందని ఆరోపించారు. ఈ టెండర్ల వ్యవహారంపై సిట్ (సిటీ) చేత విచారణ జరిపించాలని, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా, ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీశ్ రావుపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. సిట్ విచారణ జరిగితే కాంగ్రెస్ బాగోతం బయటపడుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నిరుద్యోగులకు హరీశ్ రావు శుభవార్త




- 'హరీశ్ అన్న ఉద్యోగ యాప్' ఆవిష్కరణ
- ఇంటి నుంచే ఉచితంగా పోటీ పరీక్షలకు కోచింగ్
- నేడు సిద్దిపేటలో ప్రారంభం

**సిద్దిపేట, జనవరి 22 (మనసులో మాట)**

నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కోచింగ్ కోసం హైదరాబాద్ వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసే పని లేకుండా, ఇంటి నుంచే ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా 'హరీశ్ అన్న ఉద్యోగ యాప్'ను రూపొందించారు. ఈ యాప్‌ను శుక్రవారం (నేడు) సిద్దిపేటలో అధికారికంగా ప్రారంభించనున్నారు. నమూనా పేపర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 57 రకాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఈ యాప్‌లో కంటెంట్ పొందుపరిచారు. ఇందులో 2 వేల గంటల వీడియో క్లాసులు, 400 నమూనా ప్రశ్నాపత్రాలు, 4 వేల స్టడీ మెటీరియల్, పిడిఎఫ్‌లు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా రోజువారీ టెస్టులు, సందేహాల నివృత్తి, ఉద్యోగ ప్రకటనలు, క్యాంపస్ రిక్రూట్మెంట్ సమాచారంతో పాటు తెలుగు, ఆంగ్ల భాషల్లో క్లాసులు వీక్షించే సదుపాయం కల్పించారు. మొదటి విడతలో సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన వెయ్యి మందికి ఏడాది పాటు ఉచితంగా అవకాశం కల్పిస్తారు. హైదరాబాద్‌లో కోచింగ్, వసతి కోసం ఒక్కో అభ్యర్థికి అయ్యే రూ. 50 వేల నుంచి లక్ష వరకు ఖర్చును తగ్గించాలనే ఉద్దేశంతో హరీశ్ రావు తన సొంత ఖర్చులతో ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' మెటీరియల్

## పేద విద్యార్థులకు అండగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్..





- ఆర్కేవై ఫౌండేషన్ తో కలిసిసేవా కార్యక్రమం
- హాజరైన బీజేపీ నేత రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, జనవరి 22 (మనసులో మాట):**

ప్రతి ఒక్కరికీ విద్య చాలా అవసరమని, పేద విద్యార్థులకు సహాయం చేయడానికి తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్ అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్కేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల కోసం నిపుణులైన ఉపాధ్యాయుల సూచనలతో ప్రత్యేకంగా 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ రూపొందించారు. గురువారం శంషిగూడ, ఎల్లమ్మ బండ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో 270 మంది విద్యార్థులకు రవికుమార్ యాదవ్ వీటిని అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ విద్యారంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదివి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించేవారని తెలిపారు. తండ్రి వారసుడిగా గత కొన్నేళ్లుగా తాను కూడా పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ప్రతిభ కనబరిచి, ఆర్థికంగా వెనుకబడిన వారికి పైచదువుల కోసం తమ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని రవికుమార్ హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులు సర్టిఫికెట్లు భద్రపరచుకోవడానికి ఫైల్స్ కావాలని ప్రధానోపాధ్యాయులు కోరగా, వాటిని ప్రత్యేకంగా తయారు చేయించి అందజేస్తామని మాటిచ్చారు. కార్యక్రమంలో రామరాజు, కేశవరావు, నర్సింగ్ యాదవ్, మని భూషణ్, నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, నర్సింగ్ రావు, గోపాల్ రావు, ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, ఎస్.కే చాంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగా జమున తహజీబ్‌కు బీఆర్ఎస్ పార్టీ చిరునామా

## మస్జిద్ బండలో ఘనంగా 35వ ఉర్సు ఉత్సవాలు



- దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన రాష్ట్ర నాయకులు మారబోయిన రవియాదవ్
- హిందూ ముస్లింల ఐక్యత చెక్కుచెదరదు

**శేరిలింగంపల్లి, జనవరి 22 (మనసులో మాట):**

తెలంగాణ గడ్డపై హిందూఉముస్లింల ఐక్యత (గంగా జమున తహజీబ్) ఎప్పటికీ చెక్కుచెదరదని, అన్ని మతాలను సమానంగా గౌరవించే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవియాదవ్ అన్నారు. మైనారిటీల సంక్షేమం, భద్రత, గౌరవమే తమ రాజకీయ లక్ష్యమని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మస్జిద్ బండలోని హజ్రత్ సయ్యద్ మహమ్మద్ మస్తాన్ అలీ షా ఖాద్రీ దర్గాలో 35వ ఉర్సు-ఎ-షరీఫ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సందల్ కార్యక్రమంలో రవియాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దర్గా వద్ద చాదర్, పూలమాలలు సమర్పించి శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా సజ్జాదా నశీన్ జహంగీర్ సుకురీ అబాది మస్తానీ సాహెబ్ ఫాతిహా చదివి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దర్గా కమిటీ తరఫున హజ్రత్ సూఫీ మహమ్మద్ లయాక్ అలీ షా ఖాద్రీ.. రవియాదవ్‌ను షాల్, పుష్పమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ షేక్ జాహిర్, ఎండీ జాకిర్, జాఫర్, ఇమ్రాన్, షబ్బీర్, నయీమ్, అస్లం, మస్తాన్, అబ్దుల్ సల్మాన్, జమీల్, షేక్ అర్బాజ్, అక్బర్, వెంకట్ రెడ్డి, సురేష్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, నవీన్ గౌడ్, మున్నా, ప్రేమ్, రాకేష్ యాదవ్, నవీన్ యాదవ్, సునీల్, భిక్షు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 24న సొంతూరికి మాజీ మావోయిస్టు చంద్రన్న

- 45 ఏళ్ల అజ్ఞాతవాసం తర్వాత రాక
- ఘన స్వాగతానికి ఏర్పాట్లు: వార్డు సభ్యులు ఓదెలు



**జూలపల్లి, జనవరి 23 (మనసులో మాట):**

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు నాయకుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న ఈనెల 24న (శనివారం) సొంతూరికి రానున్నారని గ్రామ వార్డు సభ్యులు వేల్పుల ఓదెలు తెలిపారు. పీడిత ప్రజల విముక్తి కోసం గత 45 ఏళ్లుగా అడవి బాట పట్టి, పీపుల్స్ వార్ దళాల్లో పనిచేసిన చంద్రన్న ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. శనివారం సాయంత్రం 5 గంటలకు వడ్కాపూర్ చేరుకోనున్న చంద్రన్నకు ఘన స్వాగతం పలికేందుకు మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు తరలిరావాలని ఓదెలు కోరారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం ప్రారంభం

- పెద్ద బావికి రక్షణ వలయం ఏర్పాటు చేస్తా: ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్
- సర్పంచ్ రవికుమార్ నాయక్ పనితీరుకు అభినందన
- అంతర్గాంలో ఎమ్మెల్యే పర్యటన



**పెద్దపల్లి, జనవరి 22 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చేతిపంపు బోరును కూడా ప్రారంభించారు. అనంతరం గోదావరి నది ఒడ్డున ఉన్న శివాలయాన్ని, సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంతర్గాంలోని చారిత్రక పెద్ద బావిని ఎమ్మెల్యే సందర్శించారు. గతంలో నిరుపయోగంగా ఉన్న ఈ బావిని, నూతన సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ బాగు చేయించి ప్రజలకు నీరు అందుబాటులోకి తేవడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. బావిలో చెత్త పడకుండా ఇనుప జాలి (మెష్), ప్రమాదాలు జరగకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ పట్ల సర్పంచ్ రవికుమార్ గ్రామం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో, గోలివాడ స్పెషల్ ఆఫీసర్ అలేఖ్య పటేల్, జాతర కమిటీ చైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ. 60 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

## దుద్దెడలో పనులకు భూమిపూజ చేసిన సర్పంచ్ మిద్దె శివకుమార్

## పారిశుధ్య మెరుగుదలే లక్ష్యం.. త్వరగా పూర్తి చేయాలని ఆదేశం



**గజ్వేల్, జనవరి 22 (మనసులో మాట):**

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామం బీసీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ మిద్దె శివకుమార్ భూమిపూజ చేశారు. గతంలోనే ఈ పనుల కోసం రూ. 60 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం స్థానిక అభివృద్ధిలో కీలక ఘట్టమని అన్నారు. దీనివల్ల మురికినీటి సమస్యలు తగ్గి, గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పంచాయతీ పాలకమండలి పని చేస్తోందని స్పష్టం చేశారు. మంజూరైన పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆరేపల్లి మహాదేవ్, పెద్దంకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పల్లె జానకి యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము మల్లికార్జున్ మాదిగ, వార్డు సభ్యులు గూడెం శంకర్, పాతర్ల కొండల్, కందుగుల నవీన కరుణాకర్, మహమ్మద్ నవీద్, కొమ్ము కవిత స్వామి, పంజా యశోదర అఖిల్, గున్నాల నరేష్, గొడుగు రాజు, నాయకులు అనంతుల నరేందర్, దోమల ఎల్లం, ఆరేపల్లి శ్రీనివాస్, మంచాల చిన్న శ్రీనివాస్, షేక్ ఖలీల్, బూర్గుల రాజు, మహమ్మద్ నూరుద్దీన్, పంజా చిరంజీవి, జికూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేరూరులో వసంత పంచమి వేడుకలు

## సరస్వతీ ఆలయంలో అక్షరాభ్యాసాల సందడి

## ఘనంగా 24వ వార్షికోత్సవ ఏర్పాట్లు

## హాజరు కావాలని ప్రధాన పూజారి దోర్బల రాజమౌళి శర్మ పిలుపు



**మెదక్ జిల్లా, జనవరి 22 (మనసులో మాట):**

మెదక్ జిల్లాలోని పేరూరు గ్రామంలో కొలువైన సరస్వతీ మాత అమ్మవారి ఆలయంలో వసంత పంచమిని పురస్కరించుకుని 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణలు చేపట్టనున్నారు. వసంత పంచమి పర్వదినం కావడం, చదువుల తల్లి పుట్టిన రోజు కావడంతో ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానంతో పాటు, వివిధ గ్రామాల సహకారంతో శకట భ్రమణోత్సవం (బండ్లు తిరిగే కార్యక్రమం) వంటి సేవలు జరగనున్నాయి. ప్రతి ఇంట్లో ఉన్న చిన్నారులకు మంచి విద్య, బుద్ధి, జ్ఞానం ప్రసాదించాలని కోరుతూ విద్యాదాయిని సరస్వతీ మాతను, క్షేత్రంలోని స్వయంభూ సప్తముఖ నాగమాతను దర్శించుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు. గోత్రనామాలతో అర్చనలు చేయించుకుని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన పూజారి దోర్బల రాజమౌళి శర్మ, ఆయన కుమారుడు హైటెక్ పంతులు భక్తులను కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మెదక్ జిల్లా రద్దే..

- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివా.. లేక సైబర్ నేరగానివా?
- ప్రశ్నిస్తే 'సిట్' నోటీసులా.. భయపడేది లేదు: హరీశ్ రావు
- మెదక్ కలను నిజం చేసింది కేసీఆర్.. ఆగం చేస్తున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**మెదక్ జిల్లా, జనవరి 22 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కలను సాకారం చేసి, అభివృద్ధి పథంలో నడిపించింది కేసీఆర్ అయితే.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్‌ను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పక్ష ఉపనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనమే రద్దు చేసుకోవడమేనని, మన కంటిని మనమే పొడుచుకున్నట్టేనని హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా మెదక్ జిల్లా గురించి కాంగ్రెస్ ఊరించింది తప్ప జిల్లాగా చేయలేదన్నారు. కానీ కేసీఆర్ మాట ఇచ్చి మెదక్‌ను జిల్లాగా చేసి చూపించారని గుర్తు చేశారు. ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్‌లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన జలాలు అందించామన్నారు. కలెక్టరేట్, పోలీసు కార్యాలయం, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే వచ్చాయని వివరించారు. మెదక్‌కు రైలు తెచ్చింది, నాలుగు లైన్ల రోడ్లు వేసింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

### ప్రజల ఖాతాల్లో డబ్బులు మాయం

ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుంచి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారని, అసలు నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా అని హరీశ్ రావు తీవ్రంగా ప్రశ్నించారు. కేసీఆర్ ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నీళ్లు పారించిన ఘనపురంలో నేడు కాంగ్రెస్ పుణ్యమా అని 'క్రాప్ హాలిడే' వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### నిలదీస్తే సిట్ నోటీసులా?

ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 62,500 బాకీ పడ్డారని, మంత్రులు జిల్లాల్లో తిరుగుతుంటే మహిళలు నిలదీస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు తనపై, కేటీఆర్‌పై 'సిట్' నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాధానాలు లేక రేవంత్ రెడ్డి సర్కారు ప్రేమలేఖల్లా సిట్ నోటీసులు పంపిస్తోందని ఎద్దేవా చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, అటెన్షన్ డైవర్షన్లు చేసినా ఫీజు రీయింబర్స్‌మెంట్, మహాలక్ష్మి డబ్బులు ఇచ్చేదాకా వదిలిపెట్టమని హెచ్చరించారు.

### భారీ ర్యాలీ.. చేరికలు

అంతకుముందు పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి బాలాజీ గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్, బొద్దుల సంతోష్, జ్యోతి, నవీన్, సుధాకర్ తదితరులకు హరీశ్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, ఫారుక్ హుస్సేన్, నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రభు రెడ్డి, ఆర్.కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ధర్మపురిలో ఇందిరమ్మ చీరల పంపిణీ
- లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు అందజేసిన మంత్రి అడ్లూరి
- మిగిలిన వారికీ త్వరలోనే మంజూరు పత్రాలు



**ధర్మపురి, జనవరి 22 (మనసులో మాట):**

ధర్మపురి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇళ్ల ఇంటి నెంబర్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక భద్రతతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ చీరలు, స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని వివరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల ఇంటి నెంబర్ రాని వారికి కూడా త్వరలోనే పత్రాలు అందజేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# ముత్తునూర్ లిఫ్ట్ పునఃప్రారంభం



**గొల్లపెల్లి, జనవరి 22 (మనసులో మాట):**

వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలో గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పునఃప్రారంభించారు. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి వైర్లను దొంగిలించడంతో మోటార్లు పని చేయకుండా నిలిచిపోయాయి. దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన మంత్రి, రూ. 81 లక్షల నిధులతో మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తెచ్చారు. లిఫ్ట్ ఆగిపోవడం వల్ల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు మంత్రి అడ్లూరి దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన.. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడారు. రైతుల సమస్యను వివరించి తక్షణమే రూ. 81 లక్షలు మంజూరు చేయించారు. అధికారులతో పనులు వేగవంతం చేయించి లిఫ్ట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ లిఫ్ట్ ద్వారా ముత్తునూర్, ఆరేపల్లి, జైన రాజారాం, మండపేట, రాయపట్నం, తిమ్మాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా కాంట్రాక్టర్ ద్వారా పర్యవేక్షణ, మరమ్మతులు చేపడతామన్నారు. అయితే, ఇటీవల మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్నందున రైతులు అప్రమత్తంగా ఉండి మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను కాపాడుకోవాలని సూచించారు. సన్న వడ్లకు బోనస్, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు రాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మహిళలకు లక్ష కోట్ల రుణాలు

- పీవీటీజీలకు వంద శాతం సబ్సిడీతో ఇందిరమ్మ ఇళ్లు
- ఓజా కళాకారులకు అండగా ఉంటాం: డిప్యూటీ సీఎం భట్టి
- ఆసిఫాబాద్ జిల్లాలో రూ. 3.41 కోట్ల చెక్కుల పంపిణీ

**కొమురం భీం ఆసిఫాబాద్, జనవరి 22 (మనసులో మాట):**

మహిళా సాధికారతే లక్ష్యంగా రాబోయే ఐదేళ్లలో మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మహిళా సంఘాల సభ్యులకు రూ. 3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. పీవీటీజీలకు (అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలు) వంద శాతం సబ్సిడీపై ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని భట్టి హామీ ఇచ్చారు. ఓజా హస్తకళాకారులు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు, వారికి రుణాలు, ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. రైతులు వెదురు, ఫామ్ ఆయిల్ వంటి వాణిజ్య పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉట్నూర్ నుంచి ఆసిఫాబాద్ రోడ్డు విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలుస్తామని చెప్పారు. కుమ్రం భీం, అమ్మనమడుగు ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. అంతకుముందు బూసిమెట్ట గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను డిప్యూటీ సీఎం ప్రారంభించారు.



# గులాబీ గూటికి మాజీ మున్సిపల్ చైర్మన్

**మెదక్ పీఠం బీఆర్ఎస్ వశం కావడం ఖాయం**

**కేసులకు భయపడేది లేదు: కొండన్ సురేందర్ గౌడ్**



**మెదక్ జిల్లా, జనవరి 22 (మనసులో మాట):**

మున్సిపల్ ఎన్నికల వేళ మెదక్ రాజకీయం వేడెక్కింది. మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మెదక్ మున్సిపల్ చైర్మన్ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ప్రధాన పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. స్థానిక సాయి బాలాజీ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో సురేందర్ గౌడ్ మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, కేసులు పెట్టినా భయపడేది లేదని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఆరు గ్యారంటీలు అమలు కాలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో వార్డు అభ్యర్థులను గెలిపించుకుని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని మాజీ మంత్రి హరీశ్ రావుకు కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నరేందర్, మామిడ్ల ఆంజనేయులు, ఆర్.కే. శ్రీను, జీవన్, ప్రభు రెడ్డి, లింగ రెడ్డి, గోదల జ్యోతి, అంకం చంద్రకళ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజగట్లపల్లి శివారులో చిరుత కలకలం

**పిల్లలతో సహా సంచరిస్తున్నట్లు అధికారుల గుర్తింపు**



**చిన్నశంకరంపేట, జనవరి 22 (మనసులో మాట):**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామ శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపింది. స్థానిక రైతు సురేష్ పొలం గట్టుపై చిరుత ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తులు రామాయంపేట అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అటవీ అధికారులు పాదముద్రలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో చిరుతపులి తన పిల్లలతో సహా తిరుగుతున్నట్లు నిర్ధారించారు. గజగట్లపల్లి నుంచి మొదలుకొని మాందాపూర్, వెంకటాపూర్, గుట్టకిందిపల్లి, భూపతిపూర్, తిమ్మనగర్, ఖాజాపూర్, శాలిపేట్ అటవీ ప్రాంతాల్లో ఇది ఎన్నో ఏళ్లుగా సంచరిస్తోందని తెలిపారు.

# ఆడపడుచులకు అండగా 'కల్యాణలక్ష్మి'

**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



**చిన్నశంకరంపేట, జనవరి 22 (మనసులో మాట):**

పేదింటి ఆడపడుచులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 46 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, సర్పంచుల ఫోరం నాయకులు కంజర్ల చంద్రశేఖర్, ఆవుల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూలు పంపిణీ

**గణతంత్ర దినోత్సవ కానుకగా 105 మందికి అందజేత**

**సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన సర్పంచ్ బస్వంత్**



**జుక్కల్, జనవరి 22 (మనసులో మాట):**

రాబోయే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మద్నూర్ మండలం మోగా గ్రామ పాఠశాలలోని 105 మంది విద్యార్థులకు సర్పంచ్ హాలే బస్వంత్ షూలు పంపిణీ చేశారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు షూలు కొనుగోలు చేసి గురువారం అందజేశారు. సర్పంచ్ అందించిన సేవల పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన సింధు

## కెరీర్‌లో 500వ విజయం నమోదు



**ఈ ఘనత సాధించిన తొలి భారతీయ షట్లర్ - ఇండోనేషియా మాస్టర్స్ క్వార్టర్స్‌కు చేరిక**

**జకర్తా, జనవరి 22 :**
భారత స్టార్ షట్లర్ పీవీ సింధు అరుదైన రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ కెరీర్‌లో 500 విజయాలు సాధించి చరిత్ర లిఖించారు. ఇండోనేషియా మాస్టర్స్-2026లో భాగంగా డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ హోజ్‌మార్క్‌పై గెలిచి ఈ మైలురాయిని చేరుకున్నారు. ప్రపంచంలో మహిళల సింగిల్స్ విభాగంలో ఈ ఘనత సాధించిన ఆరో ప్లేయర్‌గా, భారత్ తరఫున తొలి క్రీడాకారిణిగా సింధు నిలిచారు.

### వరుస సెట్లలో విజయం

తాజాగా జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో సింధు 21-19, 21-18 తేడాతో లైన్ హోజ్‌మార్క్‌పై వరుస సెట్లలో గెలుపొందారు. మ్యాచ్ ఆరంభం నుంచి ఆధిపత్యం ప్రదర్శించిన సింధు 43 నిమిషాల్లోనే ఆటను ముగించారు. హోజ్‌మార్క్‌పై సింధుకు ఇది ఐదో విజయం. ఇప్పటివరకు సింధు తన కెరీర్‌లో 732 మ్యాచ్‌లు ఆడగా, అందులో 500 మ్యాచ్‌ల్లో విజయం సాధించడం విశేషం.

### క్వార్టర్స్‌లో చైనా క్రీడాకారిణితో పోరు

ఈ విజయంతో సింధు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. తదుపరి మ్యాచ్‌లో చైనా టాప్ సీడ్, వరల్డ్ నెంబర్ 4 చెన్ యూఫీతో తలపడనున్నారు. వీరిద్దరి మధ్య ఇప్పటివరకు జరిగిన 13 మ్యాచ్‌ల్లో చెన్ యూఫీ 7-6 ఆధిక్యంలో కొనసాగుతున్నారు. చివరిసారిగా 2019లో చెన్ యూఫీపై గెలిచిన సింధు, ఈసారి కూడా నెగ్గి రికార్డు సమం చేయాలని భావిస్తున్నారు.

## నేను పరుగు తీసేలోపే..

# అతడు హాఫ్ సెంచరీ కొట్టాడు



**అభిషేక్ శర్మపై సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం**

- నా కాలంలో ఆ బంతుల్లో ఒక పరుగు చేసేవాడిని.. ఇతను 50 కొట్టాడు

**హైదరాబాద్, జనవరి 22 :**
భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ యువ సంచలనం అభిషేక్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించారు. న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడిన మెరుపు ఇన్నింగ్స్ ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 35 బంతుల్లో 84 పరుగులు చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన ఈ యువ ఆటగాడి శైలిని గవాస్కర్ కొనియాడారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ బ్యాటింగ్ వేగాన్ని తన కాలం నాటి క్రికెట్‌తో పోలుస్తూ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

### ఆశ్చర్యపరిచే బ్యాటింగ్ శైలి

మ్యాచ్ ముగిసిన తర్వాత ఒక క్రీడా ఛానెల్‌తో మాట్లాడిన సునీల్ గవాస్కర్, అభిషేక్ శర్మ బ్యాటింగ్ పట్ల తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. "ప్రస్తుత తరం ఆటగాళ్ల బ్యాటింగ్ శైలిని చూస్తుంటే అద్భుతంగా అనిపిస్తోంది. అభిషేక్ శర్మ కేవలం 18 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. నిజం చెప్పాలంటే, నా కాలంలో నేను ఒక పరుగు తీయడానికి ఎన్ని బంతులు తీసుకునేవాడినో, ఇప్పుడు ఈ కుర్రాడు అన్ని బంతుల్లో ఏకంగా యాభై పరుగులు పూర్తి చేస్తున్నాడు" అని గవాస్కర్ చమత్కరించారు. తన సుదీర్ఘ కెరీర్‌లో గవాస్కర్ రక్షణాత్మక ధోరణికి పేరుగాంచిన సంగతి తెలిసిందే. అందుకే ప్రస్తుత టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్లు చూపిస్తున్న ఈ దూకుడును ఆయన వింతగా, అద్భుతంగా భావిస్తున్నారు.

### హిట్టింగ్ మాత్రమే కాదు.. టైమింగ్ కూడా

అభిషేక్ శర్మ కేవలం కళ్లు మూసుకుని బ్యాట్ ఊపడం లేదని, ప్రతి షాట్ వెనుక ఒక పద్ధతి ఉందని గవాస్కర్ విశ్లేషించారు. "చాలామంది యువ ఆటగాళ్లు కేవలం హిట్టింగ్ చేయడానికే ప్రయత్నిస్తారు. కానీ అభిషేక్ దగ్గర సరైన టైమింగ్ ఉంది. అతను మైదానం నలుమూలల షాట్లు ఆడగలడు. ముఖ్యంగా స్పిన్నర్లపై అతను విరుచుకుపడుతున్న తీరు భారత క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకం" అని పేర్కొన్నారు. కివీస్ బౌలర్లు ఎంత వేగంగా బంతులు వేసినా, ఎంతో ప్రశాంతంగా, భయం లేకుండా వాటిని సరిహద్దులు దాటించాడని, ఇలాంటి నిర్భయమైన క్రికెట్ ఇప్పుడు భారత జట్టుకు చాలా అవసరమని గవాస్కర్ అన్నారు.

## టీ20 వరల్డ్ కప్‌లో స్కాట్లాండ్‌కు ఛాన్స్?

**భారత్‌కు వచ్చేది లేదని తేల్చి చెప్పిన బంగ్లాదేశ్**
**నిర్ణయం మార్చుకోకపోతే వేటు తప్పదు: ఐసీసీ హెచ్చరిక**
**బంగ్లా స్థానంలో స్కాట్లాండ్‌ను తీసుకునే యోచన**
**24 గంటల డెడ్‌లైన్ విధించిన అంతర్జాతీయ మండలి**



**దుబాయ్/ఢాకా, జనవరి 22 :**
2026 టీ20 వరల్డ్ కప్ కోసం భారత్‌కు తమ జట్టును పంపేది లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) మరోసారి స్పష్టం చేసింది. గురువారం ఢాకాలో క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, సీనియర్ ఆటగాళ్లు, బోర్డు సభ్యుల మధ్య జరిగిన కీలక సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. భారత్‌లో భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నాయని, అందుకే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది. ఈ నిర్ణయం పూర్తిగా తమ ప్రభుత్వానిదేనని ఆసిఫ్ నజ్రుల్ తెలిపారు.

బంగ్లాదేశ్ అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తిరస్కరించింది. భారత్‌లో ఆటగాళ్లకు ఎలాంటి ముప్పు లేదని స్వతంత్ర భద్రతా సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొంది. టోర్నీకి కొద్ది రోజుల ముందు షెడ్యూల్ మార్చడం అసాధ్యమని తేల్చి చెప్పింది. నిర్ణయం మార్చుకోవడానికి బంగ్లాదేశ్‌కు 24 గంటల సమయం ఇస్తున్నామని, ఒకవేళ రాకపోతే వారి స్థానంలో 'గ్రూప్-సి'లో స్కాట్లాండ్ జట్టును చేరుస్తామని హెచ్చరించింది. దీనిపై ఇప్పటికే బోర్డులో ఓటింగ్ కూడా జరిగినట్లు సమాచారం.

ఐసీసీ అల్టిమేటంపై బీసీబీ ప్రెసిడెంట్ అమీనుల్ ఇస్లాం ఘాటుగా స్పందించారు. ఒక అంతర్జాతీయ సంస్థ ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం సరికాదన్నారు. తమ దేశంలో 20 కోట్ల మంది క్రికెట్ అభిమానులు ఉన్నారని, తాము లేకపోతే ఐసీసీకే భారీ నష్టమని వ్యాఖ్యానించారు. శ్రీలంకను 'కో-హోస్ట్' అని పిలవడాన్ని తప్పుబడుతూ, అది కేవలం 'హైబ్రిడ్ మోడల్' మాత్రమేనని అన్నారు. రాజకీయ ద్వేషంతో తీసుకుంటున్న ఈ నిర్ణయాలు బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వరల్డ్ కప్ నుంచి వైదొలిగితే భవిష్యత్తులో ఐసీసీ నిధులు ఆగిపోవడంతో పాటు, ఇతర దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా భారత్ వంటి బలమైన బోర్డుతో సంబంధాలు దెబ్బతింటే బంగ్లాదేశ్ క్రికెట్ ఆర్థికంగా కుప్పకూలే ప్రమాదం ఉంది. ఐసీసీ డెడ్‌లైన్ ముగిశాక ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## అక్షర్ పటేల్ కు గాయం...
# టీమిండియా ఆందోళన



**నాగ్‌పూర్, జనవరి 22:** న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి టి20 మ్యాచ్‌లో భారత జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు డారిల్ మిచెల్ కొట్టిన షాట్‌ను ఆపే క్రమంలో బంతి అక్షర్ ఎడమ చేతి చూపుడు వేలికి బలంగా తాకింది. దీంతో రక్తం కారడంతో తన ఓవర్ పూర్తి చేయకుండానే మైదానం నుంచి వెళ్లిపోయారు. మిగిలిన మూడు బంతులను అభిషేక్ శర్మ వేశారు. 2026 టి20 ప్రపంచ కప్‌కు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన అక్షర్.. ఈ గాయం కారణంగా టోర్నీకి దూరమవుతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# జట్టు ఎంపిక కత్తి మీద సాము

**అందరినీ సంతృప్తి పరచలేం.. పక్కన పెడితే ఆటగాడికి కారణం చెప్పాల్సిందే: రోహిత్ శర్మ**



**నాగ్‌పూర్, జనవరి 22:** జట్టును ఎంపిక చేయడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అని, ఈ విషయంలో అందరినీ సంతృప్తి పరచలేమని టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అన్నారు. వచ్చే నెలలో భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న టి20 వరల్డ్ కప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఆయన.. జట్టు ఎంపిక, కెప్టెన్సీ సవాళ్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యం జట్టు ఎంపికలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ఇది కెప్టెన్‌కు కత్తి మీద సాము లాంటిదని రోహిత్ పేర్కొన్నారు. అయితే ఒక ఆటగాడిని పక్కన పెట్టినప్పుడు, ఎందుకు ఎంపిక చేయలేదో కచ్చితంగా వివరించాలని అభిప్రాయపడ్డారు. "2022 ఆసియా కప్, వరల్డ్ కప్ సమయంలో శ్రేయస్ అయ్యర్‌ను కాదని, జట్టు సమతుల్యత కోసం దీపక్ హుడాను తీసుకున్నాం. ఈ విషయాన్ని నేను, కోచ్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా అయ్యర్‌కు వివరించాం. అలాగే 2023 వన్డే వరల్డ్ కప్‌లో చాహల్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో సిరాజ్ విషయంలోనూ ఇదే పద్ధతి పాటించాం" అని రోహిత్ గుర్తు చేసుకున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## చిరు మూవీలో కృతిశెట్టి

'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.

# ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్

బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్లింది. ఇండియన్ ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. అలాగే అక్షయ్ ఖన్నా చేసిన స్పెషల్ రోల్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. దురంధర్ మూవీ త్వరలోనే ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ వార్త బయటకు రావడంతో థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులతో పాటు, ఇప్పటికే చూసినవాళ్లు కూడా మళ్లీ మళ్లీ చూడాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఓటీటీలో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.థియేటర్ కలెక్షన్లతోనే కాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ కొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ సినిమాకు సీక్వెల్ కూడా రాబోతున్న విషయం తెలిసిందే. దురంధర్ సీక్వెల్‌ను మార్చి 19న విడుదల చేయనున్నట్టుగా మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.



## విశాల్ మొగుడు ప్రోమో

తమిళ నటుడు విశాల్ మరో కొత్త సినిమాతో రాబోతున్నాడు. ఆయన కెరీర్‌లో **36**వ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ఈ సినిమాకు హిట్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహించబోతుండగా.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న నాలుగవ చిత్రమిది. ఈ సినిమాకు తెలుగులో 'మొగుడు' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ప్రోమోను విడుదల విడుదల చేసింది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'మగ మహారాజు', 'మదగజరాజా', 'యాక్షన్' సినిమాల తరహాలోనే ఈ సినిమా కూడా భారీ అంచనాలతో రూపొందుతోంది. ఈ సినిమాలో తమన్నా భాటియా హీరోయిన్‌గా నటిస్తుండగా, యోగిబాబు ఒక కీలక పాత్రలో అలరించబోతున్నారు. తాజాగా విడుదలైన ప్రోమో ఫుల్ ఫన్నీగా మరియు మాస్ యాక్షన్ ప్యాక్డ్‌గా ఉంది. ముఖ్యంగా 'మొగుడులా ఉండటం ముఖ్యం కాదు.. మొగుడు మొగుడులా ఉండటమే ముఖ్యం' అంటూ యోగిబాబు చెప్పే డైలాగ్ నవ్వులు పూయి-ఎస్తోంది. ఇందులో తమన్నా భర్తను శాసించే భార్యగా కనిపిస్తుంటే, విశాల్ ఇంట్లో పనులు చేసే అమాయకపు భర్తగా నటిస్తూనే.. భార్యకు తెలియకుండా బయట విలన్ల తాట తీసే మాస్ క్యారెక్టర్‌లో అదరగొట్టాడు.




## 26న డేవిడ్ రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల



మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ జనవరి 26న, అంటే రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది.ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, ÷ట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ వంటి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయోలెంట్ లుక్‌లో కనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.



## హిందీలో సంక్రాంతికి వస్తున్నాంలో రాశీఖన్నా

దక్షిణాదితోపాటు అటు హిందీలోనూ అప్పుడప్పుడూ అవకాశాల్ని అందుకుంటున్న రాశీఖన్నాకి అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించే అవకాశం సొంతమైనట్టు సమాచారం. తెలుగులో విజయవంతమైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాని హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రీమేక్ చేస్తున్నారు. ఇందులో భార్య పాత్రలో విద్యాబాలన్ నటిస్తుండగా, ప్రియురాలి పాత్రలో రాశీఖన్నా నటించనున్నట్టు సమాచారం. తెలుగులో మీనాక్షి చౌదరి చేసిన పాత్ర రాశి సొంతమైందన్నమాట. మొదట మీనాక్షి పేరునే పరిశీలించిన చిత్రబృందం, ఆ తర్వాత ఆ పాత్ర కోసం రాశిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

## బోర్డర్-2 విడుదలకు గల్ఫ్ దేశాలు నిరాకరణ?

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.




CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861